
ఆంధ్రసచిత్రవార

పత్రిక

28-12-1962

25 నయాపైసలు






అందాన్ని
బయటకు
తెస్తుంది...

ఉత్తరాలు

ముఖచిత్రం

"అనూరాధ" .... పేరుకు తగినట్టు గానే ముఖ చిత్రంలో అందంగా ఉందిస్మండీ .... ! చిత్ర సీమలో వింతనటుడు కాంతారావుగారి పోలికలు చాలా ఉన్నాయి. ఒకవేళ బంధువులనుకుంటాను. అయినా ఇంత సుందరరూపం మీ కెక్కడ దొరికింది మహాశయా ... ? పత్రిక వచ్చిన తర్వాత అరగంట వరకూ కవరు పేజీ త్రిప్పలేదంటే నమ్మండి !

మరొక చిన్న విషయం .... అనూరాధ చుబుకం మీద చక్కని 'బ్యూటీ స్పాట్' ఉంటే ఇంకా అందముగా ఉండును ..... ! ఆ లోటు నా పెన్నుతో తీర్చేశానులెండి.

అనూరాధ ఎస్. (రాజమండ్రి)

* * *

అనూరాధ చిత్రం కనుల విందుగా ఉన్నది. మీరు నూతన తారలను మాకు పరిచయం చేస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు.

వెంపాడ నాగేశ్వరరావు, పైల రామారావు (కాకినాడ)

సీరియల్ కథ

కోమలాదేవిగారి "బంగారు పంజరం" సీరియల్ పాఠకుల హృదయాలను చాలా గొప్పగా ఆకర్షించింది. అది ఇంత త్వరలో ముగింపబడుతుందని కలలో కూడ అనుకోలేదు. ముగింపులో కొన్ని పాత్రలు పరిపక్వ స్థితిని చెందలేదని తెల్పుటకు ఎంతయో విచారించుచున్నాను. మొత్తంమీద సీరియల్ కథ బాగుగనే నడచినది.

బందా వెంకటరావు (ధవళేశ్వరము)

* * *

"బంగారు పంజరం" చిట్టచివరలో తేల్చేశారు. అందువల్ల కథకు బిగువులేకుండా పోయిందనిపించింది.

యద్దనపూడి వసుధ (గుంటూరు)

సరాగమాల

'సిరిసంపదలు' లో 'పువ్వు నవ్వేను' అనే పాట పాటల పుస్తకంలో లేదు. ఎందుకని అడిగితే శ్రీరంగారావుగారు కూడా పుస్తకం చూడకుండా ఏమో అని సమాధానం ఇచ్చారు. పుస్తకంలో 13 వ పేజీలో (పాటల పుస్తకం) 7 వ లైనులో ఉంది. ఆ పాట విడిగా లేకుండా, సావిత్రి పాడిన "గుడిలో దేవుని గంటలా" పాటలో కలిసిపోయి ఉంది.

పసుపులేటి వెంకటకోటేశ్వరరావు (పినపాడు)

* * *

'వచ్చిన కోడలు నచ్చింది' అనే చిత్రంలో జమున క్రింది భాషల పాటలు పాడారు.

(1) వీణాళ్ యిన్నుం తావుదమేనయా (తమిళం)
(2) తకతక ధిమితక—ఎనుతిరె గజ్జె
బగెబగె హరుషద సొగదా సజ్జె (కన్నడం)
(3) ఇస్ మోహ ఫిత్నె హస్తెరహ్నే (హిందీ)

మామిడిపల్లి నందకుమార్ (కడప) ★

ఆయుధాల కొరకు
ఆభరణాలను యివ్వండి

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు .
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
*
శుక్రవారం: 28—12—62
శుభకృత్ సం॥ పౌషమాసం॥ శు॥ నిదియ
సంపుటము : 55 సంచిక : 17
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా: 135.00.)
*
విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



కృష్ణకుమారి

మనలోమాట

పై వారం ఒక చిన్న సీరియల్ ప్రచురిస్తున్నాము. 'పన్నీరు-కన్నీరు' అనే పేరు గల ఈ నవల రచించిన వారు శ్రీ నందివాడ భీమారావు గారు. వీరు ప్రస్తుతం అహమ్మదాబాద్‌లో ఎసిస్టెంట్ ఎక్కౌంటెంట్ గా పనిచేస్తున్నారు. ఈ నవల విచక్షణగల చదువరులకు ప్రత్యేకంగా నచ్చగలదు.

* * *

కువైట్ (ఇరాన్ దగ్గర ప్రదేశం) ఆంధ్ర సంఘంవారు నూతన సంవత్సరాభినందనలు పంపారు. కాని వారి చిరునామా తెలుపనందున పత్రిక ద్వారానే మా ప్రత్యభినందనలు తెలుపుకుంటున్నాము!

* * *

సినిమా విశేషాలు ఎక్కువ చెయ్యమని కోరుతూ కొందరు పాఠకులు వ్రాస్తున్నారు. సినిమా శీర్షికలు ముఖ్యంగా వ్యక్తులగురించి వ్రాయవలసి ఉంటుంది. 'కార్టూన్‌లు' 'చిత్రవ్యక్తులు' మొదలైన శీర్షికలలో తెలుగుచిత్ర పరిశ్రమలో ముఖ్యులైన వారందరిని గురించి వ్రాయటం జరిగింది. అయినా పాఠకుల అభిలాష గుర్తించి సినిమాకు సంబంధించిన శీర్షిక మరొకటి తయారు చేస్తున్నాము. త్వరలో ప్రారంభించగలము.


లోకంపోకడ



"తస్సాదియ్యా! ఇల్లాంటి చైనా పరమైన వదంతులు లేవదీస్తావూ అంటే నువ్వు దేశద్రోహివేనా కావాలి; గూఢాచారివేనా అవ్వాలి లేదా కమ్యూనిస్టువా అవ్వాలి... అస్సలు ఇవన్నీ కలిపి పోతపోసిన రకానివై యుంటావ్! ..."

విషయానుక్రమణిక


బాండుంగ్ సూత్రాలు...
దురాక్రమణకు ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొగ్గరాదు
అబ్బెబ్బే! అలాంటివి చదివి కాలం వృథాచేయకండి. ఇదుగోయిదంతా చదవండి
చైనా ప్రచారం
నెహ్రూ నువ్వ తిరోకించే వారంతా దేశద్రోహులే!
నన్నుమీరు యిరుకున పెట్టేస్తున్నారయ్యా
నాకు కాశ్మీర్ లోయ యివ్వకపోతే బాబోయ్! నేను మునిగిపోతాను
మీరు తలకాస్తా నరికేసి పాకిస్తాన్‌కిచ్చేస్తే మొండెం నేను ఏం చేసుకోను?....
లడక్


ఏంబాబూ? ఈ మందుల్లో
ఏ ఒకటేనా రోగాన్నికుదర్చ
గలదన్న హామీ
వుందాని?
కాశ్మీర్ సమస్య
విభజన (విషం)
ఈ చెయ్యి ఒక దిక్కూ-
ఆ చెయ్యి ఒక దిక్కూ-
లాగుతున్నాయి!
ఏం చెయ్యాలి?
చైనాని వ్యతిరేకించు
చైనాని బలపర్చు
జాతీయవర్గం
భారత కమ్యూనిస్టు పార్టీ
చైనావర్గం
నొప్పింపక
తానొవ్వక
నిజం
చెప్పాలంటే...
ఇదేనా మహానుభావా
తమప్రేమ?
అది చూపించే
తీరూ?!
నేను
ఇండియాను
ప్రేమిస్తున్నాను
రష్యాను
అల్లోసులూ
"నేఫా
చైనాలోదే"
నన్నారు!

విచిత్ర వివాహం-8

శ్రీ 'యు'

(గత సంచిక తరువాయి)

నిజంగా నాకు చాలా ఆశ్చర్యంవేసింది. తన భార్యా బిడ్డలకోసం సర్వస్వాన్ని వదులుకోటానికి సిద్ధపడుతున్న మానవుల్లో, ఒక వ్యక్తి—ఈ రాజు—తన భార్య చెరలో పడుతుంటే తను తప్పించుకో జూడటం చాలా ఘోరంగా కన్పించింది. అసలా అమ్మాయి రాజు భార్య కాదా! రాజామెను మోసంచేసి తీసుకువచ్చాడా? అసలు రాజు ఇంజనీర్ కానే కాదేమో....! వెంటనే మెరుపులాగా ఓ ఆలోచన తట్టింది.

వెంటనే రాజుదగ్గరికి వెళ్ళాను. మెల్లగా ధైర్యం చెప్తున్నట్టుగా— మీ భార్యకు విధించిన జరిమానా నే చెల్లిస్తాను; కాస్త దరఖాస్తు ఫారంమాత్రం తాను వ్రాస్తే చాలని చెప్పాను. ఈ మాటతో రాజు ఉప్పొంగిపోయాడు (బహుశా ఇంకా రచ్చకావడ మెందుకనుకొన్నాడేమో! (కానీ, దరఖాస్తు రాయుట మనేటప్పటికల్లా తన మనస్సు సరిగా లేదనీ, ఆ పనేదో నన్నే చూడవల్సిందని చెప్పాడు రాజు. నాకు కలిగిన అనుమానం మరీ బలపడసాగింది. ఏమైనా సరే! అతనిచేతే వ్రాయించాలనుకున్నాను: "అయ్యా! ఈ వ్యవహారంలో లాభనష్టాలకు బాధ్యులైన వ్యక్తులుమాత్రమే వ్రాయాలి; కావాలంటే, ఆ పత్రం ఎలా వ్రాసేది చెప్తాను" అని చెప్పాను. చేసేది లేక, రాజు పత్రం వ్రాయ ప్రారంభించాడు.

అన్ని పోలీస్ స్టేషన్లకు, పోలీస్ అధికార్లకు ఈ విషయము ఫోన్ చేశాడు. రాజుకు అన్యాయం జరుగుతున్నదని, అతన్ని విడిపించాల్సిందని గోలపెడ్తూ మళ్ళీ జనాన్ని చేర్చటం మొదలుపెట్టాడు. ఈలోగా నా మిత్రుడు పోలీస్ ఇన్‌స్పెక్టరుకి కూడా నామీద నమ్మకం తగ్గటం కన్పించింది. దీని కేదో తరుణోపాయం చూసుకోవలసిన అవసరం కన్పించింది.

వెంటనే రాజు వేలిముద్రలు, నమూనాలను పరిశోధనాలయానికి అత్యవసరంగా, త్వరగా ఫలితాలు తెల్పాలిసిందని పరిశోధనకు వెల్లూరు పంపించాం. ఫలితాలు తెలిసేవరకు చేసేదేమీ లేదు. రెండు మూడు గంటలైనా పట్టవచ్చు. అందువల్ల ఆ పోలీస్ స్టేషనులోనే రాజుతో సహా జాగరణ చేయాల్సివచ్చింది.

ఇంతకీ రాజును సోదా చేస్తే కన్పించిం దేమిటో చెప్పలే దనుకుంటాను. అతని జేబులో, బర్మా ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమిస్తూ యిచ్చిన ఉత్తర్వు—చాలా విదేశీ డిగ్రీలతోపాటురాజు ఫోటో,పూర్తిపేరు,ఆండిపేరుతోసింగపూర్‌అధికార్లు ఇచ్చిన పాస్‌పోర్టూ కన్పించాయి. దానితో నా స్నేహితుడైన పోలీస్ అధికారి చాలా ఇరుకున పడిపోయాడు. మనిషి చాలా గాబరా పడిపోతున్నాడు. తర్వాత వేలిముద్రలను పరీక్షకు పంపటం జరిగింది.

ఇలా ఒకటి రెండు గంటలు గడిచిపోయాయి.

నిర్బంధంలోకి తీసుకుంది. వేలు ముద్రలు పరిశోధనకు పంపాం కదా! రానీండి. ఎందుకు ఇంతలో బాధపడ్తారు! అంతగా మీ రేదన్నా చర్య తీసుకోదల్చుకుంటే, ఈ నిర్బంధాన్ని ప్రోత్సహించిన నాపైన చర్యతీసుకోండి." ఆ పెద్దమనిషి పైకి ఇంకా ఏం అనలేక, అలాని ఊరుకోలేక, ఏదో సణుక్కుంటూ ఆ స్టేషన్‌లోనే కూలబడ్డాడు. కాని, రాజు బర్మా దేశపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అని పత్రాలమీద చూసిన తక్షణమే, ఆ మనిషిలో కక్ష సాధించాలనీ, తన 'ముక్కుసూటి విధానానికి మెప్పు పొందాలనీ ఉబలాటం కలిగిందో ఏమో, హడావుడిగా లేచి బర్మా కాన్సలేట్ ఆఫీసుకు ఈ విషయాన్ని వివరంగా ఫోన్‌లో తెలియజేసి, రాజు విడుదలకు ప్రయత్నించమని కూడా చెప్పాడు. అంతటితో ఊరుకున్నా బాగుణ్ణు! ఆగితేనా; తన పైఅధికారి క్కూడా ఫోన్‌చేసి తక్షణమే చర్య తీసుకోవాలని కోరాడు. కాని అక్కడే అతను పప్పులో కాలేశాడు.

ఈతని పైఅధికారి అంత తక్కువవాడేం కాదు; తన క్రిందివాడు ఏంచెబితే అది చేయటానికి. ఇలాంటి కేసుల్లో ఆరాలు తీయటంలో బాగా అనుభవం ఉన్నవాడు. పైగా నన్ను బాగా ఎరుగును. ఈ అధికారికి అన్ని సంగతులు (పాపం తన పని తను చేశాడు మరి!) వివరించి చెప్పటంతో

యదార్థమైన అపరాధ పరిశోధక గాథ

"రాసేటప్పుడు రాజుకు ఏపాటిగా ఇంగ్లీషుభాష తెలుసో బయటపడిపోయింది. పెద్దపెద్ద మాటలు చెప్తే, సరిగ్గా రాయలేకపోయాడు. చిన్నచిన్న మాటలకు తలా, తోక లేకుండా చెప్పినా అడిగేవాడు కాదు; పైగా తప్పులు వ్రాసేవాడు. నాకు అంతకు ముందు నుంచి ఉన్న అనుమానాలు బలపడిపోయినయ్.

అనుమానాస్పద ప్రవర్తనం ఆధారంగా, రాజును నిర్బంధంలోకి తీసుకోవలసిందిగా నా స్నేహితుడైన పోలీస్ సబ్ ఇనస్పెక్టరుకు సలహా యిచ్చాను!

మాటయితే అన్నానే గాని, లోపల బిక్కుబిక్కుమంటూనేఉంది. ఒకవేళ ఈ వ్యక్తి నిజంగా బర్మాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరే ఐతే, ఆ ప్రభుత్వపు పరువు నష్టం దావా భరించాల్సివస్తుంది! అంతేకాదు; నా మిత్రుని ఉద్యోగానికి తిలోదకాలే!

మొత్తంమీద రాజును నిర్బంధించారు. బలవంతాన, అతనెంత నిందిస్తున్నా వినకుండా, సోదా చేశాం. ఆ సోదాలో చాలా ఆందోళన కలిగించే విషయాలు వ్యక్తమయ్యాయి. అతని ఉద్యోగం సంగతెలా ఉన్నా, నన్ను, ఆ పోలీస్ ఇనస్పెక్టర్ని ముందు అక్రమ దౌర్జన్యానికి, అక్రమ నిర్బంధం నేరం పైనా చెరలో వేయవచ్చు.

ఇదే సమయ మనుకుని ఓ 'ప్రజాసేవకుడు'

వేలిముద్రల పరిశోధనాలయం నుంచి ఎలాంటి వార్తా రాలేదు. ఏం వస్తుందో అని అందరికీ భయంగానే ఉంది.

ఈ విషయాన్ని ఇదివరకే ఓ ప్రబుద్ధుడు అందరు అధికార్లకు, ప్రభుత్వానికి ఫోన్ ద్వారా తెలిపాడని మొదటనే చెప్పాగా. ఇప్పుడు ప్రభుత్వం కూడా చర్యకు పూనుకుంది. విషయమేమిటో కనుక్కోవలసిందిగా రైల్వే పోలీసుల ముఖ్యాధికారిని కోరటం, ఆయన తన అసిస్టెంటు అధికారిని పంపటం జరిగింది. ఆ అధికారి మేమున్న స్టేషనులోకి అడుగుపెట్టాడు.

రాజును నిర్బంధంలోకి తీసుకున్న నా మిత్రుడు (పోలీసు ఇన్‌స్పెక్టరు,) జరిగిన విషయాన్నంతటిని దాఖలాలతో వివరించి చెప్పాడు. కాని, ఆ అధికారి సమర్థించలేదు సరికదా, "ఏం పన్లు చేస్తారయ్యా మీరు? అసలు మీలాంటివాళ్ళుండబట్టే డిపార్టుమెంటు పరువు ప్రతిష్ఠలు గంగపాలౌతున్నాయి. అసలా ముసలాయన్ని నమ్మమన్న దెవరూ" అంటూ, ఆ సబ్ ఇనస్పెక్టరుమీద ఎగిరిపడటం మొదలుపెట్టారు.

నేను కూడా కాస్త ముందుకు వచ్చి ఆ పెద్దమనిషికి సర్దిచెప్తా మనుకున్నాను: "అయ్యా! ఆట్టే తొందరపడకండి! ఒప్పో తప్పో జరిగిపోయింది. ఆ వ్యక్తిని నిర్బంధంలోకి తీసుకోగల ఆధారాలేవో ఉండబట్టే కదా మీ సబ్ ఇన్‌స్పెక్టరు

పై అధికారి ఇప్పుడు చేయగల్గిందేమీ లేదని, వేలిముద్రల విషయం తేలేవరకూ త్వరపడి ఏమీ నిర్ణయం చేయవద్దని ఆదేశించటంతో.... పాపం ఈ అధికారి ఉసూరుమంటూ కుర్చీలో కూలబడ్డాడు. గాలితీసిన బెలూన్ కూడా అలా ఉండదేమో!


ఈలోగా జనం మాత్రం ఎవరి పన్లు వారు (ఒక్క ప్రయాణికులు తప్ప) మానేసి అంత రాత్రిలో కూడా అక్కడే జాగారం చెయ్యటం మొదలుపెట్టారు.

పోలీస్ అధికారి ఉద్రేకం కాస్త తగ్గిం తర్వాత నేను, రాజును ఏ పరిస్థితుల్లో నిర్బంధించవలసి వచ్చిందీ, అతను తన తప్పుకు కామజ్యోతిని బలి చేసి ఎలా తప్పుకుపోవాలని చూసిందీ వివరించి చెప్పాను. అధికారి మారాడో లేదో నాకు తెలియదు కాని, ప్రజలు మాత్రం వెంటనే తిరిగిపోయారు. పాపం పెళ్ళాన్ని జైల్లో పెట్టించాడుట్రా! పెళ్ళాం జైల్లో ఉంటే జల్సాగా ఉన్నట్లున్న వీడేం మనిషిరా! అని పెద్దగా అనుకుంటూ రాజును ఎగతాళి చేస్తూ గోల చేయటం మొదలెట్టారు. కొంతమంది వీలైతే రాజుపైన చేయి చేసుకోవాలని చూశారు కూడా మళ్ళీ ఈ జనాన్నాపలేక చచ్చాం! వీళ్ల వాలకం, ఈ గాలివాటు స్వభావం చూస్తుంటే "ప్రజలోత్తి గౌరవింద

47—పేజీ చూడండి

నగరంలో తారలను సన్మానించిన సభ: 'నిధికై' అంతర్ కళాశాలల నాటక పోటీలు

వి. ఎస్. ఎ



హైదరాబాదులో ఇటీవల జరిగిన అంతర్-కళాశాలల నాటకల పోటీలలో అత్యుత్తమ నాటకగా ఎన్నికైన "అల్లూరి సీతారామరాజు" నాటక నటవర్గము.

ఎవ్వరెన్ని చెప్పినా, మనిషి మనిషే, కోతి కోతే! రెంటికి పోలికలేదు. ఉండకూడదు కూడా! అయితే కోతుల్లోంచే మనుషులొచ్చారని వాదముంది. కాని, మానవమాత్రులు మళ్ళీ కోతుల్లోకి వెళ్ళారనిమాత్రం ఎవరూ అనలేదు. మనుష్యుల కాబట్టి, వాడివాట్టి కోతి చేష్టల్లా అనటంకూడా కద్దు. చేష్టలువేరు, బుద్ధులువేరు. చేష్టల్లా కేవలం తాత్కాలికం! బుద్ధులో శాశ్వతం బ్రహ్మచారిదశకు, కోతి తత్వానికి ముడిపెట్టి, ఇద్దరి చేష్టలు ఒకటేనని సిద్ధాంతీకరించారు కూడా. బ్రహ్మచారులంటే విద్యార్థిదశ అని భావం అయిఉండచ్చు. ఈ రోజుల్లో విద్యకు, పెళ్ళికి సంబంధంలేదు. దేనికదే! అయితే మొత్తంగా పరిశీలిస్తే విద్యార్థిదశలో ఉన్నవాళ్ళు ఇంకా తమ తమ వెకిలి చేష్టలు ప్రదర్శిస్తూనే ఉంటారని వ్యాఖ్యానించచ్చు. ఇలాంటి నిర్వచనాన్ని అంగీకరించినప్పుడు విద్యార్థులు ఏంచేసినా, వాళ్ళు చేసేదేమిటో వాళ్ళకే తెలీదు అని సమాధానపడచ్చు. ఈ తర్కంలోకి దిగి, సంతృప్తిపడాలసిన సంఘటన ఈ మధ్యనే సినీనటీనటులొచ్చినప్పుడుజరిగింది హైదరాబాదుపట్నంలో.

ఉస్మానియా కళాశాల విద్యార్థులు తమ అభిమాన నటీ నటులను ఎన్నుకొని, వాళ్ళను యధోచితంగా గౌరవించాలనే సదుద్దేశంతో, వివేకవర్ధనీ కాలేజీ ఆవరణలో చక్కటి సభను ఏర్పాటు చేశారు. వారితో పాటు, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు కొద్దర్ని కూడా ఆహ్వానించారు. ఇంతవరకు బాగానేఉంది. పేరుబడ్డ తెలుగు నటీ నటులు చాలామంది సారథీ స్టూడియోస్‌కు 'బిజినెస్'మీద వచ్చేశారు. ఇలాంటప్పుడు ఈ సదవకాశాన్ని విద్యార్థిబృందం తీసుకుని, వారి సందర్శి ఆహ్వానించటం జరిగింది. అయితే సభ ప్రారంభం కాకముందే చినుకులు ప్రారంభమయినాయి. మరి ఈ తడవ ఎందుకో ఎన్నడూలేని వర్షాలు డిసెంబరులో కురవటం మొదలుపెట్టినాయి. ఆ నాలుగు రోజులు కూడా మళ్ళీ ఋతువులు మారి, వానాకాలంలో పడ్డామేమిటి అనిపించింది. తెరిపిచ్చే టట్టు లేదు. అయినప్పటికి, వాన తుంపరల్లో తడుస్తూ కూడా నిలబడేవాళ్ళు, కూర్చునేవాళ్ళు అంతు లేకుండా వచ్చిపడ్డారు. అవునుమరి! అభిమానతారలను చూడటమంటే అంత సరదా! ఎప్పుడైనా షూటింగ్ అవుతున్నప్పుడు కొంతమంది నటీ నటులు రావటం, దర్శనాలకు తహతహలాడే ప్రజలకు దూరంగా ఎక్కడో హోటల్లో ఉండి, పని పూర్తి అవంగానే విమానంలో ఇట్టే ఎగిరిపోతూ ఉండటం కద్దు! శత దినోత్సవాలప్పుడు కూడా ఎంతో అట్టహాసం, హంగామా ఉండనే ఉంది. ఇప్పుడు కూడా టిక్కట్లు పెట్టాల్లెండి. అయితే ఆ డబ్బంతా జాతీయ రక్షణనిధికి వెళ్ళేదే కాబట్టి, తక్కువ టిక్కెట్లు కాబట్టి జనం విరగబడ్డారు. తారలంతా స్టేజిమీదికి వచ్చి నిలబడటం ఓ ఎత్తు; నమార్యకాంతం రావటం ఓ యెత్తుగా పరిణమించింది. కాళ్ళక్రింద అణిగి మణిగి ఉండాలసిన పాదరక్షలు ఒంటికాలుమీద ఇంతెత్తున లేచినాయి! ఓసుగాల ఎటూ వాన కురుస్తూనేఉంది, అసల్ని నిజానికి పూలవర్షం కురవాల్సింది! అలాంటిది లేకపోగా ఇసక రేణువులు, గాలితోపాటు ఉవ్వెత్తున లేచాయి. స్త్రీలు, పిల్లలు ఎంతో ఓపికగా, ఉత్సాహంగా సినీతారలను చూడ్డామని ఉబలాటంతో వచ్చిపడ్డారు. వాళ్ళ అస్తిత్వము ఎవరూ గుర్తించలేదు. ఈ అల్లిడిలో ఒకరు చెప్పటం, వినటం అనేది లేనేలేదు పాపం మంత్రులు, తారలు ఎన్ని విధాల ప్రతినాలు కున్నా ప్రయోజనం లేకపోయింది. ఆ స్టేజిమీద కేవలం 'గుమ్మడి' ముష్టి యుద్ధం చెయ్యాలసి వచ్చిందంటె నమ్మండి. ఇంకా వాళ్ళ ఉపన్యాసాలు వినేదెవరు? ఇదంతా అభిమానమేనా! ఆదరణేనా!

ఎంతపెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినా, క్రమశిక్షణ లోపించినప్పుడు ఇలాంటి అభాసే జరుగుతూ ఉంటుంది. బాడ్జెస్ పెట్టుకున్న వాళ్ళందరూ వాలంటీర్లనే భ్రమపడి, చాలామంది వాలంటీర్లంతా స్టేజిమీదికి వచ్చేశారు. క్రమ శిక్షణతో, సభా మర్యాదలను కాపాడుతూ, సభికులను, ప్రేక్షకులను సమాధానపరుస్తూ, సభ జయప్రదంగా కొనసాగటానికి ఉపయోగపడాలసిన వాలంటీర్లు, వాళ్ళ బాధ్యతలను విస్మరించి, కేవలం తారలకు అతి సన్నిహితంగా ఉండాలనే ఆదుర్దాతో ముందుకొచ్చి స్టేజిమీద నిలబడేటప్పటికి గలభా ఎక్కువ ప్రారంభమయిందని కూడా కొంతమంది విమర్శ. కాని, పాత్రలమీద తమకున్న అనురాయి, అసహనం, ద్వేషాలు, ఆ పాత్రలు సమర్థవంతంగా నటించిన తారమీద చూపించటం ఓవిధంగా చూస్తే, ఆమె నటనా కౌశల్యానికి గొప్ప ప్రశంస అయినప్పటికీ, దురహంకారం అనక తప్పదు.

51-వ పేజీ చూడండి

హరివంశము

శ్రీ శివశర్మ

ఉజ్జయినీ పర్వం-8

ఆచార్యాణి ఒక్క దినమున ఆచార్యునితో నిట్లు అన్నది :

"స్వామి ! ఇంక వామాక్షి నెంతకాల మిట్లు లుంతము !"

ఆచార్య సాందీపని సాలోచను డయ్యెను. అంతలో మందహాసము చేసెను. అది విచారముతో కూడిన మందహాసము. చీకటియు, వెల్గును కలిసినచో నెట్లుండుననో, ఆ మందహాస మట్లుండెను.

"అమ్మీ! ఆ విషయమే ఆలోచించుచున్నాను" అని ఆయన ఆమెకు సమాధాన మిచ్చెను.

ఆమె యూరకొనలేదు.

"స్వామి ! మహానందు డేమాయెనో తెలియదు. వాడు ఎచ్చటికో లేచిపోయెను. మరల నింతవర కును కన్పించలేదు. ఎప్పుడు వచ్చునో తెలియదు. వచ్చునో, రాడో తెలియదు. వాడు వచ్చి కన్యా దానము చేయునని పిల్ల నిట్లుగా నట్టిపెట్టుకు కూర్చుందుమా ! మరదలు గూడ నదియే యను చున్నది. తమరు ఊఁ యన్నచో నంతయు నేను సరి చేయుంతును" అన్నది.

ఆచార్య సాందీపని గల్లున నవ్వినాడు.

ఆచార్యాణి ఆశ్చర్యముగ చూచినది.

ఆయన ఇట్లు నవ్వి ఎంతకాల మైనది!

ఆమె అంతలో మేఘాచ్ఛాదితమైన ఆకాశము వలె దుఃఖముచేత కప్పబడినట్లు కన్పించినది.

అంతలో తెప్పరిల్లుకొన్నది.

అంతలో చిరునవ్వు నవ్వినది.

ఆచార్య సాందీపని యామెలో కల్గిన ఈ విచిత్ర పరిణామముల నన్నిటిని గమనించెను. మరల మందహాసము చేసెను. ఇట్లు లనెను.

"అమ్మీ ! ఎట్లు సరిచేతువే !" అనెను.

"ఎట్లా ! ఎట్లా !" అని ముందు ఆచార్యాణి తెల్లబోయెను. అంతలో తన్ను తాను సంబాళించు కొని "ఎట్టులా ! స్వామీ ! ఎట్టులా ! మా తండ్రి లేడు. అతనితో నన్ని ఏర్పాట్లును చేయుంతును. మా తండ్రికి వామాక్షి యన్న ఎంత ప్రేమ ! సుదాముడన్న ఎంత గౌరవము. అసలీ సంబం ధము నిట్లు నిశ్చయించినది మా తండ్రియే కదా !"

ఆమె ఇంకను ఏమియో చెప్పబోవుచుండగా ఆచార్య సాందీపని యడ్డువచ్చి ఇట్లులనె—

"మహానందుని భార్య ఏమనుచున్నది !"

"అంతయు నన్నగారి ఇష్టమనుచున్నది."

"సరే నీ తండ్రితో నాలోచించుము" అని ఆయన మరల నవ్వెను.

ఆచార్యాణి సిగ్గుపడినది. తల వాల్చుకొన్నది. ఆచార్యాణియు, ఆచార్యుడును ఎప్పుడో తన చిన్న తనమునాటి, తమ ప్రథమ సమాగమమునాటి స్థితిని మనసా యనుభవించిరి. అంతలో వారిని విచిత్రమైన విచార మావరించెను. ఆచార్యాణి కేమి మాటాడవలయునో తెలియలేదు. ఆచార్య సాందీపని యిట్లు లనెను : "అమ్మీ ! నేను నీకు ఒక్కమాట చెప్పదలచుకొన్నాను. నీవు శ్రీకృష్ణునిపై నత్యధిక మైన మమకారము చేయుచున్నావు. అతనిని చూచుకొని సర్వ దుఃఖములను మరచుచున్నావు. సర్వదుఃఖ నిస్తారకమైన అవతారముగదా అతనిది. అందులో దోషములేదు. దోష మెచ్చట ననగా అతనిపై ఈ మమకారము చేయుట. అతడు నేడు ఉండును. రేపు పోవును. అప్పుడు నీవు మరల దుఃఖమును పొందెదవు. ఓసి ! పతివ్రతా ! నీవు యశోద యంత దానవుకావు. యశోదకే పుత్ర విరహ దుఃఖము తప్పలేదు. నీ వెంతదానవు. నీ యీ మమకారమున జేసి యా విరహము మరియు నధిక మగును. యశోదకు వలె నీవు ఆ విరహమును, ఆ దుఃఖమును తాళుకొనగలవా ! దేవకివలె దుఃఖ మును, కష్టమును, హృదయములో దాచుకొన గలవా! యోచించుము. శ్రీకృష్ణునియందు ప్రేమ చేయవద్దని నేను అనను. నేనును చేయుచున్నాను. ప్రతి జీవియు చేయును. ఆ చేయు ప్రేమము బహు విధములుగ నుండును. విందానువిందులను చూడుము. వారు అమర్షచేసి శ్రీకృష్ణుని ప్రేమించు చున్నారు. కొందరు ద్వేషమును పూని ప్రేమింతురు. ప్రేమ, ద్వేషము, ఆర్జవము, అమర్ష, గిట్టుట, గిట్టకపోవుట, కోపము, మాత్సర్యము, ఇష్టము, ఈర్ష్య — మొదలగు చిత్తవృత్తు లన్నియు ప్రేమముయొక్క వివిధ వృత్తులు. ఈ అన్ని వృత్తులయందును దుఃఖమున్నది. దుఃఖములేని మార్గమును నీ వేల యనుసరించవు. ఉదాసీనము, అనాసక్తము అయిన పద్ధతిని అవలంబించుము. నీ ప్రేమమునకును భంగముండదు. నీకు దుఃఖము కల్గు స్థితియు నేర్పడదు. శ్రీకృష్ణుని ప్రేమ చేయ వద్దని అందునా ? అనను. అతడు పుష్పము వంటి వాడు. నిండుగా మధువులొలుకు పుష్పము వంటి వాడు. మనము జీవులము తుమ్మెదలవంటి వారము. పుష్పమును చూచి, మధువు వాసనలను బట్టి ఆ పుష్పముపైకి మధువు నందలి యాసచేసి పోవుదుము. ఆ ఆశలు లేకపోయినను పుష్పమున్నది. మధువున్నది. ఆశ చేయుటచేత, అది విఫలమగుచో దుఃఖము కల్గుచున్నది. దుఃఖము కల్గని పద్ధతిలో ఆశచేయుము. అప్పుడు అది ఆశకాదు. ఆశకాని ఆశ అది. తామరపాకుపై నీటిబొట్టు నిలుచుట వంటిది. అంటియు, అంటనట్లు ఉండుట; ప్రేమ చేయుటయు, ప్రేమ చేయకపోవుటయును. ఆ స్థితిని పొందుటకు ప్రయత్నించుము. నీకు ఒక పుత్రు డుండెను గదా ! వాడేమాయెను. ప్రభాస తీర్థమున జలగండమున జేసి గతించెను. నీవు దుఃఖించితివి. నేనును దుఃఖించితిని. పండితుడ నయ్యును మూర్ఖుడనైతిని. అది యట్లుండ నిమ్ము. శ్రీకృష్ణుడు రాగా, ఆ దుఃఖమును మరచి పుత్ర నిర్విశేషమైన ప్రేమము నీతనిపై చేయు చున్నావు. శ్రీకృష్ణు డెప్పుడును మనవద్ద నుండునా! వాని యూరు పోవును. అప్పుడు నీవుగూడ వానితో పోదువా! పోవు. అప్పుడు ఇప్పుడు నీయీ మరచిపోయిన దుఃఖము నూరింతలుగ నిన్నావేశించును. శ్రీకృష్ణుని ప్రేమచేసియు, వాని మార్గము నెరుగనిదానవు, అప్పుడు నీ దుఃఖమునకంత మెక్కడ ! ఆలోచింము కొనుము."

ఆచార్య సాందీపని ఈ మాటలు చెప్పి యచ్చట నుండి కదిలిపోయెను. ఆచార్యాణి సాలోచనయై అచట నిలచిపోయెను. ఇరువురును ఈ మాటలాడు కొన్నది మహా కాళనాథ దేవాలయమున. ప్రతి సాయం తనమును వారు అచ్చటకు వచ్చుట పరిపాటి యైనది. పరమశివుడు వారి సంభాషణమును వినెనో ! ఆచా ర్యాణి నంది మూపురము మీదుగ పరమశివుని చూచెను. ఆయన తన లింగాకారమును వదలి, మూర్తిమంతమైన రూపముతో నిలిచి, తన మూడు కన్నులతో మందహాసము చేయుచున్నట్లుండెను. జ్యోతిర్లింగ వినిర్గతకాంతి తరంగ సమూహ మట్లు భాసించినదో ! ఆచార్యాణి పరమశివుని సామి శరీర మాక్రమించిన అపర్ణను తిలకించెను. ఆమెయు తన్ను చూచి నవ్వుచున్నదో ! ఆ కాంతి సమూహము

—45వ పేజీ చూపెండి



ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ చవన్, కేంద్రమంత్రి మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా, పశ్చిమప్రాంత సైనికదళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ దౌలత్ సింగ్, వైమానిక దళాధిపతి వైస్-మార్షల్ ఇంజినీర్ పింటోలతో కలిసి ఈ నెల 16వ తేదీన లేహ్ నగరానికి వెళ్ళి సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన జవానులను పరామర్శించారు.

దేశంలోని అత్యవసర పరిస్థితుల దృష్ట్యా యంత్రపరికరాల తయారీ ఆవశ్యకత గుర్తింపు

శ్రీకృష్ణ

దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి దేశరక్షణ బిల్లును ఉపక్రమిస్తూ రాజ్యసభలో సమర్థవంతమైన ప్రసంగం చేశారు. దేశరక్షణ అవేది సుస్థిరం కావాలనీ, పటిష్ఠవంతంగాను ఉండితీరాలని ఉద్ఘాటించారు.

ఏదో యుద్ధవిరమణ అంటూ ఒకటి ఏర్పడింది గనుక మనం తాపీగా రక్షణోద్యమం కొనసాగిద్దాం అనుకుంటే, అది "చీకటి మీదకు తెప్పుంచడమే" అవుతుందని హెచ్చరించారు. ఇక ఫై వారి దగా కోరు ప్రతిపాదన నుద్దేశించి, ఉద్దేశానికి లోనై తొందరపాటు పనులు చేసి మనం చేయవలసిన సహేతుకమూ నిష్కృష్టితమూ అయిన తిరుగులేని ప్రతిస్పందన శ్రీ శాస్త్రి కోర్కె పరికారు.

ఉక్కు, భారీ పరిశ్రమలశాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం "విదేశీ సంస్థలు దేశీయ సంస్థలతో కలిసి భారీ పరికరాలు, యంత్రాంగాలు తయారు చేయ సంకల్పిస్తే అందుకు దోహదంగా ప్రభుత్వం యోచిస్తుందనో" పార్లమెంటు సంప్రదింపుల కమిటీలో చెప్పారు.

"ప్రస్తుతం" ఆయన చెప్పిందాన్నిబట్టి "లైసెన్సు పొంది యంత్రాంగాలు, భారీ పరికరాలు తయారుచేసే పరిశ్రమ తాహాతు సుమారు 22 కోట్ల రూ. లు ఉంటుంది" కాని "మూడో ప్రణాళికాంతానికి యీ పరికరాల ఆవశ్యకత రు60 కోట్ల మేరకు ఉండగలదు." అంటే ఈ పరిశ్రమను దేశంలోని అవసర, అత్యవసర, పరిస్థితుల దృష్ట్యా విస్తారంగా అభివృద్ధి చేసుకొని తీరాలన్నమాట. శ్రీ సుబ్రహ్మణ్యం యీ 'కమిటీ' కి రానున్న కొలది సంవత్సరాలలోను యీ భారీ పరికరాలపరిశ్రమ చెప్పుకోతగినంతగా అభివృద్ధిపొందగలదని హామీయిచ్చారు.

కొన్ని కేంద్రాలకు ఉత్పత్తిని పెంచేటందుకు లైసెన్సులు యిచ్చారు. అవి విదేశీ ద్రవ్యం కోసరం ఎదురుచూస్తున్నాయి. అది లభ్యమైతే వాలు 'పనికి' ఉపక్రమిస్తాయి.

ఈ పరికరాల ఉత్పత్తిలో సైతం, ముందు భారీ యంత్రాల తయారీ పథకాలకే ఎక్కువ అవకాశం యివ్వాల్సి ఉంటుంది. ఈ పరికరాల తయారీ విషయంలో విదేశీ సహాయ సహకారాల గురించి బ్రిటిషు, అమెరికను నిపుణుల బృందాల నివేదికల గురించి ప్రభుత్వం తగు శ్రద్ధ చూపుతున్నది. అంటే పరిశీలిస్తున్నది.

ఈ కమిటీకి మంత్రిగారు ప్రస్తుతం జరుగుతున్న 'డీసిలు' యింజన్‌ల ఉత్పత్తి, రక్షణ అవసరాల నిమిత్తం సరిపోతుందనే చెప్పారు. అయితే డీసిలు యింజన్ల తయారీకి ఈమధ్యనే కొత్త పథకాల నామోదించడం జరిగింది.

ఈ 'శాఖ' విస్తరించగలదని భావించవచ్చును. భారీ పరిశ్రమల తాహతు, శక్తి సామర్థ్యాలు అవసర పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ చేయడం జరుగుతున్నది ఉత్పత్తి పెరగవచ్చును. రాంచీలో ప్రథమోత్సరంగంలో నిర్మించదలచుకున్న భారీ ఎత్తు రాల నిర్మాణ కేంద్రం త్వరగా పెంచాలనుకుంటున్నారు కూడా.

దేశంలో రెండు రకాల ట్రాక్టర్‌లు తయారు చేస్తున్నారు. పొలాల్లో వాడుకునేవి, కొండల్లోనూ అక్కడ వాడే "క్రాలర్ ట్రాక్టర్" లు రెండూ అవసరమే. ఈ రెండోరకం యుద్ధరంగంలో పనికొస్తాయి. అవే ఎక్కువ కావాలి కూడా.

54—వ పేజీ చూడండి

వనితాలోకం

అలసట

బి. ప్రేమలీల

ఎప్పుడు చూసినా మా శారద తల మున్కలయ్యే పనుల్లో మునిగే ఉంటుంది. వంటింటి హడావుడితో—పిల్లల సంరక్షణతో—మిగతా ఇంటిపనులు చూసుకోవడంతో . నిత్యం సతమతమౌతూంటుంది 'అదేమిటి శారదా! ఎప్పుడూ పనేనా! కాస్త విశ్రాంతి తీసుకోకూడదూ, మరీ యంత్రంలా పని చేయకపోతే' అంటే, "ఆఁ! నా మొహానికి విశ్రాంతి ఒక్కటే తరవాయి. బ్రతుకిలా వెళ్లమారిపోనిద్దూ" అంటూ ఢీలా అయిపోతుంటుంది నిత్యం తలనొప్పితో బాధపడిపోతూ—మందు బిళ్లలు మింగుతూ ఉంటుంది నీరసం, అలసట అంటూ ఏవేవో మందులూ, టానిక్కులూ త్రాగుతూనే ఉంటుంది వాళ్లింటికి ఎప్పుడు వెళ్ళినా శారదకు నచ్చజెప్పాలని ప్రయత్నిస్తాను. 'ఇంట్లో పనిపాటలు చేసికోవద్దనీ, ఊరికే కూర్చుండమని నీకు సలహా ఇవ్వటంలేదు శారదా ఆ పనిపాట్లలోనే కాస్తంత తెరపి చేసికొని విశ్రాంతి తీసుకో' అంటే వినదుకదా "ఆఁ నాకు విశ్రాంతి ఏమిటే," అంటుంది తన మొండి ఉద్దేశమే తనది!

ఎప్పుడూ ఏవేవో పనులను కల్పించుకుంటూ, వాటిలో మునిగి తేలుతూ ఉంటుంది ఈ శారదికి పూర్తిగా వ్యతిరేకం మా పొరుగింటావిడ ఆవిడ ప్రొద్దున్న లేచింది లగాయితూ సాయంకాలం పడుకొనేవరకు పడక్కుర్చీమించి కాలు క్రింద పెట్టదు. అలా కూర్చొనే ఉంటుంది వంటావిడ వండి పెట్టేసిన భోజనం చేసేసి— ఏ కథల పుస్తకమో, పత్రికో పట్టుకూర్చుంటుంది ఇక దినమంతా పరీక్ష కెడుతున్నట్లు నవలలు చదవడమే ఆవిడని ఆచోటునుంచి లేపడానికి బ్రహ్మదేవుడికే తరం కాదేమో.' ఆవిడకీ ఎప్పుడూ అలసటే! ఒకప్రక్క లావెక్కిపోతున్న శరీరాన్ని చూచుకుని, బెదిరిపోతూనే, నీరసంగా ఉందని గోల పెడుతుంది మా డాక్టరు—మిత్రురాలు ఒకామె ఆమె 'కంప్లెయింటు' విని, నిదానంగా అంది "చూడండి! మీ రలా కూర్చొని గంటలకొలదీ పుస్తకాలు చదవడం మానేసి—మీ శరీర కండరాలకు కాస్త పని కలిగించండి" అన్నారు "అమ్మో! నేను పని చేయడమే! నావల్ల కాదు బాబూ, అది మరింత నీరసం" అంది కళ్ళు తేలవేస్తూ. "పనులంటే, మీరు కంగారు పడేంత కష్టమైన పనులేవీ కావు అలా ఎప్పుడూ కుర్చీకి అతుక్కుపోయుండక — అటూ ఇటూ తిరుగుతూ ఉండండి ఏ తోటపనో చేయండి! సాయం సమయాల్లో కాస్త ఎక్కువదూరం షికారుగా వెడుతూండండి మీ కా అలసటా ఉండదు; తలనొప్పీ ఉండదు" అని సలహా ఇచ్చారు

ఇలా చాలామంది నోటనుంచి అలసట—అలసట! అనే మాట వినవస్తూ ఉంటుంది. అసలింతకూ అలసట అంటే ఏమిటి! తయారైనంత వేగంగా మలిన పదార్థాలు శరీరంలోనుంచి తొలగింపబడకపోతే అవి విష పదార్థాలుగా మారి, రక్తంలో కలిసిపోయి, రక్తనాళాల్ని విషపూరితం చేస్తాయి అప్పుడే అవయవాలు నీరసపడిపోయి, చురుకుతనమూ, ఉత్సాహమూ కోల్పోయి 'మేమిక పనిచేయలేం' అని బద్ధకం చేస్తాయి. అది గమనించుకోకుండా మొండిగా ఆ చేస్తున్న పనిలోనే గంటలకొలదీ ఉండిపోతే అలసట ఏర్పడుతుంది — దానితర్వాత తలనొప్పి వగైరా సాధారణంగా జబ్బుపడి లేచినవారు బలహీనంగా ఉండి, కాస్తంత చిన్నపనికే అలసట పడటం సహజం బలమైన ఆహారము తీసికోవడంద్వారా, టానిక్కులద్వారా ఈ రకపు అలసటను పోగొట్టుకుంటారు అలా కాకుండా మూర్ఖంగా తెచ్చిపెట్టుకున్న 'అలసట' లతో బాధపడేవాళ్లెంతోమంది ఈ అలసటనే రెండు రకాలుగా విడదీయవచ్చు 1 శారీరక అలసట; రెండోది మానసిక అలసట ఉదాహరణకి ముందు చెప్పిన శారదనే తీసికోండి ఆమె దినమంతా యంత్రంలా పనిచేస్తూనే ఉంటుంది విరామంలేని ఆ పనిపాటల్లో ఆమె శారీరక కండరాలు అలసి—సొలసిపోతుంటాయి

అలాంటప్పుడు ఆమె కాస్త తీరిక చేసికొని ఏ పుస్తకాన్నో, పత్రికనో చదవడం కాని, చల్లగాలిలో మొక్కలమధ్య అటూ ఇటూ తిరగడం కాని—పిల్లలతో కాస్సేపు సరదా కాలక్షేపంగాని చేస్తే, ఆమె పొందిన శారీరక బడలికనంతా ఇట్టే మరచిపోతుంది. శరీరానికి విశ్రాంతినిచ్చి మనస్సుకు పని కల్పించడంలో ఆమె ముందున్న అలసటను, నీరసాన్ని పోగొట్టుకొని ఎప్పటిలాగే చురుగ్గా తన పనిపాటుల్లో ప్రవేశించ కలుగుతుంది ఇలాంటి 'విశ్రాంతి' ఒక్క శారదలాంటి గృహిణులకే కాదు. దినమంతా పనిపాటుల్లో ఉండే రకరకాల ఉద్యోగాల్లో ఉన్న యువతులందరికీ తప్పక అవసరం. శరీర కండరాలకు ఎలాంటి పనీ చెప్పకుండా ఎప్పుడూ ఏవేవో ఆలోచనలు చేస్తూ—చదువుతూ ఉండే మా పొరుగింటామెలాంటివారికి, చదువుకొనే విద్యార్థులకు మానసిక బడలిక ఏర్పడుతూంటుంది. అలాంటప్పుడు ఆ ఆలోచనల నో మూలకునెట్టేసి—ఆ పుస్తకాల నవతల పడేసి—ఇంటిపనులు చేయడం—తోటపని చేయడం, వ్యాయామం చేయడం—అటూ ఇటూ తిరగడంలాంటి పనులు చేసి, శరీర కండరాలకు పని కల్పించితే మెదడు విశ్రాంతి తీసికొని, బడలికను పోగొట్టుకుంటుంది

అలసటపడిన శరీరానికి గాని, మనస్సుకు గాని, 'విశ్రాంతిని' మించిన అపూర్వమైన టానిక్ మరోటి లేదు. రకరకాలైన 'పని—మార్పుల' ద్వారా ఈవిశ్రాంతి సుఖాన్ని అనుభవించవచ్చును. ★



వనితా వాణి

S.P.M

చదువుకున్న వారికేనా గర్వం?

కేవలం చదువుకున్నవారిలోనే గర్వం లేదని, గర్వం అనేది వారివారి మనస్తత్వంపై ఆధారపడి ఉంటుం దనేది కొంతవరకు నిజం. నాదొక చిన్న సలహా (సలహా అన్నందుకు కలహానికి రాకండేం!) ఆది నుండి చదువు, సంస్కారాలతో కూడిన కుటుం బంలోనివారికైతే రచయిత్రి చూపిన మనస్తత్వం అనే పదం ఉపయోగిస్తుంది కాని, విద్యాసంస్కార ములు లేని ఒక కుటుంబములోని అమ్మాయిని ఏదో సరదాపడి అంటే, ఏదో యొక బలమైన, వేరొక సంస్కరణ—పురుషుని ప్రోద్బలమువల్ల నైతేనేమి, ఆ అమ్మాయి పూర్వజన్మ సుకృతంవల్ల నైతేనేమి, లేక వేరొక కారణంవల్ల నైతేనేమి, చదివించారే అనుకోండి. అప్పుడు చూడండి (సర్వ సాధారణంగా) అటువంటి అమ్మాయిల కుంటుంది కదా గర్వం. తల్లిని 'తల్లి' అని స్నేహితురాండ్రతో చెప్పుకోవడానికి కూడా మనస్కరించనంత నామోషి దానికి కారణం యీవిడ మరి రెండు బడల బవలా కైలు. ఇదంతా ఎందుకు వ్రాస్తున్నానూ అంటే, మా చుట్టాలలో ఒక అమ్మాయి ఉందిలెండి. సరుసకు అక్కయ్య ఈ పై లక్షణాలన్నీ, సలక్ష ణంగా ఆమెలో ఉన్నాయి అట్టి కుటుంబములలోని చదువుకున్న యువకులకన్నా, చదువుకున్న యువతు లకో, (ఆడదాన్ని, చదువుకున్నాననే) తలబిరుసుతనం ఉండక తప్పదని చెప్పకతప్పదు. ఇది కేవలం నా ఉద్దేశ్యమే గాని, విమర్శగా భావించరని రచయిత్రికి మనవి. కె. వెంకటరత్నం (నర్సీపట్టణం)

* * *

చదువు, సంస్కారము అంటే ఏమిటో తెలి యక దుర్భాషలాడువారిని, అవి తెలిసి కూడ అసూయాపరులై మొరటుగా ఇతరులకు కష్టం కలిగించి, సంస్కార విహీనులైనవారికి, ఎస్ లక్ష్మి గారి ఈ వ్యాసము నీతిపాఠమగుటకు ఎంతయో తగియున్నది చదువుకొన్నవారికే గర్వ ముండునని భ్రమించువారు ఈ చక్కని వ్యాసము చదివి, వారి వారి మనస్సులను మార్చుకొని— చదువుకొన్న స్త్రీలకు, చదువుచున్న స్త్రీలకు, చదువబోయే స్త్రీలకు ఎక్కువ ప్రోత్సాహ మిచ్చెదరని ఆశి స్తున్నాను కొప్పర్తి సరోజిని (డి. కుముదవల్లి)

* * *

బామ్మలు, అమ్మమ్మలు "చదువుకున్నామని గర్వం" అని అంటే వారిని అర్థము చేసుకొనవచ్చు. బామ్మల కాలపువారికి ఇంటిలో పనులు తప్ప వేరే పనులు, వ్యాపకాలు ఉండేవి కావు పేరంటాలే వారి రిక్రియేషన్ అందువలన అందరూ తప్పక అన్ని పేరంటాలకు వెళ్ళేవారు ఈ కాలంలో చదువు కొనే పిల్లలకు, చదువుకొని ఉద్యోగాలు చేసేవారికి ఉన్న పను లనేకము కొందరికి ఇంటిపనులు, బయట ఉద్యోగాలు వారి పనులు సకాలంలో పూర్తి చేయుటకే వీలుపడనివారు తప్పక అన్ని పేరం టాలకు విధిగా వెళ్ళలేరు ఆ విషయము గ్రహించ లేని బామ్మలు ఈ రాకపోవుటకు (పేరంటానికి) కారణము చదువుచే వచ్చిన గర్వము అనుకుం టారు

కాని చదువు, సంస్కారము గలవారు కూడా అదేమాట అంటారంటే, (1) వివేచన లేక, (2) ఎవరో అన్నారని గుడ్డిగా అనుకరించుట, (3)చదివినా, వారికంటే ఎక్కువ చదివినవారిపై గల ఈర్ష్య, కారణా లనుకుంటాను

కోపం, ప్రేమ మొదలయిన వానివలె 'గర్వం' ఒక గుణము. ఇది వంశ పారంపర్యంగా కూడా వస్తుంది. ధనం గలవారికి ధనగర్వం, అందము గల వారికి అందగత్తెననే గర్వం ఉంటుంది

కాని "విద్య యొసగు వినయంబు." విద్యవలన సంస్కారము రావాలి వస్తుంది సంస్కారము గల వారు గర్వముగా ప్రవర్తించరు కొందరు అలా చేయవచ్చు. అందుకనే "పుర్రె కొక బుద్ధి" అంటారు చదువుకున్నవా రందరికి గర్వము, లేక చదువుకున్నవారికే గర్వము అనుట సబబుకాదు

లక్ష్మిగారు! గర్వము ఉన్నదీ లేనిదీ మీ మన స్సుకు తెలుసుగా. వారు ఎవరో అంటే, లేని గర్వం రామా రాదు; ఉన్న గర్వం పోనూ పోదు

ఇకపోతే చదువుకున్నవారికి ఆ మచ్చ రావడము మీకు కష్టము కలిగించిందికదూ? పోనీ లోకమే అంత అనుకుంటే సరిపోతుంది

లక్ష్మి, ఎస్ (సిద్దిపేట)

* * *

నిజంగా ఉత్తమమైన చదువు, సంస్కారము ఉన్నవారికి గర్వం ఉండదు కాని చదువుతున్న ప్పుడు తనేదో పెద్దదై పోయినట్లు మిడిసిపాటు పడేవారు కూడా ఉన్నారు ఇటువంటివారు సుమా రుగ ఎక్కువ ఉండటము మూలంగా "చదువు కున్నవారికే గర్వం" అని మన పెద్దలు చెప్పు తున్నారు ఏది ఏమైనా "చదువుకున్నవారికేనా గర్వం?" అంటే అది నేను అంగీకరించలేను

చదువు లేకపోయినా, గర్వం లేకుండా ఎంతో మంది ఉన్నారు అది వారి స్వభావాన్నిబట్టి ఇమిడిన అదృష్టమనటం కంటె వారికి చదువుకున్న [illegible] చెప్పడం బాగుంటుంది చదువుకున్నా, చదువుకోక పోయినా, గర్వం విభిన్న మనస్తత్వాలమీద ఆధార పడి ఉంటుంది. వీరవల్లి సుశీల (వీరవాసరం)

* * *

చదువుకున్నవారికి గర్వం అని ఆడిపోసుకునే వారికి ఈ వ్యాసం ఒక గుణపాఠంలాంటిది నేను పి. యు సి చదువుచున్న రోజులలో నాకు గర్వ మని అందరూ ఆడిపోసుకొనుట స్మృతికి వచ్చు చున్నది. ఈ లోకంలోనివారందరూ చదువుకున్న వారికే గర్వం అని వేలెత్తి చూపుటలో గల అర్థం ఏమిటో బోధపడుటలేదు

కమ్మిలి శాయీదేవి (కైకలూరు)

సవరించుకోవలసిన కొన్ని లోపాలు

నిజ జీవితంలో ఎన్నో చిన్న చిన్న లోపాలూ, పొర బాట్లు జరుగుతూనే ఉంటాయి అటువంటప్పుడు పురుషులు వాటిని సవరించుకోవాలి. అలా కాక, వాటిని మరింత పెద్దవిగా చేసి చూపించి అనవసరంగా స్త్రీలని లేనిపోని వాదనలతో విసు గెత్తించకూడదు. "చిలికి, చిలికి—గాలివాన" కాకూడదు సంసారములో.

అళ్లచెర్వు అన్నపూర్ణా రంగయ్య (గుంతకల్లు)

సభ్యత

అసభ్యంగా మాట్లాడే జబ్బు చదువుకున్నవారికే ఎక్కువగా ఉన్నది. నాకు కంటికి జబ్బుచేసి కళ్ల జోడు పెట్టుకున్నాను నేను వెళుతూంటే ఒక ఆమె 'ఏమండీ, మీకు కనిపించకనా, లేక షోకుకా కళ్లజోడు పెట్టుకున్నారు?" అని అడిగింది

రోడ్డుమీద వెళ్ళుతున్నదాన్ని, (జనం తిరుగు తున్నారన్న భావనన్నా లేకుండా) అడిగింది ఆమెకు ఎంత ఈర్ష్య చూడండి ఆమె అలా అడిగే టప్పటికి నాకు చాలా బాధ వేసింది. 'నాకు షోకేమిటమ్మా, ఆరుగురు పిల్లల తల్లిని, చిన్న దాన్నన్నా అవుతే మీ యిష్టం వచ్చినట్లు అనుకో వచ్చు!' అని అన్నాను.

ఆమెకు, నాకు పెద్ద పరిచయమేమీ లేదు. ఎప్పుడో అద్దెకు ఉన్న ఇంటికి ప్రక్కఇంట్లో ఉన్నారు. అప్పుడైనా సభ్యతగా మాటాడేది కాదు. మర్యాద యిచ్చి, మర్యాద పొందుట మన భారతజాతికి పెట్టింది పేరు కాని అసభ్యంగా సంచరించేవాళ్ళు స్త్రీలలోను, పురుషులలోను ఉన్నారు నిజానికి చదువుకోనివాళ్ళు ఏమి మాట్లా డితే ఏమి తప్పౌనని జాగ్రత్తగా మాటాడుతారు. అంతగా అసభ్యంగా మాట్లాడినా—చదువుకోనివాళ్లు వాళ్లకు తెలియదు అని సర్దుకొనవచ్చు చదువు సంస్కారాన్ని తెచ్చుటకు బదులు (కొందరికి) గర్వాన్ని ఎక్కువ చేస్తున్నది

కె మీనాక్షిదేవి (ముప్పాళ్ళ)

* * *

నిజంగా వనితాలోకం వ్యాసాలలో మాటికి మూరు పాళ్లు మగవారిని అయినదానికి, కానిదానికి కూడ విమర్శించి వ్రాయడం, "ఆ వ్యాసం చాల బాగుంది. మగవారు చదివి బుద్ధి తెచ్చుకోవాలి" అని కొందరు సోదరీమణులు విమర్శలు చేయడం పరిపాటి అయింది. అందుచే ఆ వనితాలోకం శీర్షిక ఆశించిన ఆశయాల్ని, ఫలితాల్ని కోల్పోతుందని నా అభి ప్రాయము. [illegible]

భార్యలు బానిసలా?

సికిందరాబాద్‌నుంచి శ్రీమతి పి రత్నమాలగారు "భార్య భర్తను డబ్బిచ్చి కొంటోంది, కనుక భర్త బానిస" అని వ్రాశారు స్త్రీ, తనను పురుషుడు యావజ్జీవితం పోషించి, తన బాధ్యత యావత్తు భరిస్తున్నందుకుగాను అతనికి ఆర్థికంగా సహాయం చేసినట్లవుతుందే గాని, పురుషుణ్ణి కొనడం కాదు అట్లాగైతే ఆమె ఇచ్చిన డబ్బుతో 2, 3 సం పోషించి, తరువాత 'నీ దారి నీవు చూసుకో'మని వదిలేస్తున్నారా భర్తలు ? భార్యాభర్తలు సుఖంగా జీవిత—రథం నడిపేందుకు డబ్బు కూడ ముఖ్యమే కదా! అందులో భార్య భరిస్తున్నది చాల తక్కువనే చెప్పాలి డబ్బిచ్చి కొన్నామన్న అహం భార్యలలో కలగనే కూడదు

శ్రీమతి పి రమణ (హైదరాబాద్)

* * *

వంశ మర్యాదలను పాటించక, సంఘ సంస్కర్తలమని చెప్పుకునే విద్యాధికులే తమ భార్యలను, వారి వంశములను తూలనాడుచు, తరచుగా విమర్శలు చేస్తూఉండే పురుషులు ఎందరో మనకు కనపడుచుందురు భారతీయ సాంప్రదాయములో, తమ సంసారమే తమకు స్వర్గముగా భావించు వనితలు సైతము "నరకము" వారి ప్రవర్తనలవలన కలించుటలో తప్పేమియు లేదని నా భావము వారిని సంస్కరించుటకే ఆ వ్యాసము ఉద్దేశింపబడినది


తల్లపల్లి సీతాదేవి (విజయవాడ)

బంధువులూ - బంధాలూ

బంధుత్వము గొప్పదో, ఆత్మీయతతో కూడిన స్నేహము గొప్పదో సరిగా వ్రాయలేదు నిజంగా స్నేహమే గొప్పది, బంధుత్వముకన్నా ఉన్నప్పుడే బంధువులు అందుకనే "బాగుండి బంధువుని ఇంటికి, చెడి స్నేహితుని ఇంటికి వెళ్ళాలి" అంటారు

కుమారి కె మణి (ఏలూరు) ★




పండుగ రోజులవలె మీ యింటిని నిత్యమూ కలకలలాడేలా చేసుకోండి!
Kleertone 'క్లియర్‌టోన్' తయారులను అమర్చుకోండి!
మీ నిత్య జీవితమునకు పండుగ వరదాను తెచ్చుకోండి! క్లియర్ టోన్ యింట్లో వాడుకొనే తయారులతో సౌఖ్యముగా ఉండండి మరియు మీ యింటికి అందము మరియు శుభ్రత కలిగేలా చేసుకోండి. క్లియర్ టోన్ తయారులను ప్రతి నిత్యమూ ఉపయోగించుకొనవచ్చును వాటితో మీకు కాలములో, శ్రమలో మరియు డబ్బులో పొదుపు చేకూరుతుంది
క్లియర్ టోన్ వస్తువులు మీ ఆప్తులకు బహుమానముగా యిచ్చుటకు లేక మీరే వాడుకొనుటకు ఎంతో బాగుంటాయి వాటిని మీరు పండుగ రోజుల్లో లేక ఎప్పుడైనా కొనుక్కోవచ్చును క్లియర్ టోన్ బహుమానమును నేడే కొనండి!
Kleertone
క్లియర్ టోన్ కుకింగ్ రేంజ్
క్లియర్ టోన్ ట్విన్ హాట్ ప్లేట్
క్లియర్ టోన్ హాట్ ఫుడ్ క్యాబినెట్
క్లియర్ టోన్ వాటర్ బాయిలర్
క్లియర్ టోన్ ఎలక్ట్రిక్ గడియారము
క్లియర్ టోన్ ఇంపీరియల్ ఇస్త్రీ పెట్టె
క్లియర్ టోన్ ఎలెక్ట్రిక్ కెటిల్
క్లియర్ టోన్ ఇంపీరియల్ టోస్టర్
క్లియర్ టోన్ థెర్మల్ జార్
క్లియర్ టోన్ ఫోల్డింగ్ కుర్చీ మరియు టేబిల్
క్లియర్ టోన్ వాటర్ హీటర్
క్లియర్ టోన్ ల్యాంప్స్, ఫ్లోరెసెంట్ ట్యూబ్స్ & ఫిక్చర్స్
మీ దగ్గరలోనున్న క్లియర్ టోన్ లేక నేషనల్-ఎక్కో రేడియో డీలరునుండి ఎక్కువ వివరములను తెలుసుకోండి.
GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ
పాట్నా . బెంగుళూరు . సికిందరాబాదు
RWT-GRA 4227 (A)

మనమూ - మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

జఠరాశయము: దీర్ఘవ్రణము

జఠరాశయంలో, ఒకమాటు వ్రణం ఏర్పడిన తరవాత అది త్వరగా మానిపోవచ్చు లేదా దీర్ఘావస్థను పొందవచ్చును ఈ తీవ్రదశ, దీర్ఘదశ అన్నమాటలు వ్యాధి ఎంత త్వరగా ఏర్పడుతున్నది, ఎంత త్వరగా నివారింపబడుతున్నది అనే విషయాలమీదనే ఆధారపడవు వ్యాధి ధాతువులలో కలిగించే మార్పులమీద, ఈ విచక్షణ చాలవరకు ఆధారపడి ఉంటుంది

జఠరాశయంలో ఏర్పడే దీర్ఘవ్రణము ఏర్పడటానికి చాలా కాలం తీసుకోవచ్చును అది కొంతకాలం ఏ బాధా కలిగించకుండానూ ఉండవచ్చును జీర్ణకోశంలో ఉండే కండరములన్నీ అనిచ్ఛాధీన కండరములు వాటిలో ఉండే 'నరాగ్రములు' (Nerve Endings) అవి ఏదో కారణంచేత సాగదీయబడినప్పుడు కాని, బాధానుభూతిని కలిగించవు.

జఠరాశయంలో దీర్ఘవ్రణంవల్ల మొదటివారుగా కలిగే బాధ, పొట్ట పిక్కటిల్లేవరకు తిన్నప్పుడో, జీర్ణంకాని పదార్థములు ఎక్కువగా తీసుకున్నప్పుడో ఏర్పడుతుంది ఈ బాధ ఆహారం తీసుకున్న తరవాత ఎంతసేపటికి ఏర్పడుతుంది అన్నది ఆ 'అల్సరు' 'జఠరాశయంలో ఏ భాగంలో ఏర్పడింది' అనే విషయమ్మీద ఆధారపడి ఉంటుంది జఠరాశయం J ఆకారం కలది అందులో ఈసాఫెగస్ వైపున ఉన్న భాగమునకు 'ఫండస్' (Fundus) అనీ, డువోడినంతో కలిసి ఉండే భాగమునకు పైలోరస్ (Pylorus) అనీ పేర్లు ఈ భాగంలో ఉండే గ్రంధుల నిర్మితి, అవి స్యందించే రసముల రసాయనిక స్వభావాదులూ, అక్కడ ఆహారంపొందే మార్పులూ వేరుగా ఉంటవని ఇదివరకే తెలుసుకున్నాము

జఠరాశయంలో అల్సరు ఏర్పడినప్పుడు కలిగే బాధ మంటతో కూడుకున్న బాధ 'కడుపులో మంట' అని సాధారణంగా రోగులు ఈ బాధను వర్ణిస్తారు ఈ బాధ భరించదగినదిగానూ ఉండవచ్చును లేక దుర్భరమైనదిగానూ ఉండవచ్చును జఠరాశయం శరీర మధ్యరేఖకు అటువైపునా, ఇటువైపునా కూడా వ్యాపించి ఉంటుంది సాధారణంగా జఠరాశయంలో ఏర్పడే దీర్ఘ వ్రణం ఒకటిగానే ఎడమవైపున ఏర్పడుతూ ఉంటుంది అప్పుడు ఆ వ్రణంవల్ల కలిగే బాధ, ఆ ప్రదేశంలోనే ఉండక, వీపులోకీ, పైన రొమ్ములోకీ పొడుస్తుంది. అప్పుడా బాధ హృదయ సంబంధమైన శూలయేమోననే అనుమానం కలిగించవచ్చును కూడా మసాలా వస్తువులు, జీర్ణంకాని వస్తువులు తీసుకున్నప్పుడు అల్సరువల్ల తినగానే బాధ కలుగుతుంది అటువంటి ఆహారం మానేసి, పాలవంటి వస్తువులు ఆహారంగా తీసుకుంటే సాధారణంగా ఈ బాధ రావడం ఆగిపోతుంది ఫండస్‌లో అల్సరు హృదయానికి ఎంత దగ్గరగా ఉంటే, బాధ ఆహారానంతరం అంత వెంటనే ఏర్పడుతుంది. అల్సరు పైలోరస్‌లో ఏర్పడ్డప్పుడు భోజనానంతరం రెండు మూడు గంటల తరవాత ఏర్పడుతుంది. డువోడినంలో అల్సరు ఏర్పడినా, ఇలాగే బాధ భోజనానంతరం రెండు మూడు గంటల తరవాత ఏర్పడుతుంది అప్పుడు అల్సరు జఠరాశయంలో ఏర్పడిందో, డువోడినంలో ఏర్పడిందో నిర్ణయించడం కష్టం ఫండస్‌కీ, పైలోరస్‌కీ మధ్యలో కూడా అల్సర్లు ఏర్పడవచ్చు అప్పుడు అవి కలిగించే బాధా కాలమూ, ఆ బాధ ప్రసరించే విధమూ వేరు వేరుగా ఉంటుంది.

ఈ విధంగా ఆహారానంతరం ఏర్పడిన బాధ ఒక గంట సేపటిలో ఏ చికిత్స చేయకుండానే తగ్గిపోతుంది తిన్న ఆహారం వాంతి అయిపోతే వెంటనే తగ్గిపోతుంది నొప్పి ఉన్నప్పుడు మరికొంత ఆహారం తీసుకుంటే నొప్పి తగ్గదు తగ్గినా చాలా కొద్దిగా తగ్గుతుంది కడుపునొప్పితో బాధపడే రోగులు, ఆహారానికీ, ఆ బాధకూ ఉండే సంబంధాన్ని శ్రద్ధగా పరిశీలించి, వైద్యుడికి తెలియజేయడం అవసరం అలాగే ఆ బాధ వెన్నులోకి పొడుస్తున్నదో, గూడలోకి పొడుస్తున్నదో, భుజంలోకి పొడుస్తున్నదో, కుడివైపున ఎక్కువగా ఉన్నదో, ఎడమవైపున ఎక్కువగా ఉన్నదో, మధ్యప్రదేశంలో ఉన్నదో జాగ్రత్తగా పరిశీలించి వైద్యుడికి తెలియజేస్తే చికిత్స నిర్ణయించడంలోనూ, అల్సరు ఉండే చోటును ఊహించడంలోనూ చాలా సహకరిస్తుంది కొందరికి వెల్లకిలా పడుకున్నప్పుడో, బోర్లగిలి పడుకున్నప్పుడో, పొట్టమీద వేడినీళ్ల సంచీ పెట్టుకున్నప్పుడో, కాపడం పెట్టినప్పుడో బాధ ఉపశమిస్తూ ఉంటుంది ఎప్పుడు ఉపశమించుతుందో గమనించడం అవసరం.

ఉదరం పైపైన రెండు ప్రక్కటెముకలు, ఆర్చిలాగా ఉంటవి కదా. వాటికి పైనా, ఆ ఆర్చికి మధ్య ఉండే ప్రదేశము "జఠరోపరి ప్రదేశము" (Epigastric region). జఠరాశయంలో అల్సరు ఉన్న ప్రదేశమునుబట్టి ప్రతి రోగిలోనూ, జఠరోపరిభాగంలో ఏదో ఒక చోట ముట్టుకున్నా, నొక్కినా, బాధ కలిగించే ప్రదేశం ఉంటుంది జఠరోపరి ప్రదేశంలో రెండు గుండ్రని స్తంభములవంటి నిర్మితులు కనుపిస్తవి వాటిని 'రెక్టస్' కండరములు అంటారు ఉదరకుడ్యంలో (Abdominal wall) కొవ్వు అధికంగా లేని ఆరోగ్యవంతులలో, ఈ రెండు కండరములు పడుకుని ఉన్నప్పుడు, ఉదరం ముందువైపున, ఇతర ప్రదేశములలోకంటె కొంత కఠినంగా ఉంటవి స్పర్శనవల్లగాని, ఒత్తిడివల్లగాని, బాధ ఉండదు జఠరాశయంలో అల్సరు ఏర్పడి, దానివల్ల బాధపడుతున్న కాలంలో ఈ రెక్టస్ కండరముల పై భాగములు రాయిలాగా బిగుసుకుపోయి, ఒత్తినప్పుడు బాధ కలుగుతుంది ఉదరంలో ఏర్పడే ఏ ఇతర వ్యాధులలోనూ ఈ లక్షణం కనుపించదు ఈ లక్షణం జఠరాశయ వ్రణానికి విశిష్టమైన లక్షణమనే చెప్పవచ్చును.

ఆహారానంతరం బాధ అధికమై కొద్దీ త్వరగా వాంతి ఏర్పడుతూ ఉంటుంది ఆ వాంతి పుల్లగా, కొంత జీర్ణమయిన ఆహార పదార్థములతో కలిసి, కొద్ది పరిమాణంలో వాంతి అవుతుంది కాని, చికిత్స ఆరంభించి, ఆహారంలో తగిన మార్పులు చేసిన తరవాత ఈ విధమయిన వాంతి ఆగిపోతుంది బాధ మరీ దుర్భరంగా ఉన్నప్పుడు రోగులే బలవంతంగా వాంతి తెప్పించుకొంటారు.

జఠరాశయంలో అల్సరువల్ల వాంతి అయినప్పుడల్లా, వాంతిఅయిన పదార్థంలో రక్తపు జీరలో, రక్తమో తరుచు కనిపిస్తూ ఉంటుంది కాఫీ పొడరు రంగుగల విరేచనములూ అవుతూ ఉంటవి కొందరిలో రక్తమే వాంతికావడంకద్దు అల్సరున్న స్థానమూ, లోతూ, అందువల్ల అంతరాయం పొందిన రక్తనాళముల సైజూ, స్థితీ—వీటినిబట్టి వాంతిలోఉండే రక్త పరిమాణమూ, వర్ణమూ మారుతూ ఉంటుంది. పెద్ద రక్తనాళశాఖ తెరుచుకున్నప్పుడు అల్పకాలంలోనే మరణం సంభవించేటంతగా రక్త వాంతి ఏర్పడవచ్చును కూడా అప్పుడు రక్తం కాఫీరంగులో ఉండదు చేయి తెగినప్పుడు వచ్చే రక్తంలాగా ఎర్రని రక్తం వాంతి అవుతుంది కాని, విరేచనంలో రక్తం మాత్రం కాఫీపొడరు రంగులో ఉంటుంది. మరీ ఎక్కువ రక్తం ప్రేగుల్లోకి పోతే విరేచనం తారు రంగులో ఉంటుంది అయితే ఈ పరిస్థితి జఠరాశయ వ్రణములవల్ల అంత తరుచుగా ఏర్పడదు. డువోడినంలో అల్సరు ఏర్పడ్డప్పుడు ఈ పరిస్థితి తరుచు ఏర్పడుతూ ఉంటుంది అల్సరు ఆరంభించిన కొంతకాలందాకా, ఆకలి బాగానే ఉంటుంది. నాలికమీద కోటింగ్ ఏమీ ఉండదు కాని బాధ ఆరంభించిన తరవాత, ఆహారం తీసుకుంటే బాధ కలుగుతుందనే భీతివల్ల ఆహారం తీసుకోడం తగ్గిపోతుంది. భీతివల్లనే ఆకలి తగ్గిపోతుంది. ఇందువల్ల రోగి శుష్కించిపోవడం, ఆహార లోపములవల్ల ఏర్పడే ఇతర లక్షణములు ఏర్పడతవి ఆ విషయం తరవాత వివరిస్తాను

అయితే అల్సరు స్థానాన్నిబట్టి భోజనం చేయడం బాధను నివారిస్తుంది అప్పుడు రోగులే బాగా తింటూ ఉంటారు అల్సరంటూ ఏర్పడ్డవారిలో మలబద్ధకం సాధారణ లక్షణంగా ఉంటుంది

ఏ పని అయినా చేసినప్పుడు "బాధ కలుగుతుంది" అనే భావన ఏర్పడిన తరవాత, ఆ పని చేయడానికి సంకల్పించగానే ఆ పనికి సంబంధించిన అంగములలో ఉండే కండరములు దుస్సంకోచమును (Spasm) పొందుతవి ఈ విషయం బాగా అర్థం చేసుకోతగ్గ విషయం ఈ పరిస్థితి అనిచ్ఛాధీన కండరములతో నిర్మించబడిన ప్రతి అంగంలోనూ సాధారణంగా జరుగుతుంది పైలోరస్‌లో గాని, డువోడినంలో గాని అల్సరు ఉన్నప్పుడు జఠరాశయంలోనుంచి

37–పేజీ చూడండి

వదంతులను వినకండి
వదంతులను ప్రచారం చేయకండి


దేశరక్షణకి
శాయశక్తులా
తోడ్పడాలి—
మన కాలేజీ
కానుకకి గ్రాంట్
ఐన 400 రూ॥లు
ఇలాచేద్దాం ఎలాగుంది ?

సెంటర్లో సిటీబస్ ఆగింది. అందు లోంచి ఓ ఫ్రెష్ గుండు వాలా దిగాడు! "కాలేజీకి దారేటు సార్?" అని ప్రశ్నించా డెవరో్న. ఎవరూ అతణ్ణి పట్టించు లేదు. ఇంకె వరినో అడిగాడు—ఆయనా ఎవరి తోనో 'బిజీ'గా మాట్లాడుతున్నా డల్లే ఉంది—ఇతను వేసిన ప్రశ్నా్న విన లేదు.

ఐదడుగుల యెత్తుంటాడేమో ఆ గుండు [illegible] మహా ఉంటే. [illegible] ఉన్నాడు. [illegible] ఉన్నాడు. అతడి [illegible] ప్రీయూనివర్సిటీ [illegible] వచ్చినట్లు న్నాడు, [illegible] వెళ్తున్నామంటే [illegible] రావచ్చు [illegible] మందుకే. 'థాంక్స్' అన్నాడు [illegible]

[illegible]

"మీరు [illegible] ?" [illegible] ప్రసాద్.

"[illegible] చ్చాడిచ్చాడు [illegible]

డైరెక్ట్‌గా 'అన్‌ఫిట్' కార్డు గానీ, '[illegible]' అని కార్డుగానీ పంపుతారు మరి మీకే కార్డు వచ్చింది?"

ఉలిక్కి పడ్డాడు గుండు! ఏం చెప్పాలో తోచ లేదు— ఏమీ మాట్లాడకుండా నడుస్తున్నాడు 'రిజర్వ్‌డ్' వైపు గాబోలనుకొని [illegible] ప్రసాద్. అతని కటువంటి [illegible] అయిష్టం!... అసహ్యంకూడా!


కాలేజీ రాగానే 'థాంక్స్' అనేసి [illegible] 'గుండు'.

మర్నాడు మన వరు — మేష్టారింకా రాలేదు ప్రసాద్‌వాళ్ల క్లాసుకు [illegible] పియుస్సీ క్లాసు.

[illegible] గౌరవపూర్వకంగా [illegible] [illegible] అభ్యాయులు భయంచేత వెయిటింగ్‌రూములో [illegible] ప్రసాద్ గారు [illegible] [illegible] అప్పట్ను ప్రసాద్ గారి [illegible] 'గుండు' [illegible] పరిచయంచెయ్యగానే [illegible] 'గుండు'గారి నామధేయం [illegible] ఎమ్. ఎ, కొత్తగా వచ్చిన [illegible]

—30వ పేజీ చూడండి





సారథి స్టూడియోస్ 'ఆత్మబంధువు' చిత్రంలో రంగారావు

చిత్రసమీక్ష :

హృదయాలను కదిలించే కథగా సాగిన చిత్రం 'ఆత్మబంధువు'

నిర్మాణం: సారథీ స్టూడియోస్; దర్శకత్వం: రామకృష్ణ. సంగీతం: మహదేవన్. కథ: 'జోగ్—బిజోగ్' అనే ప్రఖ్యాత బెంగాలీ సినిమా. మాటలు: సముద్రాల (జూనియర్) పాటలు: శ్రీశ్రీ, కొసరాజు, నారాయణరెడ్డి, సముద్రాల (సి) నటీనటులు: కన్నాంబ, రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, సూర్యకాంతం, బాలసరస్వతి, మీనాకుమారి, వల్లం నరసింహారావు, శారద, పద్మనాభం, ఇ. నాగేశ్వరరావు, మోహన, హరనాథ్, రాజబాబు, మొదలగువారు.

'ప్రేమ' అంటే ఒక పెళ్ళికాని అబ్బాయి, అమ్మాయిల రహస్యంగా ఆడే వలపు ఆటా అనే విపరీతార్థం ఒకటి లేకపోలేదు. ఐతే స్వామిభక్తి, పెంచిన ప్రేమా, విశ్వాసం ఇలాంటివి వ్యక్తుల మధ్య పెనవేసే విడరాని బంధాలుగా ఉంటాయి. మొట్టమొదట 'ప్రేమ'ను కాదనే పరిసరాలూ ప్రవృత్తులూ ఈ 'పవిత్రమైన' 'ప్రేమ'ను కూడా సహించవు. ఆత్మ బంధువు కథలో ఒక రావు బహద్దూర్ అతని కుటుంబం, అతని ఇంట పెరిగిన రంగడూ ఉంటారు. ఈ రంగన్నకు నాలుగు దిక్కులూ తెలియవు. ఐదు బళ్ళా రావు. అతనికి రెండే దిక్కులు. దైవాలు కూడా రెండే. అవే అనాథ పెంచి పెద్దచేసిన అత్తయ్యా మామయ్యా. ఈ త్రయం.

ఎన్నో పెనవేసుకుపోయిన (రామారావు, రంగారావు, కన్నాంబ) ఆత్మబంధుత్వాన్ని, దాని పరిణామాలను మనస్ఫూర్తిగాను చిత్రించే ప్రయత్నంలో నిర్మాతలు ఒక్క "డబ్బు"ను మాత్రమే మూలకారణంగా ప్రవేశపెట్టారు. డబ్బున్నంతో అనేక సమస్యలను ఇంకుమించిన అన్ని సమస్యలను సాఫీ చేస్తుందిగాని, అది లేకపోవడమే కొడుకులను, కోడళ్ళను ఇతర కుటుంబం అంతటిని కేవలం కటికవాళ్ళగా చేస్తుం దనడం విశ్వాస్సి కొంచెం సాగదీసి, చెప్పడమే అవుతుంది. రంగన్న ఎక్కణ్ణుంచో వచ్చి, రావ్ బహద్దూర్ దంపతుల మనస్సులో, ఇంట్లో పూర్తిచోటు చేసుకోడం, తరువాత రక్తసంబంధీకుల ఎదలో తుఫాను కన్నులలో కిట్టనితనం, అప్పోతుందనే భయం తమ తల్లిదండ్రులు తమవారు కాకపోతున్నారే అనే ఈర్ష్య ఇత్యాది కలిగించటం సహజం. అయితే చిత్రంలో ముఖ్యంగా ఇంటర్‌వెల్ తర్వాత మనోధనం 'లేకపోవడం' అది సృష్టించిన 'మెలోడ్రామా' ఈ రెండూ మాత్రం చూస్తాము. హృదయాలను కదిలించే సన్నివేశాలతో అనేకానేక పాత్రల రకరకాల మనస్తత్వాలతో ఇంటర్‌వెల్ దాకా చకచకా సాగిపోయిన ఈ కథ అటుతర్వాత చాలా మలుపులు తిరుగుతుంది. రావు బహద్దూర్‌కు తన డబ్బు, తన కుటుంబం, పరువూ ఇవేమీ ఆత్మబంధువులు కావని, "రంగ" లోకజ్ఞుడని తెలుస్తుంది. విశ్వాసం, నిర్మలమైన భక్తి ప్రేమలు ఎంత ఉదాత్తమైనవో చూపించే అనేక సన్నివేశాలున్నా, కొన్ని కొన్ని సంఘటనలు ఉదాహరణకి తండ్రి మరణానంతరం తల్లి పంచాన పడిన దశలో స్వంతం కొడుకుల ప్రవర్తన—ప్రేమ అనే అప్రయోజకత్వంతో (హాస్యంగా పెళ్ళాం పోషణలో వంట వండటానికి) దూరంగా వెళ్ళిన కొడుకుతో సహా ఒక్క పెళ్ళిగాని కూతురుతప్ప—నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించడం కొంచెం ఆశ్చర్యం కలిగిస్తుంది.

కొన్నిచోట్ల ప్రేక్షకుల కంట తడి మరీ ఎక్కువై కన్నీరు ఒలికిస్తుంది. ఐతే ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలనాటని నిభాయించిన పాత్రధారుల సమర్థతా ప్రేక్షకులను ఇందులోని లోపాలను గమనించనీయవు.

"అదీ ఖరక్టై" (రంగారావు రావు బహద్దూర్‌లా అన్నట్లు) అనిపిస్తాయి. ప్రధాన పాత్రలలో రామారావు, రంగారావు, కన్నాంబల నటన ప్రేక్షకులకు మరపురానిదిగా ఉంటుంది. రేలంగి, గిరిజా, బాల సరస్వతి మొదలైన వారంతా పాత్ర నెరిగి నటన ప్రదర్శించారు. సావిత్రి చూపిన పరిణతి చెందిన నటనా, పద్మనాభం బాధ్యత నెరిగి హాస్యం సరళంగా చేసిన తీరూ కూడ ప్రేక్షకులకు చాలా ఇష్టమవుతాయి. మాటలు సాఫీగా, పాటలు చిత్రవేగానికి అడ్డం రాకుండా సాగిపోతాయి. పాటల సాహిత్యం (పరిమళ మున్నట్లు లోటంతా వ్యాపించటం, కంటిపాపే అమ్మా అని పిల్వడం")తో చాలా మంచి "పిడా"లున్న సందర్భాలనేకం ఉన్నాయి. చదువులేనివాడైనా ఒక్క ఆత్మ బంధువు చాలు, చదువుకున్న, మేధావులైన కొడుకులు (ఇల్లు పంచుకుందికి తప్ప) వేరేపనికి రారనే ఈ చిత్రం బాగా జనాదరణ పొందుతుంది.

—సి. కృష్ణానంద్. ★



అదే చిత్రంలో ఒక సన్నివేశం

సరాగమాల

రెండు వారాల క్రిందట సరాగమాలలోనే చెప్పు కున్నాను. సి. రామచంద్ర సంగీతాన్ని అనుకరించ బోవడం దుస్సాహసం అని. ఈ పెద్ద పని మరొకరు చేశారు. "మదన కామరాజు"లో రాజన్—నాగేంద్ర. "స్త్రీ" చిత్రంలో "నిర్దయ్ ప్రీతమ్" ఎంత అందమైన పాట? ఆ మాటలు, "ప్రణయ జగాలే హృదయ మరాలే" ఎంత హాయిగా ఉంటాయి! దానిని తీసుకొని వీరు దర్శక సహాయంతో తెలుగులో కాపీ చేయటమెందుకు, శ్రోతల ప్రాణాలు తీయ టానికి కాకపోతే?

ఈ అపభ్రంశపు పనినే మరొకసారి "పెళ్ళి మీద పెళ్ళి"లో చేశారు. "ఇజాజా" లోని విలువైన విషాదగీతం "ఏ చాంద్ ప్యార్ మేరా" తీసుకొని "ఓ మనసా కుములవలదే"గా దింపివేశారు. ఎప్పుడూ చక్కని మాటలు వ్రాసే జి. కె. మూర్తి ("విరు నవ్వుల నవ వాసంతం వెదజల్లను నవనీతం") ఆ అనాచారపు పనికి తగినట్లు వికారమైన మాటలు "కుమిలి కృశించవలదే, కృశించి నశించవలదే, నశించి..." అని వ్రాశారు. ఆ పాటను వినలేక శ్రోతలు చాలా యాతన పడ్డారు.

రాజన్—నాగేంద్ర మునుపటి చిత్రాలలో మంచి శాస్త్రీయ సంగీతము ("కనకదుర్గ పూజా మహిమ" లో "జీవనమే పావనం", "నాగార్జున" లో ("అభయమిదే")), మంచి లలిత సంగీతమూ ("మానే తుంబిద హెణ్ణు" కన్నడ చిత్రంలో "చందమామ", "వద్దంటే పెళ్ళి" లో "లోకమంత మారిపోవ") వినిపించారు. కాని, వారు సంగీతమందించిన ఏ చిత్రమూ పెద్దపెట్టున పేరందుకొనందున ప్రజలకు వారిపై మంచి అభిప్రాయం ఏర్పడలేదు. ఒకవేళ ఎవరికైనా ఏమాత్రం కలిగినా, అది "ఖైదీ కన్నయ్య" తో బాటు ఉడిగిపోయి ఉంటుంది. నిర్మాతే చెప్పి నట్లు ఘంటసాలే హిందీ వరసలు వినిపించగా మేమేం అని సరిపెట్టుకో ప్రయత్నిస్తారేమో! అది పులిని జూచి నక్క వాతపెట్టుకున్న చాటవుతుంది. ఘంట సాల ప్రజ్ఞా విశేషాలు "చిరంజీవులు" మొదలగు చిత్రాలవలన ప్రజలకు బాగా తెలుసు. కొన్ని సినిమా లలో నిర్మాతల ఒత్తిడిపై అన్నీ హిందీ వరసలే వారు వినిపించినా, వారి గౌరవానికి, ప్రజలకు వారిపై ఉన్న అభిమానానికి భంగం వాటిల్లదు. కాని సరికి సరియని నిన్న మొన్న వచ్చి నూర్రోజులాడిన చిత్రం ఒక్కటేలేని అర్భకులు టూత్‌పేస్టు ట్యూన్ సంగీతం వినిపిస్తే, వాళ్ళకి పేరెందుకు వస్తుంది, ఎందుకు రావాలి?

చివరి మాట: రాజన్నాగేంద్రులు నిర్మాతల అర్ధ రాగాన్ని పూర్వాగ వరాలుగ భావించి తలలూపుతూ ఇక తీయబోయే కన్నడ, తెలుగు చిత్రంలో కూడా హిందీ వరసలే వినిపిస్తే విశాల కర్ణాటాంధ్ర వనిలో వారిని సంగీత దర్శకులుగా పరిగణించే పొర పాటు మరెవ్వరూ గూడ చేయరు. ఇది వారు గమనిస్తే వారికే క్షేమం!

మదనకామరాజు కథ జి. క. 35326.


సుశీల, శ్రీనివాసులు పాడిన యుగళగీతం "తెలిసిపోదామా" వింటుంటే మనస్సు వికలమై పోతుంది. అది వినేవారి లోపం కాదు. "ఆనందల



శ్రీ మొనలికంటి తిరుమలరావు కుమారుని వివాహసందర్భంలో తీసిన ఫోటో. శ్రీ రామకృష్ణ, శ్రీమతి హేమలతో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ.



ఆర్. ఆర్. చిత్రంలో బి. సరోజాదేవి



రాజవివారి కొండటి చిత్రంలో జగయ్య, కృష్ణకుమారి.



"ఆత్మశాంతి"లో ఎం. ఎస్. రాజేశ్వరి, కె. గోపాలరావు.

సరాగమాల

అవధులు దాటినప్పుడు, భావావేశంతో హృదయుతి పొంగి పొరలినప్పుడు ఏకాంతంలో తన్మయత్వం తప్పనిసరి. ఈ తన్మయత్వానికి రెండు ముఖ్య కారణాలు: సుశీల, శ్రీనివాసుల గళ మధురిమ. కృష్ణమూర్తి కవనాన్నితం, మరొక కారణం రాజన్నాగేంద్రుల అమర్చిన వరుస. నిజం చెప్పాలంటే వైతరణిలో పన్నీటి మడుగులా, అగ్ని వర్షంతో పట్టిన గొడుగులా ఆ చిత్రంలో హాయనిపించిన పాటా, సన్నివేశం రెండు ఒక్కటే. అటువంటి చిత్రంలో కూడా ఈ పాట ఎందుకు హాయనిపించాలి అన్న ప్రశ్నకు సమాధానం మరో నాలుగు ప్రశ్నలు: "చంద్రుని చూసి కలువ, సూర్యుని చూసి కమలం ఎందుకు విడాలి? పుష్పం చూసి తుమ్మెద, మేఘం చూసి నెమలి ఎందుకు ఆడాలి? వసంతం రాగానే కోకిల, వయసు రాగానే హృదయం ఎందుకు పాడాలి?" అందుకే.

రెండవప్రక్క నున్న పాట శబ్దగ్రాహకులు మోహనసుందరం నేర్పుకు చక్కని ఉదాహరణ. నిర్మాతలు, సంగీతదర్శకుల అనుకరణకు కూడా చక్కని ఉదాహరణే!

శ్రీ పి. ఎ. కె. రంగారావు

"ఆత్మశాంతి"

స్థానిక సౌందర్యమహల్‌లో 9—12—62 న వేసిన వెంకటేశ్వరా యూనిట్ నాటకబృందం వారి ద్వితీయ నాటకం 'ఆత్మశాంతి' పలువురు ప్రేక్షకులను, పెద్దలనూ బాగా ఆకర్షించింది. యువ రచయిత శ్రీ సి. డి. యస్. రామయ్య రాసిన ఈ నాటకంలో లోకంలో తారసపడేవి, పడనివి కొన్ని విచిత్ర పాత్రల సమ్మేళనమయ్యున్నది. దీని దర్శకత్వం శ్రీ చిట్టిబాబు చేయగా, పాటల బాణీలు శ్రీ జయచంద్ర (సుబ్బులు) కూర్చారు. నాటకంలో ఒక డజను పాత్రలున్నా, అనేక సన్నివేశాలున్నా, ఈ బృందం (మూడు స్త్రీ పాత్రలు) చక్కని టీమువర్కు చూపారు. నటులలో విలన్‌పాత్రధారి యువనటుడు (రామదాసుగా) కె. గోపాలరావు ప్రేక్షకుల ప్రశంస పొందగల నటన చూపారు. లలిత, రాజేశ్వరి, సురేఖలు తమ తమ పాత్రలు బాగా పోషించారు. తక్కిన నటుల్లో కృష్ణమూర్తి, పోలీసు కన్నయ్యగా ఆనందరావు, శేఖర్‌గా జయచంద్ర బాగా నటించారు. స్వల్పమైన లోపాలను సవరించుకుంటే ఈ బృందం సుదీర్ఘమైన నాటకాలను సైతం నేర్పుగా ఆడగలరు. —'రాజరాజ' ★



వాసవి ప్రొడక్షన్స్ మొదటి చిత్రంలో వ్యక్తి

తెనుగు సినిమాలోకంలో-2

'మంచి' కథలు అంటే అసలు ఒక అర్థముందా?

పి. కృష్ణానంద్.

ఆ[illegible]గారు ఎప్పుడూ రాక్షసత్వం కోడుతే, ఆవిధంగా సినిమాలో పౌరాణికమైన లక్షణాలుంటాయి. అడబడుచు ఎప్పుడూ 'కుట్ర'లా ఆవిధంగా ఇది చారిత్రకం—హీరో ఎప్పుడూ దొంగప్రేమా ఆవిధంగా ఇది జానపదం—హీరోయిన్ ఎప్పుడూ పవిత్ర ప్రేమా—ఆవిధంగా ఇది సాంఘికం. ఇన్ని రకాలుగా ఒకే సినిమాలో ఇన్ని 'ఇజాలు' కలిపి 'చాచా'గా తీస్తే, "ఇది కొత్తగా పాత కథలా ఉందని అంటారు 'క్రిటిక్'లు. బహుశా వీళ్ళకు 'కథ' అంటే కొన్ని దురభిప్రాయా లుండేటిరాలి. లేకపోతే లక్షలు లక్షలు పోసి తీస్తారుకదా సినిమాలు; వేలాది జనం ఎనుకలు నుప్పుం చేసుకు చూస్తారుకదా వాటిని— అలాంటి సినిమాలకు 'కథ' లేదని, 'పాతకథ' అని తెనుగు భాషలో తీసిన అరవ, మళయాళ, పంజాబీ, బెంగాలీ, హాలీవుడ్ కథలని, అడవి, ఇదని లిడతారా?

వాస్తవికతా?

ఐతే మన 'హీరో' ఎప్పుడూ ఒకే వేషం, ఒకే భాష, ఒకే హేటూ, బూటూ వేసి అసలుపేరు విని అంతా అసలుగానే వచ్చేస్తాడుకదా. అలాగే హీరోయిన్ కూడా ఒకేలాగ ఒకేమాదిరి వాలుచూపులూ, కొంటె మాటలూ పలుకుతూ, కాకపోతే ఈ బొమ్మనుంచి మరో బొమ్మకి కాస్త 'అందమైన లావుగా' పెరుగుతూ వస్తుందే? అందేకనైనా కాస్త కథలలో మార్పులు ఉండాలని ప్రేక్షకు లంటారు. లేకపోతే కథ అలాగే ఉంచి, హీరో, హీరోయిన్, విలన్‌లను కొంచెం 'వయస్' నేనా మార్చమని కోరుతాడు. అసలు "కంటున్యూయిటీ" అంటే ఎప్పుడూ ఒకే లాగ హీరో ఉండాలని, హీరోయిను మండాలని, అదే వాస్తవికతకు దగ్గర అని కొందరు 'యదార్థాలు' తీస్తారు. 'హీరో'లానే పాత్ర ఉండాలిగాని, హీరో పాత్రధారి భిన్నంగాఉంటే ప్రేక్షకుడు సినిమా చూడటం మానేస్తాడని ఒక వదంతి.

కథకి మూలపదార్థాలు


ఇంతకీ వేరే కథలేమిటి—సంసార పక్షమైన అనుమానాలు, ఉపాహాలు, అపవాదులు, అభాండాలు, ఎడబాట్లు, కోడళ్ల పాట్లు, అత్తల రోకలి బండాయుధ శక్తులూ, మతముల విపరీతపు చనువులు, పతివ్రతా పవిత్రప్రేమలూ, 'విలన్'ల దురద్దృష్ట ప్రేమలూ, తండ్రుల అహంకారాలు, కొడుకుల దొంగ ప్రేమలూ కూతుళ్ల అమాయకత్వం, సంఘం (ఇదెక్కడ ఉందును? ఇంతువా? మనిషా? ఏ రకం భూత పదార్థం?) —దౌర్జన్యం ఇంతేనా కథలకు మూల పదార్థాలు. వేరే ఉన్నాయా?

ప్రేక్షకులంటారూ? విద్యార్థులు మా పెద్దలు రుద్దుతున్నారు; చూస్తున్నాం. వేరే ఇంకా ఏమైనా వేద్దామా అంటే మద్యనిషేధం, జూదనిషేధం సార్వత్రిక దాహిత్యం, నాటకాల మాలిన్యం, సంగీత, రేడియోల భీకరత్వం ఉన్నందున ఈ పాత "స్టోరీస్" అనుభవిస్తున్నాం అని వాళ్ళంటారు.

అసలు ఇంత 'చీప్'గా తీస్తేగాని 'మాస్' చూడరు లేకపోతే సత్యజిత్‌రాయ్, వాల్ట్ డిస్నీలను (పాపం శమించుగాక!) చంపేసి ముక్తి పుట్టాం మేము; వది కొత్త కథను తీయవూ? అంటారు సిని ప్రముఖులు.

అసలు రహస్యం

మంచి బయస్కోపులు రాకపోదానికి కారణం ఈ మంచి అంటే గల విద్యచనం. ఒకటి "బాగా డబ్బు చేసుకోడమే మంచి" అని పెద్ద నిర్మాతల కోసనం—భారీ నిర్మాతలంటే స్టూడియో కథ, కథా నాయకీ, నాయకులు మొదలు, థియేటర్‌ల దాకా అన్నీ కాదనే 'క్రిటిక్'లను స్థైర్యం మరోసారి మాట్లాడకుండా చేసి, సినిమాను తీసి దాన్లో పెద్దారు వాళ్ళను కూడా ఒప్పించగల క్షేమాక్షులు (పేరో) ప్రథమాలు జొప్పించి హాస్యమంటూ, పారడీ అంటూ, గారడీ అంటూ 'కొకబారు' చిత్రాలను భారీ ఎత్తున తీసి, 'సెభాష్' అనిపించుకోగలవారంతా ఋజువ్వన నానికి రిజిస్టర్ కాబడ్డ హక్కు గలవారు. ఇక రెండో రకం సుప్రసన్నులైతే ఏదుకొండలవాడికి సీతాలు మినహా ఇంకేమీ ఇచ్చుకోలేమూ; పెట్టుబడైతే అది తిరిగి వచ్చేదాకా బిక్కగా బతకమారేం; వ్యాపారమైతే నెగ్గలేం గనక సినిమా ఐతే మేలూ అని ఒక బ్యానర్‌తో కొన్ని రీళ్ళు లాగి, చివరికి ఉధకు సరికి, చలికించు కున్న డబ్బులతో అప్పులు పోగా, మిగిలిన దాంతో



లవకుశలో శ్రీరాముడుగా ఎన్. టి. రామారావు.



జయంతి పిక్చర్స్ కృష్ణార్జున యుద్ధంలో నాగేశ్వరరావు సరోజాదేవి

ఓ ఖర్చో, ఓ కాలో, లేదా ఈ రెండూ కొనుక్కొని 'నిర్మాత'గా ముద్రపడాలని కోరేవారు. వీళ్ళ ధోరణి బజారులంబి, మరి కళాఖండాలు మేం తీయలేం అంటారు. వేమనాది "అమ్మ బాబోయ్ పాతివ్రత్యం కుల్ద్రోహి" అన్నట్లు ఈ బడుగు నిర్మాతలలో కళా పిపాస ఆత్మ ద్రోహమే. అదీ ఆ విధంగా తెలుగు సినిమా లోకానికి సత్యజిత్‌రాయ్‌లు పుట్టకుండా పోతున్నారు.

నలుగురూ చూడనికారణం!

ఇక "పెన్సార్"ని, "ప్రేక్షకుల్ని" తిట్టేవా రున్నారు. కాలం కలిసిరాక, కర్మంకాలి చేతులు కాలిన నిర్మాతలు— వీళ్ళు తాము తీసినది "మంచి కథ" గనక నలుగురూ చూడలేదంటారు. ఆవిధంగా వాళ్ళు తమది మంచి కథ అని తృప్తిపడదామన్నా 'క్రిటిక్‌లూ' రసికులూ వేరే పని లేక? కాబోలు




ఇరుగు-పొరుగులో ఇ. వి. సరోజ

ఇవి కూడా కొత్త కథలు కావనీ, అసలు ఫెయిలవడానికి కారణం ఆ కొత్తదనం లేకపోవడమేననీ అంటారు. మరి తొక్కం లేకుండా పాత కథలు తీసుకోడమే ఈ ఫెయిల్యూర్‌కు కారణం అని తీర్పు చెప్పేస్తారు.

ప్రేక్షకుల సత్యాగ్రహం!

"కొత్త" ఎలా ఉండాలి? ఏవి కొత్త కథలు? తెలుగు సమాజంలో గాని, మరో సమ సంఘంలో గాని, ఇతరత్రా సినిమా తెర కెక్కగల "సబ్జెక్టులు" ఉన్నాయా? అన్నది ప్రశ్న.....ఇందుకు ప్యాక్టరీవాదిని పరీక్షనుకాదు; లాబొరేటరీలాంటి పరిశోధనాత్మకమా కావాలి. లేదా ప్రేక్షకులు ఈ సినిమాను (చాపల్యం చేత ఒకసారి చూసి) రెండోసారి చూడమని ప్రతిన పూని, నిర్మాతల బిస్తకం, భయం, బలహీనత అనే ఈ మూడు రకాల కారణాలకు మందుగా పరిణమించాలి. ఎందుకంటే, తెలుగుసినిమాని ప్రేక్షకుడు రెండుసార్లు చూడండే "సక్సెస్" కాదని నిర్మాతల "పెద్దలు", "నమ్మకం"—అది వారి "సెంటిమెంటు." అదే వారి సదాశయం కూడా. అంచేత రెండోమారు ప్రేక్షకుల్లు సినిమా చూసే యుద్ధం పేగం సత్యాగ్రహమే!   —ఇవో లేమ



తమాషా
ఏమిటంటే ...?

హమేషా ఏమిటయ్యా అంటే!...

ఒక డాక్టర్. ఆ డాక్టర్ దగ్గఱకు ఒకరోగియు ఇదివఱకు రాలేదు. ప్రతిదినమూ ఈగలు తోలుకుంటూ ఉండేవాడు. ఆ దినం అతనింటికి ఒకతను రావడం గమనించి పరమానందభరితుడై తను ఇదివఱకు ఒక్కరోగికి మందివ్వకపోయినా, పెద్ద, గొప్ప డాక్టర్ అని తెలుపుటకుగాను ప్రక్కనున్న టెలిఫోన్ (ఆ టెలిఫోన్ మోగలేదు. అతడు డయిలూ చేయలేదు.) తీసి ఇలా మాట్లాడాడు: "హల్లో ఆఁ...అవును డాక్టర్ మాట్లాడుతూంట!.....ఏమన్నారు!...నో...,నో...చూడండి. ఇపుడు మీ రెన్నివేల రూపాయలిచ్చినా నేను రావడానికి వీలుపడదు. నాకు అర్జెంటు కేసులు చాలా ఉన్నవి. వేరే డాక్టర్ని చూచుకోండి. ఆఁ...ఊఁఉఁ...డెఫనెట్‌గ. అంతే! నే నొచ్చుటకు వీలు లేదు.....థాంక్స్!.....నో మెన్షన్ ప్లీజ్!" వచ్చినతనివైపు చిరునవ్వు ముఖంతో "మీ కేం జబ్బు? కూర్చోండి" అని అన్నాడు డాక్టర్ గొప్పగా.

ఇది హమేషా!

ఈ హమేషా తర్వాత తమాషా ఏమటయ్యా అంటే...?

ఆ వచ్చినతను డాక్టర్ ని చూసి ఇలా గన్నాడు: "నేను టెలిఫోన్ ఆఫీసు నుండి వస్తున్నాను ఈ టెలిఫోన్ లైన్ కట్ చేసి చాలా రోజులైంది. మీ రెలా మాట్లాడారా అని నాకు విచిత్రంగా ఉంది. ఈ దినం ఈ టెలిఫోన్ ఎత్తుకుని పోవుటకు వచ్చాను. నా కేమీ జబ్బ లేదు."

ఇదయ్యా తమాషా!

కాళహస్తి శివరామయ్య (మద్రాసు)

* * *

బ్రతుకు తెరువు
నీతులు

కం. చెడు కలలు వచ్చినప్పుడు
తడయక ప్రియురాలి నామ దండకమును తో
గడగడ జదివిన నీ భయ
ముడుగును సుఖనిద్ర గలుగు నో ప్రియశిష్యా!

కం. కలబడితే నిలబడదము
నిలబడితే కలియబడుట నీచుల పనిరా
కలబడిన, నిలబడిన, పరి
కిలబడడము నిపుణమతుల కృత్యముశిష్యా!

కం పిడకలు చెయ్యని చేతులు
నడిరాత్రులు రోడ్లమీద నడువనికాళ్లన్
పడుచుల చూడని కళ్లను
పుడమిన్ వృథగావె దలప ? ముద్దులశిష్యా!

కం అప్పటికి కడుపునొప్పని
తప్పుడు వంకలనుబెట్టి తరచుగ గురువుల్
చెప్పిన పనులను చెయ్యక
తప్పించుకు తిరుగువాడు ధన్యుడుశిష్యా!


వరిగొండ శ్రీరామారావు (ఏలూరు)

* * *

"ఈ గ్రామంలో మంచి సీనరీలు ఏమైనా ఉన్నాయండీ ఫొటోలు తియ్యడానికి?"


"అరరే...మీరు నిన్ననే రావలసింది. నిన్ననే ఎవరో ఒకాయన వచ్చి అన్ని ఫొటోలు తీసి వెంట బెట్టుకొని పోయాడు.!"

పరశేశ బ్రహ్మారావు (మద్రాసు) ★




శ్రీదేవి
రంగధామం







శ్రీదేవి ఇంకా నిద్రనుంచి లేవలేదని తెలిసి జగన్నాథంగారు ఆశ్చర్యపోయారు. అప్పుడే ఎనిమిదిన్నర అయింది. సాధారణంగా తను వచ్చేటప్పటికే స్నానం ముగించుకొని, వీణ చేత్తో పట్టుకొని సాధకం చేస్తూ ప్రత్యక్షమయ్యే శ్రీదేవి అవాళ ఇంకా నిద్రనుంచి లేవకపోవడం, చిత్రమనిపించింది సంగీతం మాస్టారైన జగన్నాథం గారికి. శిష్యురాలికోసం ఎదురు చూస్తూ సోఫామీద కూర్చున్నాడాయన

ఆయన ఆలోచనలు పరిపరి విధాలుగా పోవారంభించాయి సుమారు రెండు సంవత్సరాలనుంచి విశ్వేశ్వరరావుగారి మనవరాలు శ్రీదేవికి ఆయన వీణ నేర్పుతున్నారు విశ్వేశ్వరరావుగారు చాలా పేరు, ప్రఖ్యాతులుగల ప్లీడరు రాజమహేంద్రవరంలో విపరీతమైన ప్రాక్టీసుగల కొద్ది ప్లీడర్లలో ఆయనొకరు ఆయన వయస్సు డెబ్భై దాటినా, శరీరారోగ్యం క్షీణించినా, రాబడి మటుకు తగ్గలేదు అందువలన నెలకు ఏభై రూపాయలిచ్చి, మనవరాలికి వీణ చెప్పించడం ఒక విశేషమేమీకాదు ఆయనకు

జగన్నాథంగారికి విశ్వేశ్వరరావుగారి ఇంట్లో ఏదో లోపముందని అనిపిస్తూండేది అప్పుడప్పుడు కాని, అదేమిటో ఆయనకు బోధపడలేదు సాధారణంగా ఆయన సంగీతపాఠం చెప్పే ఇళ్లల్లో కొన్ని నెలలు కాగానే ఇంట్లోని వ్యక్తులంతా ఆయనకు పరిచయమయ్యేవారు ఆయన పాఠం చెప్పే తీరు, ఒక ప్రత్యేకమైనది కొంతసేపు శిష్యులకు పాఠం చెప్పాక, ఆ రాగాన్ని కాని, కీర్తనను కాని తను స్వయంగా చాలాసేపు ఫిడేలుమీద వాయించి చూపిస్తారు అది వినడానికి ఆ ఇంట్లో సంగీతప్రియులంతా పాఠం చెప్పేచోటుకి హాజరవుతారు అది ఆయన వాయిద్యంలో విశేషం విశ్వేశ్వరరావుగారింట్లో ఒక్క శ్రీదేవి తప్ప, మరెవ్వరూ ఆయనకు ఏనాడూ కన్పించలేదు ఎప్పుడో ఒకసారి నౌకరు—కుర్రాడు కన్పించాడు వీధిలోనుంచేఉన్న మెట్లు ఎక్కి మేడమీదకు వెళ్ళడం, అక్కడ గదిలో తివాసీమీద వీణ చేత్తో పట్టుకొని తనకోసం ఎదురుచూస్తున్న శ్రీదేవికి పాఠం చెప్పడం, మళ్లీ ఆ మెట్లు దిగి సరాసరి వీధిలోకి వెళ్ళిపోవడం ఆయన దినచర్య శ్రీదేవి చాలా శ్రద్ధగా పాఠం నేర్చుకొనేది ఆమె గంభీర స్వభావం ఒక్క సంగీతం గురించి తప్ప, ఇతర విషయాలేమీ మాట్లాడడానికి అవకాశమిచ్చేదికాదు అందువలన రెండేళ్లనుంచి జగన్నాథంగారికి ఆ ఇంటి పరిస్థితి అర్థమే కాలేదు.

సంగీతంతప్ప, ప్రపంచంతో జగన్నాథంగారికి అర్థమయ్యే విషయాలే తక్కువ. అచేతనమైన ఫిడేలు తీగెలోంచి, కమాను స్పర్శచేత ఒక తియ్యని శబ్దధారను సృష్టించి, శ్రోతలను మైమరపించి ఆనందింప చెయ్యగల కళాకారుడాయన నలభై యేళ్లు దాటినా వివాహం చేసుకోకుండా కళాసేవే తన పరమావధిగా భావించిన వ్యక్తి ఖద్దరుపంచె, లాల్చీమీద నల్లని ఓవర్‌కోటూ, నెరిసి ముందుకు మొహంమీదపడి కదలాడుతూండే ఉంగరాల జుట్టూ, నల్ల ఫ్రేము కళ్లజోడూ, మృదువైన మందహాసం, మెత్తని పలుకులూ, సన్నగా, పొడుగ్గా ఉండే జగన్నాథంగారిమీద ఎవరికైనా సదభిప్రాయం కలిగిస్తాయి

ఆయన మనస్సుకూడా చాలా సున్నితమైనదే వ్యక్తులూ, పరిసరాలూ తనకు నచ్చితేనే ఆయన పాఠం చెప్తారు ఊరికి కొద్దిదూరంలో ఒక పాకలో ప్రశాంతంగా బ్రహ్మచర్య జీవితం గడిపే జగన్నాథంగారి అవసరాలు చాలా తక్కువ అందుకని పాఠాలకోసం ఆయన ఒకరి నాశ్రయించ నక్కరలేదు

ఆయనకు వచ్చిన శిష్యరాండ్రలో శ్రీదేవి ఒకతె ఆమె వాద్యంలో గొప్ప కళాకారిణి కుండవలసిన లక్షణాలున్నాయి ఇతరులు సంవత్సరాలలో నేర్చుకునే విద్య ఆమె నెలలో నేర్చుకుంటోంది అతి సూక్ష్మంగా గ్రహించి, అతి నేర్పుగా వాయించగల శక్తి ఆమెకుంది అయితే ఆమె వాద్యంలో రెండు లోపాలున్నాయి ఒకటి—తొందరపాటూ, రెండు—అసాధ్యాన్ని సాధ్యం చెయ్యాలనే కుతూహలం ఆమెకు మూడవ కాలం, నాలుగో కాలం వాయించాలని మహా తొందర, వీణమీద గమకం పలికించాలని కుతూహలం!

ఒక్క వాయిద్యంలోనే కాదు, జీవితంలో కూడా ఈ రెండూ పనికిరావని ఆమెకు తెలియదు!

జగన్నాథంగారు ఆమె తొందరపాటును తగ్గించాలని చాలా ప్రయత్నం చేసేవారు కాని, ఆమె వాయిద్యంలో నిదానాన్నీ, గంభీరతనూ చూపించలేకపోయేవారు

"మేస్టారిని చాలాసేపు కూర్చోబెట్టేశాను" అంటూ ఓ అమ్మాయి పరికిణీ, వల్లెవాటుతో ప్రవేశించి, జగన్నాథంగారి ఆలోచనల కంతరాయం కలిగించింది ఆమే శ్రీదేవి!

"ఫరవాలేదు నిన్నరాత్రి సినిమా కెళ్లావు కాబోలు?" అన్నారు జగన్నాథంగారు శ్రీదేవి మొహం చూస్తూ

"లేదండీ ఊరికే నిద్రపట్టలేదు అంచేత ఆలస్యంగా పడుకొని ఆలస్యంగా లేచాను" అని తడబడుతూ అసలు విషయాన్ని కప్పిపుచ్చుతూ సమాధానమిస్తున్న శ్రీదేవి ముఖంలో ఎన్ని రంగులు పరిగెత్తాయో, చిత్రకారులే గాని, సామాన్యులు కనిపెట్టలేరు అప్పటికి నౌకరు వచ్చి రెండు తివాసీలు పరచి, ఒకదానిమీద వీణా, మరొకదానిమీద ఫిడేలూ పెట్టి వెళ్లిపోయాడు

31—వ పేజీ చూడండి

కొత్త సీరియల్ ప్రారంభం!

గ్రహస్థితి

కర్కాటకంలో కుజ రాహువులు; తులా వృశ్చికాలలో శుక్రుడు, ధనస్సులో సూర్యుడు, మకరంలో బుధ శని కేతువులు; కుంభంలో గురువు, ధనుర్మకర— కుంభ మీనాలలో చంద్రుడు.

28-12-1962 శుక్రవారము మొదలు
3-1-1963 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

పరిస్థితులను గమనించుకొంటూ జాగ్రత్తగా ఉండవలసిన సమయం మంచిమాటలతో మోసం చేయటానికి ఎదురుచూచేవారు ఉంటారు ప్రయాణాలు చేస్తారు వృత్తిలో అంతస్తు పెరుగుతున్నట్లు కనుపించినా, ధనరూపంలో ఫలితంమాత్రం మామూలుగానే ఉంటుంది ఈ సమయంలో మంచి ఆలోచనలు వచ్చి— వాటిని వెంటవెంటనే ఆచరణలో పెట్టగల అవకాశాలు లభిస్తవి రాజకీయాలు మొదలయిన బాహ్య విషయాలలో విసుగుదల ఏర్పడుతుంది సుఖంకోసం ఎదురుచూడకుండా శ్రమపడవలసిన కాలం విద్యార్థులు మొదలయినవారికి మనశ్శాంతి, చురుకుదనము తగ్గవచ్చు వ్యవహార పత్రాలు మొదలయినవి వ్రాయటంలో చాలా జాగ్రత్తగా ఉండండి 29, 30 తేదులలో కష్టవార్తలు తెలుస్తవి ధనలాభం

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

బుద్ధిబలం బాగుంటుంది కార్యరంగంలోని నిరుత్సాహం తొలగిపోతుంది అనేక సందర్భాలలో మీ సంకల్పమే కార్యరూపం పొందగలదు బంధువులవల్ల భారం అధికం అవుతుంది వృత్తిలో సంఘర్షణలు, పోటీ సూచనలు వచ్చి తొలగిపోతూ ఉంటవి వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొంటారు కుటుంబంలో ప్రశాంతత కనుపిస్తుంది తూర్పుదిక్కునుంచి శుభవార్తలు వింటారు వృత్తిలో సాటివారితో వివాదాలు రాగల సూచనలున్నవి వ్యవహార రంగంలో సందిగ్ధస్థితి కనుపించగలదు కాని, మొత్తంమీద ఉపాయంతో బయటపడగలుగుతారు ఇంతకుముందు ఒప్పుకున్న పనులను శ్రమపడి సంపూర్తి చేయగలుగుతారు 28, 29తేదులలో ఇతరుల అడ్డుమాటలు, వృత్తిలో మాంద్యం, డబ్బుకు శ్రమ

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఎంతో ఆలోచిస్తే కాని, ఒక కార్యం ఆరంభించలేకపోతారు కుటుంబంలోనివారితో సహనము,

వారఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

పరస్పర సహాయము లోపించగల సమయం రావలసిన ఆదాయం ఎక్కడికక్కడ కత్తిరించుకుని పోతూ ఉంటుంది శుభకార్యాలలో పాల్గొంటారు క్రొత్తమనుష్యులతో పరిచయం లభిస్తుంది అయితే తగినంత ప్రోత్సాహంమాత్రం లభించదు మీ మాటలు ఇతరులకు విపరీతార్థమును ఈయగలవు జాగ్రత్తగా ఉండండి వారం చివరిభాగంలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది అధికారుల వలన కార్యసిద్ధి, బంధుమిత్రులవద్దనుంచి సహాయము లభిస్తవి వృత్తి ఉద్యోగాలలో నూతనోత్సాహం కనుపిస్తుంది. పిల్లలమూలంగా ఖర్చులు పెరుగుతవి 31, 1 తేదులలో ధనప్రాప్తి, శుభకార్యాలు

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఎవ్వరినీ నమ్మటానికి వీలుకాదు వృత్తిలో శక్తికిమించిన పనులు, తోటివారి అసూయ మీ మనస్సును చికాకుపరుస్తూ ఉంటవి క్రొత్తగా ఏ పని ఆరంభించినా ముందుకు సాగటం కష్టం పెద్దమనుష్యులతో సహవాసం ఏర్పడుతుంది కుత్సిత స్వభావంకల మనుష్యులతో జరిపిన లావాదేవీలు ఈ సమయంలో నష్టమును కలిగిస్తవి తరచు మీ ఆరోగ్యాన్ని గురించి శ్రద్ధ తీసుకొనటం అవసరం ప్రతివిషయంలోను ఇంకొకరి సలహా మీద ఆధారపడకుండా స్వయంకృషితో పైకి రాగలుగుతారు పౌరుషము, పట్టుదల పెరుగుతవి. రికార్డు మొదలయినవి జాగ్రత్తగా చూచుకొనండి. 2, 3 తేదులలో వ్యవహార విజయం, మిత్రలాభం

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీ శక్తిని మీరు తెలుసుకొనలేకపోవటంవల్ల మొదట కొంచెం భయం తోచవచ్చు ఈశ్వరానుగ్రహంవల్ల ఏ విషయంలో కొరతఉండదు కుటుంబంలో శుభకార్యాలు చక్కగా నెరవేరుతవి ఉత్తరదిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి ఇతరుల మాటలను నమ్మి వ్యవహారాలలో తొందరపడవద్దు ధనాదాయంనిమిత్తం క్రొత్తమార్గాలలో ప్రవేశించ తగిన సమయంకాదు అధికారులతో చల్లగా పని జరుపుకొనటానికి ప్రయత్నించటం అవసరం నౌకరులను నమ్ముకుని కార్యభారం పెంచుకోదగిన సమయంకాదు విలాస, వినోద కార్యక్రమాలకు ఆటంకాలు వచ్చే అవకాశాలున్నవి. 29, 30 తేదులలో వృథాశ్రమ, అన్నలతో వివాదాలు.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

బాహ్య కార్యక్రమాలలో ప్రస్తుతం విశ్రాంతి లభిస్తుంది యుక్తితోను, మంచి మాటలతోను మీ వ్యవహారాలను చక్కబరచుకొంటారు. రావలసిన ధనం చేతికి వస్తుంది ఒక సమయంలో మీపై అధికారులు నిష్ఠురంగా మాట్లాడుతారు ప్రతి చిన్న విషయమును గురించి తీవ్రంగా యోచిస్తూ ఉంటారు మీరు అనుకొన్నట్లుగా ప్రత్యక్షంగా చిక్కులు ఉండవు దైవకార్యాలు నెరవేరుతవి. వృత్తిలో కొంతవరకు అనుకూల వాతావరణం కనుపిస్తుంది క్రొత్తగా జరుపు లావాదేవీలలో ముందే నిష్కర్షగా వ్యవహరించవలసి ఉంటుంది. 2, 3 తేదులలో ధనలాభం, ప్రయాణ సూచనలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

కొన్ని కారణాలవల్ల శ్రమ కనుపిస్తున్నా మీ ఆర్థికస్థితి మాత్రం ఇంతకుముందుకన్నా బాగుంటుంది కుటుంబంలోనివారి అనారోగ్య బాధలు తొలగిపోతవి బంధువులలో గౌరవస్థానం లభిస్తుంది ఎదురుచూస్తున్న వార్తలు అందక పోవటంవల్ల ఆరంభించవలసిన పనులకు ఆలస్యం ఏర్పడుతుంది శారీరకంగా విశ్రాంతి లభిస్తుంది వృత్తి ఉద్యోగాలలో శ్రమకు తగినంత ప్రతిఫలం పొందగలుగుతారు కుటుంబంలోనివారి మనస్తత్వంలో వచ్చే మార్పులు మీ పనులకు ఆటంకాన్ని కలిగిస్తవి దైవకార్యాలయందు ఆసక్తి, పాల్గొనే అవకాశము కలుగుతవి విద్యార్థులకు చాలా మంచి సమయం ఉత్సాహము, జ్ఞాపకశక్తి బాగుంటవి 31, 1 తేదులలో గౌరవప్రాప్తి, కార్యసిద్ధి

* * *

వృశ్చికం:

(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

విశ్వాసంలేని మనుష్యులతో చిక్కుపడవలసివస్తుంది వృత్తివ్యాపారాలలో మీ అంచనా ప్రకారమే కార్యక్రమాలు జరుపుకొని రాగలుగుతారు దూరమందున్న మిత్రులను కలుసుకొంటారు ఇంతకు ముందున్న నిరుత్సాహం తొలగిపోతుంది. ఆదాయం క్రమంగా పెరుగుతుంది అధికారులను కలుసుకొంటారు కుటుంబంలో పదిమందికీ

ఈ వారము ధరలు

బంగారుధర తాత్కాలికంగా మందీ రాగల అవకాశాలున్నవి, వెండి ధరలో మార్పు ఉండదు. వేరుశనగపప్పు ధర ముందుపెరిగి వారం రెండవభాగంలో తగ్గుతుంది నూవుల ధర నిలకడగా ఉంటుంది మిర్చిధర తగ్గే అవకాశాలున్నవి చింతపండు ధర వారం రెండవ భాగంలో మందీ అవుతుంది ధనియాల ధర తేజీ సూచనలున్నవి

* * *

మీయందు మంచి భావము, ఆత్మీయత ఏర్పడుతవి ప్రయాణాలు చేయవలసిన అవసరం కలుగవచ్చు కుటుంబంలోనివారికి అనారోగ్యం కనుపించి వెంటనే సమసిపోగలదు స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో శ్రమ, నిదానము తప్పవు అపవాదులు రాగలవనే ఆందోళన కలుగుతుంది 2, 3 తేదులలో ప్రతిఫలంలేని పనులు, పదిమందిలో గౌరవం.

*   *   *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఉపాయంతో మీ వ్యవహారాలను చల్లగా నడుపుకొని రాగలుగుతారు మాటలతో మీ మనస్సును నొప్పించేవారుంటారు అయితే దైవానుగ్రహంవల్ల కష్టనష్టాలు రాకుండా తప్పించుకొంటారు వృత్తిలో ముందు శ్రమపడి చివరకు ఏదో విధంగా ఒక స్థితికి రావటం జరుగుతూ ఉంటుంది త్రిప్పట, ధనవ్యయము అధికంగా ఉంటవి క్రొత్తవారితో చేరవలసిన సందర్భాలలో ముందువెనుకలు ఆలోచించుకోవటం అవసరం రాజకీయాలలో గౌరవం బాగుంటుంది కాని, ఈ సమయంలో ఈ పనిని సాధించగలిగామనే సంతృప్తిమాత్రం కలుగదు కుటుంబంలో మనశ్శాంతి తక్కువ 28, 29 తేదులలో కార్యభారం, కారణంలేని ఆందోళన, శ్రమ

*   *   *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

స్వంత విషయాలకన్నా బంధు మిత్రుల పరిస్థితులే మిమ్మలను చికాకుపరుస్తూ ఉంటవి. మొత్తం మీద అన్నీ మీ శక్తికి మించి పనులు. ఆదాయం విషయంలో ఒకరోజుఉన్న ఉత్సాహం మరిఒకరోజు కనుపించదు ఉత్తరదిక్కునుంచి లాభవార్తలు వింటారు. కుటుంబంలోనివారు మీ మాటను వ్యతిరేకించటంవల్ల బాధ కలిగే అవకాశాలున్నవి. ప్రయాణాలు లాభకరంగా జరుగుతవి పిల్లల ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి మీ పనులను ఎప్పటికప్పుడు జ్ఞాపకంపెట్టుకొని జరుపుకొనటం అవసరం. మీ మాటలను కాదన్నవారే ఈ సమయంలో మీ సహాయం కోరుతారు 31, 1 తేదులలో పుణ్యకార్యాలు, శుభవార్తలు.

*   *   *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

సాధారణంగా ప్రతిపనీ మీ అంచనాకంటె సుఖంగా పూర్తిచేయగలుగుతారు ఒకప్రక్క పోటీ కనుపిస్తున్నా, ఉత్సాహంతో మీ మాటను నిలబెట్టుకుంటారు. ఆర్థికస్థితికూడా పెరుగుతుంది కుటుంబంలోకూడా సుఖము, సంతోషము లభిస్తవి ఒకరిద్దరు స్నేహితులు చెప్పే సలహాలు వ్యవహారాల్ని, (శ్రమ కలిగించవచ్చు) ఎందుకైనా, ముందుజాగ్రత్తలో ఉండటం అవసరం. వినోద, విలాసాలకై ఖర్చులు పెరుగుతవి తరచు సంఘకార్యాలలో పాల్గొంటూఉంటారు. విలువగల వస్తువులు కొంటారు వారాంతంలో అకస్మాత్తుగా నిరుత్సాహకరమైన వార్తలు తెలుస్తవి.

*   *   *

మీనం :

(పూ భాద్ర 4 పా, ఉ భాద్ర, రేవతి)

గ్రహస్థితి బాగుంది సంఘంలో మంచిపేరు, వృత్తిలో అభివృద్ధి లభిస్తవి. అయితే ఎదటివారిలో కనుపించే లోపాలను బయట పెట్టకుండా చల్లగా మీ కార్యం జరుపుకొనవలసి ఉంటుంది. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. సాహసకార్యాలయందు ప్రవేశించలేకపోతారు సంఘకార్యాలలో పాల్గొనే అవకాశం బాగా లభిస్తుంది ధనసంబంధమైన లావాదేవీలలో ఇతరులవల్ల మోసం జరుగకుండా చూచుకొనండి ఒకప్పుడు ఆత్మీయులతో అభిప్రాయభేదాలు రాగల అవకాశాలున్నవి 2, 3 తేదులలో శుభవార్తలు, ధనలాభం ★

శ్రీదేవి

29 వ పేజీ తరువాయి

ఇతరులకు ఏ వాయిద్యం నేర్పినా తను ఫిడేలే వాయిస్తారు జగన్నాథంగారు ఆయన నేర్పలేని వాయిద్యంలేదు ఎదుటివారి సామర్థ్యంబట్టి, ఎలా చెప్తే వాళ్ల కర్థమౌతుందో ఆ విధంగా చెప్తారు

ఆనాటి పాఠంలో శ్రీదేవి మనస్సు లగ్నంచేసి వాయించలేకపోతోందని జగన్నాథంగారు గ్రహించారు కొద్దిసేపు మోహనరాగం తనే ఆలపించి, పాఠం ముగించారు తను వాయించిన తీరులో ఆమెను ప్రాక్టీసు చెయ్యమని చెప్పి వెళ్లిపోయారు

సంగీతం మేష్టారు వెళ్లిపోయిన చాలా సేపటి వరకూ అలాగే ఆలోచిస్తూ కూర్చుంది శ్రీదేవి ఆమె మనసులో రాత్రి జరిగిన సంఘటన మెదలసాగింది. అది చాలా విచారకరమైన సంఘటన!

అంతక్రితంరోజు రాత్రి పది గంటలకు విశ్వేశ్వరరావుగారి ఇంటిముందు కారాగింది మేడమీద తన గది కిటికీలోంచి తను ఆ కారును చూసింది ఆ నల్లని ఫోర్డు కారును చూడగానే తండ్రి వచ్చాడని తెలుసుకొంది శ్రీదేవి

అప్పటి కింట్లో ఎవరూ పడుకోలేదు విశ్వేశ్వరరావుగారు క్రింది హాలులో ఏవో కేసుల గురించి గుమాస్తాగారితో మాట్లాడుతున్నారు కొడుకు దుర్గాప్రసాద్ తన ముందుగానే ఇంట్లోకి వెళ్లడం ఆయన చూశారు. తన వైపైనా అతను చూడలేదు అది ఆయనకు మామూలే వెళ్తున్నది కొడుకేనని తెలుసుకొని, మళ్ళీ యథాప్రకారంగా గుమాస్తా శివరావుగారితో మాట్లాడసాగారు

దుర్గాప్రసాద్ లోపలికి వెళ్ళిన కొద్దిసేపట్లో శ్రీదేవి మేడ దిగి క్రిందికి వచ్చింది తండ్రి ఈ ఇంటికి వస్తే గంటో, అరగంటో కన్నా ఎక్కువ సేపు ఉండడని ఆమెకు తెలుసు ఆ కొద్దిసేపటిలోనే ఒకొక్కప్పుడు ఆమెను పల్కరించి మాట్లాడడం జరుగుతుంది. ఒకసారి తన గదిలో కూచొని అరగంటసేపు తన వీణా వాద్యం కూడా విన్నాడు తండ్రి ఆయనకు సంగీతమంటే అంత ఇష్టమని తను మును పెరుగదు తండ్రిదగ్గర ఆమెకు అమిత భయం శ్రీదేవికి జ్ఞానం వచ్చిన దగ్గర్నుంచి, తండ్రి ఆ ఇంటికి పరాయివాడిలా నాలుగైదు రోజుల కొకసారి రావడమే ఆమెకు తెలుసు

మేడ దిగిన శ్రీదేవి తల్లి గదివైపు వెళ్ళింది ఆ గది తలుపు ఓరవాకిలిగా వేసుంది లోపల్నించి తండ్రి తల్లిని కేకలెయ్యడం వింది తల్లి కూడా గట్టిగా సమాధానం చెబుతోంది శ్రీదేవికి భయం వేసింది తండ్రి గొంతుక చాలా ఆవేశపూరితంగా ఉంది తల్లి తన మామూలు మొండి ధోరణిలో సమాధానం చెబుతోంది విషయమేమిటో తనకి తెలియకపోయినా, తన తల్లీ, తండ్రి మధ్య తగవు రావడానికి పెద్ద విషయమేమీ అక్కరలేదని తెలుసు ఏదో చిన్న విషయం మనసులో పెట్టుకొని, తన తల్లిని నానా మాటలూ అని, తిట్టి, కొట్టి, తన కోపమంతా ఆమెమీద తన తండ్రి చూపిస్తాడని శ్రీదేవికి తెలుసు అది ఎప్పుడూ జరిగేదే

ఆనాటి సంభాషణ చాలా ఉద్రేక పూరితంగా ఉందని, తన తండ్రి ధోరణి చూస్తే ఏదో అఘాయిత్యంచేసి తీరతాడనిపించేట్లు ఉందని శ్రీదేవి గ్రహించింది అంతలోనే తన తండ్రి, తల్లిని బండతిట్లు తిడుతూ, ఏదో గాజువస్తువు ఆమెమీదికి విసిరెయ్యడం, అది కిందపడి బద్దలైన చప్పుడు శ్రీదేవి వినడం జరిగింది శ్రీదేవికి వళ్లంతా వణికింది వెంటనే తన తాతగారి హాల్లోకి పరిగెత్తింది. అక్కడ తాతయ్యా, గుమాస్తాగారూ తప్ప, మరెవరూ లేరని గమనించింది. తాతయ్య దగ్గరికి వెళ్ళింది.

“తాతయ్యా! నాన్నగారు అమ్మని చావగొట్టేస్తున్నారు” అంది శ్రీదేవి విశ్వేశ్వరరావుగారితో, తన మొహంలో భయాందోళనలు వ్యక్తం చేస్తూ. విశ్వేశ్వరరావుగారు, శివరావుగారివైపు చూసి “చూశారా?” అన్నారు శివరావుగారు విచారంగా తలూపారు.

దుర్గాప్రసాద్ తన భార్యని చావగొట్టడం ఆ ఇంట్లో సాధారణ విషయమే భార్యా భర్తలిద్దరికీ ఒకరిని చూస్తే మరొకరికి గిట్టదు ఇద్దరూ ఒకరి నొకరు ద్వేషించుకుంటారు శాంతం, సహనం, ఇద్దరికీ లేవు విశ్వేశ్వరరావుగారూ, ఆయన విధవ చెల్లెలు జయమ్మా, ఆ ఇంట్లో పెద్దవారైఉండి కూడా ఈ భార్యాభర్తలను శాంతింపజెయ్యడం తమ కలవికాదని చాలాకాలంనుంచి వారి తగువులలో కలుగజేసుకోవడం మానేశారు అయినా ప్రమాద పరిస్థితి ఏర్పడినప్పుడు మాత్రం విశ్వేశ్వరరావుగారు కొడుకుని మందలించేవారు దుర్గాప్రసాద్ ఒక్కొక్కప్పుడు తప్ప తాగి వచ్చి, పెళ్లాన్ని చావగొట్టిపోయేవాడు

మనుమరాలి భయం చూసి, తీవ్ర పరిస్థితి ఏర్పడిందని గ్రహించి విశ్వేశ్వరరావుగారు, గుమాస్తాగారితో సహ లోపలికి వెళ్లారు వాళ్ళ కెదురుగా అనసూయమ్మ ఒళ్లంతా రక్తసిక్తం కాగా, ఏడుస్తూ, పరిగెత్తుకొచ్చి, “మామగారూ, ఆయన నన్ను చంపేశారు” అని విశ్వేశ్వరరావుగారి కాళ్లదగ్గర పడిపోయింది వెనకాల, చేతిలో చిన్నసైజు కత్తితో దుర్గాప్రసాద్, “నిన్ను పూర్తిగా అంతం చెయ్యందే వదలనే ఇవాళతో నీ పీడ నాకు వదలాలి . .” అని నోటి కొచ్చిన తిట్లు తిడుతూ, ఆమెను తరుముతూ వస్తున్నాడు.

“ఆగరా! ఏం పనిరా ఇది! దాన్ని చంపేస్తావా ఏమిట్రా? ఆగు! ఆగు! శివరావు! వాణ్ణి

పట్టుకో!" అని విశ్వేశ్వరరావుగారు కేకలేస్తూంటే, శివరావుగారు వెళ్ళి దుర్గాప్రసాద్ చెయ్యి పట్టుకుని ఆపారు శ్రీదేవి తల్లిగిల్లాడి, "అమ్మా!" అని ఏడవసాగింది లోపల్నుంచి బయ్యమ్మ కూడా పరిగెత్తుకొచ్చింది

"శివరావు, నువ్వుండు నీకు తెలియదు ఇవాళ అదో, నేనో వచ్చితీరాలి. ... వదులు ఊఁ. వదులు" అని దుర్గాప్రసాద్ తన పట్టు వదిలించుకోవాలంటే శివరావు మరింత గట్టిగా అతని చెయ్యి పట్టుకొని, అతని చేతిలో కత్తి లాగేసి దూరంగా విసిరేశాడు

"చిన్నబాబూ! మీరు ముందర బయటికి నడవండి. ఊఁ ..." అని తన బలిష్ఠమైన హస్తాలతో దుర్గాప్రసాద్ని, శివరావు బయటికీడ్చుకుపోతూంటే, "ఒసేవ్, మళ్ళీ వచ్చి నీ పొగరణుస్తానుండు నా తడాఖా ఏమనుకున్నావో ఇవాళ తప్పించుకున్నానని సంబరపడకు" అని దుర్గాప్రసాద్ పెళ్ళాన్ని ఆడిస్తూ, అరుస్తూనే ఉన్నాడు. శివరావు బయట కారు తలుపుతీసి, అందులోకి దుర్గాప్రసాద్ని తోసేసి, "ఊఁ! మీరు వెళ్ళిపొండి" అన్నారు శివరావుగారు.

దుర్గాప్రసాద్ కారు స్టార్టు చేసుకొని, వెళ్ళిపోయేదాకా ఆయన అక్కడే నిలబడ్డారు మరి లాభంలేదని దుర్గాప్రసాద్ కారులో వెళ్ళిపోయాడు.

శివరావు ఇంట్లోకి వెళ్ళేసరికి, విశ్వేశ్వరరావుగారు డాక్టరుకు నౌకరు ద్వారా కబురు పంపుతున్నారు.

అనసూయమ్మని ఆమె గదిలో మంచంమీద జయమ్మా, శ్రీదేవి కలిసి తీసికెళ్ళి పడుకోబెట్టారు ఆమె భుజంమీద కత్తితో గాయం చేశాడు దుర్గాప్రసాద్. రక్తం చాలా కారింది

"చూశావా శివరావు! పరిస్థితి ఎంతవరకూ వచ్చిందో" అన్నారు విశ్వేశ్వరరావుగారు.

"చిత్తం! ఏం చేస్తాం మరి! చినబాబుకు కోపం వస్తే ఆపుకోలేరు" అన్నారు శివరావుగారు

"వెధవ! ఎప్పుడో పోలీసుల కప్పజెప్పేస్తాను నేను ఇంత విషం మింగి ఛస్తాను ఆనాడు గాని వాడికి బుద్ధిరాదు" అన్నారు విశ్వేశ్వరరావుగారు కొడుకు విషయంలో తన చేతకానితనాన్నీ, బాధనూ, వ్యక్తపరుస్తూ శివరావుగారు మాట్లాడలేదు.

డాక్టరుగారు వచ్చారు. విశ్వేశ్వరరావుగారు ఆయన్ని అనసూయమ్మ గదిలోకి తీసికెళ్ళి ఆమె గాయం చూపించారు. ఆయన గాయాన్ని పరీక్షచేసి, మరేమంత ప్రమాదకరమైనదికాదని, కట్టుకట్టారు. ఇక ఇంజెక్షను కూడా ఇచ్చారు.

రాత్రి బాధ తగ్గి, నిద్ర పట్టడానికి వేరే మందు నౌకరు ద్వారా పంపిస్తానని, అదెలా వాడాలో, తల్లి మంచం ప్రక్కన దీనవదనంతో నిల్చున్న శ్రీదేవితో చెప్పారు

గది బయటకు వచ్చిన డాక్టరుతో విశ్వేశ్వరరావుగారు జరిగిన విషయం చెప్పారు అది విని డాక్టరు చాలా విచారించారు గాయం బలమైనదే, కాని ప్రమాదకరమైనది కాదని చెప్పి, మరునాడు తను మళ్ళీ వస్తానని వెళ్ళిపోయారు డాక్టరుగారు

శ్రీదేవి తల్లి గదిలో రాత్రంతా మేలుకొనే గడిపింది జయమ్మ రోగిష్టి మనిషి కాబట్టి, డాక్టరు వెళ్ళిన తరువాత ఆమె తన గదికి వెళ్ళి పడుకుంది తల్లికి సపర్య చేసే భారం శ్రీదేవిమీద పడింది తెల్లవార్లూ తల్లి బాధ పడుతుంటే చూస్తూ శ్రీదేవి నిద్రపోలేకపోయింది తల్లీ కూతుళ్ళిద్దరూ తెలతెలవారుతూంటే చిన్న కునుకు తీశారు

నౌకరు వచ్చి, తల్లిమంచం ప్రక్కన పడక కుర్చీలో నిద్రపోతున్న శ్రీదేవిని లేపి, సంగీతం మాస్టారు వచ్చారని చెప్తే, శ్రీదేవి గాబరాగా లోపలికెళ్ళి మొహం కడుక్కొని, కాఫీ త్రాగి, తల్లికి కాఫీ తెచ్చి తల్లి గదిలో కొచ్చింది నౌకర్ని తనకు కావలసిన విస్తారనీ, శ్రీదేవిని వెళ్ళి సంగీతం చెప్పించుకోమనీ అనసూయమ్మ చెప్పింది శ్రీదేవి మేడమీద కెళ్ళింది

ఈ జరిగిన విషయాలన్నీ శ్రీదేవి మనసులో కొద్దిసేపు మెదిలాయి వీణ నలాగే వదిలేసి మేడ దిగి మళ్ళీ తల్లి గదిలోకి వెళ్ళింది శ్రీదేవి అప్పటికప్పుడే డాక్టరు వచ్చి ఇంజెక్షనిచ్చి వెళ్ళిపోయాడు జయమ్మ, అనసూయమ్మ దగ్గర కూచొని మాట్లాడుతోంది ఆవిడకు అరవై ఏళ్ళు దాటాయి పళ్ళన్నీ ఊడిపోయాయి విశ్వేశ్వరరావుగారు తప్ప ఆమె కెవరూ ఆధారంలేరు ఈ ఇంట్లో కొంత అధికారం కూడా ఆమె చెలాయిస్తుంది

"ఆయన నన్ను పూర్తిగా చంపేసినా బాగుండును ఆయన చేసే దుర్మార్గాలకు నే నేమీ అడ్డు రాకపోయినా, వట్టి పుణ్యానికి నన్ను చిత్రవధ చేస్తున్నారు" అని, జయమ్మతో చెప్పుకొని అనసూయమ్మ ఏడుస్తోంది శ్రీదేవి కూడా ఈ మాటలు విని కన్నీరు కార్చసాగింది

"ఊరుకో అమ్మాయి! వాడు వట్టి రౌడీ క్రింద తయారయ్యాడు. కుటుంబ గౌరవం మనస్సులో పెట్టుకొని అన్నయ్య ఊరుకుంటున్నాడు. లేకపోతే, వాడికి తగిన శాస్తి ఏనాడో జరిగేది ఊరుకో!" అని జయమ్మ ఆమెను ఓదార్చసాగింది

"ఏం కుటుంబ గౌరవమో ! మనుషులు చచ్చాక ఈ కుటుంబ గౌరవం ఏం జేస్తుంది? నేను నా పుట్టింటికి పోతానంటే పోనివ్వరు మీ కుటుంబ గౌరవానికి నేను బలిఅయ్యాక మీ అందరికీ మనశ్శాంతి లభిస్తుంది." అంది అనసూయమ్మ రోషంతో.

"అదుగో ! ఏమన్నా అంటే, అలా అంటావ్ ఇది నీ కుటుంబంకాదా ? శ్రీదేవికి మంచి పెళ్లి సంబంధం రావద్దా ? సరళకి మంచి సంబంధం, శేఖర్‌కి గొప్ప ఉద్యోగం రావాలా, వద్దా ? మనం ఇప్పుడు నలుగురిలో అపఖ్యాతి పాలైతే పసివాళ్ళ భవిష్యత్తు ఏమవుతుంది ? ఆడవాళ్ళం మనం అన్నీ భరించాల్సిందే" అని జయమ్మ సర్దిచెప్పనారంభించింది

జయమ్మ చెప్పే మాటలు శ్రీదేవి మనస్సులో అనేక విధాల పనిచెయ్యసాగాయి కుటుంబ గౌరవం కాపాడడంకోసం మగవాళ్ళెన్ని అఘాయిత్యాలు చేసినా స్త్రీలు భరించి, సర్దుకు పోవాలంటుంది జయమ్మ తన బ్రతుకు సర్వనాశనమైపోతోంది కాబట్టి తను ఈ కాపురం వదిలేసి, తన పుట్టింటికి పోతానంటుంది అనసూయమ్మ కాని, తన పిల్లల భవిష్యత్తు ప్రస్తావన రాగానే అనసూయమ్మ నోటికి తాళంపడిపోయింది వాళ్ళకోసం తను బాధలైనా పడాల్సిందే అన్న నిశ్చయాని కామె ఏనాడో వచ్చింది జయమ్మ ఆ విషయమే జ్ఞాపకం చేసేటప్పటికి, అనసూయమ్మ మారుమాట్లాడకుండా, తన ప్రక్కనకూర్చున్న శ్రీదేవిని దగ్గరకు తీసుకుని కన్నీళ్ళు కార్చింది ఏ మనిషికైనా తను పడుతున్న బాధను మరచిపోవాలంటే, అది — ఆత్మీయుల కోసం తను చేసే త్యాగంగా భావించుకోవడమే మార్గం

దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరావుగారి ఏకైక పుత్రుడు అతని వయస్సు నలభై దాటింది అతనికి వివాహమై పదిహేను సంవత్సరా లయింది. ఆయన భార్య అనసూయమ్మ జమీందారుల బిడ్డ దుర్గాప్రసాద్ బి ఏ బి ఎల్ పాసయ్యాడు కానీ పెద్ద ప్రాక్టీసేమీ చెయ్యడు అతనికి పెళ్ళయిన దగ్గర్నుంచీ భార్యంటే ఇష్టంలేదు భార్యలో ఏ లోపం ఉందో ఎవరికీ తెలియదు కాని అతనికి భార్యపైన మక్కువ లేకపోవడానికి కారణం, వేరొక స్త్రీతో అతనికి గల రహస్య సంబంధం ఆ విషయం చాలా కాలం దాగింది కాని, పదేళ్ళ క్రితం విశ్వేశ్వరరావుగారికి తెలిసింది ఆయన, తన కొడుకు కోడల్ని అనవసరంగా హింసిస్తున్నాడని తెలుసుకొని అతనిని గట్టిగా మందలించారు దుర్గాప్రసాద్ ఆయన్ని ఎదురించాడు

అంతవరకూ రహస్యంగా ఉన్న విషయం తండ్రీ కొడుకుల దెబ్బలాటలో బయటపడింది దుర్గాప్రసాద్ తనకూ ఈ ఇంటికీ సంబంధమేమీ లేదనీ, తన ఆస్తి తన కిమ్మని అడిగాడు అతను అంతలా తెగతెంపులు చేసుకుంటాడని ఊహించని విశ్వేశ్వరరావుగారు, ఈ పరిస్థితి నెదుర్కొనడానికి తన తెలివితేటల్ని పూర్తిగా వినియోగించవలసివచ్చింది విశ్వేశ్వరరావుగారి భార్య, దుర్గాప్రసాద్ చిన్నతనంలోనే చనిపోయింది అప్పటినుంచి దుర్గాప్రసాద్‌ని జయమ్మా, విశ్వేశ్వరరావుగారూ ఎంతో

శ్రీదేవి

గారాబంగా పెంచారు తన కొడుకు తనకు దూర మవటం ఆయన కిష్టంలేదు

అంతేకాక అప్పటికి దుర్గాప్రసాద్‌కి ఇద్దరమ్మా యిలూ, ఒక అబ్బాయీ పుట్టారు వాళ్ల గురించి దుర్గాప్రసాద్ ఏనాడూ ఆలోచించకపోయినా, విశ్వేశ్వరరావుగారు వాళ్ల భవిష్యత్తు గురించి ఆలో చించవలసి ఉంది. అందుకని ఆయన కొడుకుతో పరోక్షంగా రాజీకి వచ్చారు ఆనాటినుంచి దుర్గా ప్రసాద్‌కు కావలసిన డబ్బు ఇవ్వటం తప్ప, తక్కిన అతని వ్యవహారాలలో జోక్యం ఆయన కలుగ జేసుకోదల్చలేదు దుర్గాప్రసాద్, పైకి మట్టుకు ఈ ఇంటి వ్యక్తిగానే కన్పిస్తే చాలు, అతను ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా ఆ ఇంట్లో ఎవరూ అడగరు

అతను కోరినట్లు ఆస్తిలో వాటా వెంటనే ఇవ్వకపోయినా, నెలకు అతని ఖర్చుక్రింద కొంత సొమ్ము దుర్గాప్రసాద్‌కి, విశ్వేశ్వరరావుగా రిస్తుండే వారు క్రమంగా ఈ ఇంట్లో ఉండడం మానేసి, తన ప్రియురాలి ఇంట్లోనే ఉంటుండేవాడు దుర్గాప్రసాద్ అతనికి భార్యమీద గాని, పిల్లల మీద గాని ఏమాత్రం అపేక్ష లేదు పిల్లలికి కూడా తండ్రివద్ద చనువు లేదు పైగా వా రెరిగి నంతవరకూ, తండ్రి తమ ఇంటికి వచ్చినప్పుడల్లా తల్లిని తిట్టడం, కొట్టడమే గాని అంతకుమించి వారేమీ ఎరుగరు

అనసూయమ్మగారి తలిదండ్రులకు కూడా ఈ విషయాలు తెలిశాయి వారు అనసూయమ్మను తమ వద్దకు పంపమని అడుగుతూండేవారు గాని, విశ్వేశ్వరరావుగారు ఇష్టపడకపోవటంవల్లా, ఏనాటి కైనా దుర్గాప్రసాద్ వ్యసనాలు మాని, మంచి మార్గంలోకి వస్తాడేమోననే ఆశవల్లా, ఏమీ చెయ్యలేకపోయారు కూతురి విషయంలో పిల్లల్ని మట్టుకు తరచూ తమవద్ద విశాఖపట్నంలో ఉంచుకొంటుండేవారు పెద్దదైన శ్రీదేవి తల్లి దగ్గరే ఉండేది, కాని పదకొండేళ్ల సరళా, తొమ్మి దేళ్ల శేఖర్ తాతగారివద్ద ఉన్నారు కొంతకాలం నుంచి

శ్రీదేవి బాల్యావస్థ దాటి ఆ యేడే యువ్వనంలోకి అడుగుపెట్టింది ఆమెకు జీవితం గురించి కొద్ది కొద్దిగా తెలుస్తోంది సెకండు ఫారము చదు వుతూ, స్కూలు చదువు మానేసింది ఆడపిల్లలు చదవడం విశ్వేశ్వరరావుగారికి ఎక్కువ ఇష్టంలేదు ఇంటివద్ద ఆమెకు వీణ చెప్పిస్తున్నారు

తన చుట్టూ ఉన్న పరిస్థితుల్లో, భయం, రహస్యం, విచారం, బాధా తప్ప, సుఖం, ఆనందం అనేవి లేకపోవడంవల్ల శ్రీదేవికి దేనియందూ అంత ఉత్సాహం ఉండేదికాదు ఆమెను ఒక గొప్ప ఇంటి స్త్రీగా పెంచే బాధ్యత జయమ్మ తనపై వేసు కొంది వాళ్లు శ్రీమంతులమనీ, శ్రీదేవి త్వరలో గొప్పఇంటి కోడలు కాబోతోందనీ, అప్పుడు భర్త — అడుగులకు మడుగులొత్తుతూ ఎలా సంచరించాలో, అత్తమామల యెడల ఏవిధంగా విధేయత చూపించాలో శ్రీదేవి కెప్పుడూ చెబు తుండేది జయమ్మ ఆడ జన్మ కష్టాలు భరించ డానికే నని, తనని నిలువునా చీరేసినా, పాతేసినా, **స్త్రీ నవ్వుతూ భరించాలని బోధించేది. ఆమె మాటలు వింటూంటే, భవిష్యత్తులో కష్టా లనుభవించడానికే జీవించాలి కాబోలు ననుకొనేది** శ్రీదేవి తన కాబోయే భర్త తనని అర్ధరాత్రి నిద్రలో లేపి చావగొడుతున్నట్లూ, తనూ మహా పతివ్రతలలాగా చిరునవ్వుతో ఆ దెబ్బల్ని భరిస్తు న్నట్లూ ఊహించుకొనేది సాధారణంగా కన్యలు తమ మధుర స్వప్నాలలో కాంచే మన్మధమూర్తు లైన రాజకుమారులకు బదులు, కర్కశ స్వభావం గల రాక్షస కుమారులే ఆమెకు కలల్లో కనిపించి ఆమెని భయపెట్టేవారు యధార్థ జీవితంలో కూడా ఆమెకు తన తల్లిని తండ్రి పెడుతున్న బాధలే మగవాళ్ల స్వభావానికి నిదర్శనంగా ఉండేవి

అనసూయమ్మకు ఎంతసేపూ తను పడుతున్న కష్టాలకు సానుభూతి పొందుదామనే కాని, శ్రీదేవి యువ హృదయాన్ని విషాదంతోను, కర్కశత్వం తోనూ నింపుతున్నాననే ఆలోచన లేకపోవడంవల్ల, ఆమె శ్రీదేవిని తన దగ్గర కూర్చోబెట్టుకుని, కాపురానికి వచ్చింది మొదలుకొని తను ఎన్ని విధాల కష్టాలనుభవించింది చెప్పి, తన భర్త చేసే దురాగ్రపు పనులన్నీ చెప్పేది. ఈ యిద్దరి స్త్రీల మధ్యా శ్రీదేవికి ఊపిరి సలిపేది కాదు

పెద్ద మాటలు ఆమె మనస్సు నెప్పుడూ ఆలో చనలతో నింపుతూ ఉండేవి ఈ చికాకుల్ని మర్చి పోవటానికి ఆమెకు సంగీతం ఒక్కటే మార్గంగా కనిపించేది మేడమీద తన గదిలో కూర్చొని వీణ్త నంతసేపు సాధకం చేసేది

విశ్వేశ్వరరావుగారి దినచర్యంతా పొలాలవే గడిచి పోయేది ఆయనతో మాట్లాడేదల్లా జయమ్మే అనసూయమ్మ తన గది విడిచి బయటికి ఎప్పుడో గాని రాదు మనుమరాళ్ని ఆయన దూరం నుంచి చూడడమే గాని, దగ్గరికి పిల్చి మాట్లాడేవారు కాదు

అన్నివిధాలా శ్రీదేవి ఎక్కువకాలం ఒంటరిగా గడుపుతూ ఉండేది ఎప్పుడో గాని ఆ యింట్లో నవ్వులు విన్పించేవికాదు అది కూడా, శ్రీదేవి స్నేహితురాళ్లెవరైనా వచ్చి, ఆమెతో కొద్దిసేపు కాలక్షేపం చేసినప్పుడే వాళ్లు కూడా తరుచూ వచ్చే వారు కాదు ఎందుకంటే శ్రీదేవి ఎవరింటికీ వెళ్ల డానికి జయమ్మ ఒప్పుకునేది కాదు పెద్దింటి పిల్లలు అలా పరాయిఇళ్లకు పోకూడదని ఆమె మతం శ్రీదేవికి జయమ్మ దగ్గర చాలా భయం

తన మనస్సులోని సంగతులు ఎవరితోనైనా చెప్పుకునే అవకాశం శ్రీదేవికి లేదు పైగా ఇంత విచారకరమైన జీవితం, ఆమె హృదయంమీద మోయలేని బరువుగా ఉండేది ఆమెకు ఎక్కువగా సినిమాలు చూడడానికి కూడా అవకాశ మిచ్చేది కాదు జయమ్మ అనసూయమ్మ కెంతసేపూ తనను తన భర్త పెట్టే హింసలే గాని, ఇతర విషయా లక్కర లేదు

దుర్గాప్రసాద్ ఒకొక్కప్పుడు మంచి స్థితిలో ఉంటే, శ్రీదేవిని పలకరించేవాడు బాగా త్రాగి నప్పుడు మాత్రం శ్రీదేవిని తన దగ్గరకు రావ ద్దనేవాడు ఒకొక్కసారి శ్రీదేవి గదిలో కూర్చొని ఏవేవో కథలు చెప్పేవాడు ఆయనకు ఇంగ్లీషు సాహిత్యమంటే వెర్రి అభిమానం శ్రీదేవి చదువు కుంటే బాగుండు ననేవాడు దొరల గురించీ, దొర సానుల గురించీ ఏవో కబుర్లు చెప్పేవాడు అలా మంచిగా మాట్లాడుతూనే శ్రీదేవి—తల్లి ప్రస్తావన వస్తే **కోపంతో మండిపడేవాడు. ఒక్క తన తల్లి**

శ్రీదేవి

విషయంలో తప్ప, తక్కిన వాటన్నిటిలోనూ తన తండ్రి ఎంతో మంచివాడనుకుంటూ ఉండేది శ్రీదేవి

తండ్రి మనసులో ఉద్దేశం లేనప్పుడూ తనకు సరిగా బోధపడలేదనుకొనేది శ్రీదేవి. అనసూయమ్మ తన భర్త తనకు బిడ్డల్ని కూడా దూరం చెయ్యాలని చూస్తున్నాడని అనుమానపడేది. తండ్రి కూతుళ్ళు మాట్లాడుకోవడం ఆమె సహించలేక పోయేది. తన భర్తంత దుర్మార్గుడు ఈ ప్రపంచంలో లేడనీ, ఆయనకు లేని దురలవాట్లు ఈ ప్రపంచంలో లేవనీ గంటలకొద్దీ కూతురికి బోధ పర్చేది. శ్రీదేవి మనసుకు కూడా, తను తండ్రితో మాట్లాడడం తల్లికి ఇష్టం ఉండదని తట్టింది

ఈ ఆలోచన ఆమెకు చాలా బాధ కలిగించేది. ఎందుకంటే, రెండు మూడు సార్లు తనతో తండ్రి మాటాడిన తరువాత, తనంటే తండ్రికి కొంచెం అభిమాన మున్నదని శ్రీదేవి పసిగట్టింది. ఆనాటి రాత్రి శ్రీదేవి పక్కమీద పడుకొని ఎన్నో భవిష్యత్తుకు సంబంధించిన—ఆశాసౌధాలు నిర్మించింది. తను బాగా తండ్రి దగ్గర చనువు సంపాదించాక తండ్రిని ఒక దారిలోకి తీసుకురావాలనుకుంది. అతనిచేత తాగుడు మానిపించాలి! అమ్మని కొట్టనియ్యకూడదు. ఎక్కడికీ వెళ్ళనియ్యకుండా అతన్ని ఇంట్లోనే ఉండమనాలి! ఇలాంటి ఆలోచనలెన్నో చేసింది కాని మరునాడే, తల్లి తనకు తండ్రితో ఎక్కువ మాట్లాడద్దని చెప్పడంతో శ్రీదేవికి తన ఆశాసౌధాలన్నీ కూలిపోయినట్లయింది తను ఏదో సాధించాలని ఆవేశపడే తత్వమామెది కాని, తలిదండ్రులిద్దరి మధ్యా తను మరింత నలిగిపోతోందే కాని, ఏమీ చెయ్యలేక పోతోంది

ఒక్కొక్కప్పుడు తల్లిలో ఆమె చెప్పే 'లోపాలు' కన్పించేవి అనసూయమ్మలో ఓర్పు చాలా తక్కువ. భర్తతో ఆమె ఎప్పుడూ కళ్ళె విరిచి పొయ్యిలో పెట్టినట్లు మాట్లాడేది తన కనవసరమైన విషయాల్లో కూడా జోక్యం కలిగించుకొని భర్తను నొప్పించేది ఆమెకు భర్తమీద ఏదో పగ ఉందేమో నని వినేవాళ్ళ కనుమానం వేసేటట్లు మాట్లాడేది భర్తతో. ఇద్దరిమధ్యా కలహం రావడానికి ఆట్టే సేపు పట్టేది కాదు

తండ్రికి నచ్చచెప్పటం సులభమేమో కాని, తల్లికి నచ్చచెప్పటం కష్టమని శ్రీదేవి గ్రహించింది. దుర్గాప్రసాద్ ఆ యింటికి వచ్చాడంటే ఇంట్లో వాళ్ళందరి గుండెలూ, ఏమి అఘాయిత్యం చేస్తాడో అని ఆతృతతో కొట్టుకొంటూండేవి అతను ఇంట్లో ఉన్న ఘడియలు, అందరికీ ప్రాణాంతకంగా ఉండేవి కాని మళ్ళీ అందరూ అతని రాక కెదురు చూస్తూనే ఉండేవారు ప్రతివారికీ అతను ఆ యింటికి దూరమవడం ఇష్టంలేదు అతను వస్తూ, వెళ్తూ ఉంటేనే ఇంటి ప్రతిష్ఠ నిలబడుతుందని వారి విశ్వాసం

పైకి చూస్తే వారిది గొప్ప కుటుంబం! విశ్వేశ్వరరావుగారు, అంత వార్ధక్యంలోనూ కోర్టుకు హాజరయితే రోజుకు వంద రూపాయలు పుచ్చుకుంటాడు ఎలా లేదన్నా ఆయనకు లక్షకు పైగా ఆస్తి ఉంటుంది. మేడా, కారూ, నౌకర్లూ మొద

లైన హోదాలన్నీ ఉన్నాయి ఇంచుమించు ఎగువ మధ్యతరగతి కుటుంబ మనవచ్చు వారిది కాని ఆ ఇంట్లో ఒక్కరికీ మనశ్శాంతి అనేది లేదు సంతృప్తి లేదు అలాగాజనంకన్నా అధ్వాన్నంగా, భార్యాభర్తలు పోట్లాడుకుంటారు తండ్రీ కొడుకులు ద్వేషించుకుంటారు

అనసూయమ్మ గాయం మానడానికి పది హేను రోజులు పట్టింది ఈలోగా దుర్గాప్రసాద్ ఆ యింటికి రెండుసార్లు వచ్చాడు కాని భార్యతో మాట్లాడలేదు తండ్రితోనూ, శ్రీదేవితోనూ మాట్లాడి వెళ్లిపోయాడు రానురాను శ్రీదేవిమీద కొడుకు శ్రద్ధ చూపిస్తున్నాడని విశ్వేశ్వరరావుగారు గ్రహించారు

తల్లి గాయం పూర్తిగా మానిపోయిన తరువాత, ఒకనాడు శ్రీదేవి జయమ్మ గదిలోకి వెళ్లే సరికి, జయమ్మ ఎవరో ఒక కొత్త స్త్రీతో మాట్లాడుతూండడం చూసింది ఆమెకు నలభై ఏళ్లుంటాయి వట్టుచీర కట్టుకుంది మొగాన్ని బొట్టు లేదు గాని, వంటినిండా ఆభరణాలు చాలా ఉన్నాయి నల్లగా ఉన్నా, చక్కని కనుముక్కు తీరామెది జుట్టు ఒర్మాముడి వేసుకుంది

“రామ్మా! శ్రీదేవీ! ఈవిడ నీకు అత్తయ్య అవుతుంది” అని జయమ్మ శ్రీదేవితో అని, మళ్లీ ఆ మాతన స్త్రీవైపు తిరిగి “ఇది నా మేనల్లుడి పెద్ద కూతురే, సుభద్రా!” అంది

ఆ స్త్రీ శ్రీదేవిని నవ్వుతూ పల్కరించింది “మేము మీ కిన్నాళ్లూ దూరంగా ఉండేవాళ్ల మమ్మా అందుకని మీ రెవరూ నన్ను ఎరుగరు ఇకనుంచీ మేము ఈ ఊళ్లోనే ఉంటాం మా ఇంటికి నువ్వు రావాలి” అంది ఆమె శ్రీదేవి “అలాగే” అంది

జయమ్మ, “నాకూ వంట్లో బాగుండటం లేదే డాక్టర్లు మందులిస్తూనే ఉన్నారు కాని ఏం లాభం? ఈ పసిపిల్లల గురించేబెంగగా ఉంటుంది. సమాయ వట్టే అమాయకురాలు అన్నయ్య కోర్టు కెళ్లడం మానడు. ఇంటి విషయాలు పట్టించుకోడు దుర్గానికి ఎంతసేపూ వాడి స్నేహితులూ, వాడి సరదాలే గాని, పెళ్లీడు పిల్ల ఇంట్లో ఉందనే ధ్యాసే లేదు ఎటొచ్చీ నే నొక్కర్తినే పిల్ల గురించి దిగులుపడాలి ఆ దిగులుతో అన్నం కూడా సయించదు మనవి పెద్ద కుటుంబాలు కట్నం ఎంతైనా పోసి మంచి సంబంధం తేవాలని చూస్తాం కాని, అలాటి ఇలాటి సంబంధం పనికి రాదు కదా! పిల్లను చూస్తున్నావు కదా బంగారు బొమ్మ! వీణ నేర్పిస్తున్నాం నీ ఎరికలో మంచి సంబంధ మేదైనా దొరికితే చూసిపెట్టు” అంది సుభద్ర అనే స్త్రీతో జయమ్మ ప్రక్కమీద కూర్చొని మాట్లాడుతోంది ఆమె మంచం ప్రక్కన ఒక పేము కుర్చీలో సుభద్రమ్మ కూర్చొని ఉంది శ్రీదేవి, జయమ్మ మంచం ప్రక్కన మరొక కుర్చీలో కూచుంది

జయమ్మ చెప్పిన మాటల్లో తక్కినవి నిజమైనా కాకపోయినా, శ్రీదేవి బంగారపు బొమ్మ అన్నమాట అక్షరాలా నిజం అని అనుకొంది సుభద్రమ్మ ఎందుకంటే శ్రీదేవి శరీరచ్ఛాయ, పదహారో వన్నె బంగారపు ఛాయ కోలమొహంతో, సన్నని నడుముతో శ్రీదేవి అందం, ఆమెను చూచిన స్త్రీ పురుషుల నెవరినైనా ఇట్టే ఆకర్షిస్తుంది సుభద్రమ్మ, తను చాలా ఊళ్లు తిరిగి చాలామంది మనుష్యులను చూసింది కాని, ఇంత అందమైన పిల్ల నెక్కడా చూడలే దనుకొంది అసలే ధనవంతుల బిడ్డ; అందులో చాలా అందమైనది అలాంటి శ్రీదేవికి పెద్ద జమీందారీ సంబంధమో ఏ కలక్టరో, జడ్జియో రావాలి గాని, సామాన్యపు సంబంధం రాదనుకొంది

“అయ్యో! ఎంతమాట అత్తయ్యా! తప్పకుండా మంచి సంబంధం చూడాలి. ఈ భూముల సంగతేదో తేలాక, నేనే స్వయంగా మన బంధువుల్లో వాళ్లింట్లూ తిరిగి, మంచి పెళ్లికొడుకుని తీసుకువస్తాగా” అంది సుభద్రమ్మ. ఆమె మాటల్లో ఆత్మవిశ్వాసం హెచ్చు

“నువ్వంతటి దానివేనే! లేకపోతే మీ ఆయన చనిపోయినా, నీ సంసారాన్ని నువ్వే చక్కదిద్దుకుంటున్నావు మీ మరిది నీకు సాయంగా ఉంటాడా?” అని నవ్వుతూ అడిగింది జయమ్మ

“ఏం సాయంలే అత్తయ్యా ఇంటిపని గాని బైటపని గాని ఒక్కటి చేతగాదు పాపం, బి ఏ. మొదటి సంవత్సరం చదువుతూంటే వాళ్లన్నయ్య పోయారు మరి చదువు చెప్పించడం నా వశం కాలేదు రైతులు ఈ రెండేళ్లూ డబ్బివ్వక పోవటం వల్ల, కొంత బంగారం అమ్మితే గాని కుటుంబ పోషణ జరగలేదు ఇక అతనికి చదువెలా చెప్పిస్తాను ఈ సంగతులు తేలితే ఈ ఊళ్లో కాలేజీలో చదివిద్దామని ఉంది అతను, మమ్మల్ని పోషించడాని కేదైనా ఉద్యోగం చేస్తా నంటాడు నేనే వద్దంటున్నా” అంది సుభద్రమ్మ

“అవునులే పాపం చిన్నప్పటినుంచీ అతన్ని ముద్దుగా పెంచావు! భూముల గురించి దిగులు పడకు అన్నయ్య సంగతి నీకు తెలుసుగా కేసు పట్టాడంటే నెగ్గాడన్నమాటే” అంది జయమ్మ

“ఆ ఆశతోటే ఇక్కడి కొచ్చాను ఇక బాబాయిదే భారం” అని సుభద్రమ్మ లేచి వెళ్లడానికి ఉద్యుక్తురాలయింది ఆమెను సాగనంపడానికి శ్రీదేవి లేచింది జయమ్మ శ్రీదేవితో “అత్తయ్యని మీ అమ్మ దగ్గరికి తీసుకెళ్లమ్మా నౌకరుతో చెప్పి నా కొక గ్లాసెడు వేడినీళ్లు పంపించు మందు తీసుకోవాలి” అంది (సశేషం)

అన్ని వస్తువులు వాటిమీదగా పోయినప్పుడు బాధ కలుగుతుంది ఆ అనుభూతి, తత్ఫలితంగా ఏర్పడే బాధా అన్యోన్య సంబంధం పొంది, మనస్సులో ఆహారానికీ, బాధకీ ఒక అవినాభావ సంబంధం ఏర్పడుతుంది. వాటికి సంబంధించిన అంగములు మార్పులు చెందుతవి ఈ పరిస్థితిని “కండిషన్డు రిఫ్లెక్సు” (Conditioned reflex) అంటారు. ఇందువల్ల పైలోరస్ ప్రదేశంలో అల్సరు ఏర్పడ్డప్పుడు పైలోరస్‌లోఉండే స్ఫింక్టరు (Sphincter) బిగుసుకుపోతుంది ఈ స్ఫింక్టరు ఉంగరంవంటి ఆకృతి కలది ఇది బిగుసుకుపోయినందున ఆహారం జఠరాశయంలోనుంచి డుయోడినంలోకి పోదు అందువల్ల కడుపులో ఆహారం మామూలుగా ఉండవలసిన కాలంకంటె—సాధారణంగా మూడున్నర గంటలు ఎక్కువగా ఆహారం కడుపులో ఉంటుంది అది వాంతిఅయిపోతే సరేసరి. లేకపోతే జఠరాశయం హృదయాంతంలోఉండేస్ఫింక్టరూబిగుసుకుపోతుంది. జీర్ణ ఫలితంగా వాయువులు ఏర్పడి పొట్ట ఉబ్బుతుంది అప్పుడు జఠరాశయ కుడ్యం సాగి, విపరీతమైన బాధ కలుగుతుంది ఇలాగే సంయోగం బాధాకరమైనప్పుడు,సంయోగావయవములలో దుస్సంకోచం కలగవచ్చును బహిష్టు బాధాకరమైనప్పుడు, బహిష్టు రావడమే వెనకబడి పోవచ్చును. బహిష్టుకు ముందు

మనమూ-మన దేహస్థితి

17 వ పేజీ తరువాయి


దుస్సంకోచంవల్ల బాధ ఆరంభం కావచ్చును జఠరాశయంలో అల్సరున్నదో, లేదో, ఉంటే ఏ ప్రదేశంలో ఉన్నదో నిర్ణయించడానికి చేసే పరీక్షలలో ఈ శరీరధర్మము చాలా ఉపయోగపడుతుంది

ఈ విధంగా పైలోరస్‌లో స్ఫింక్టరు దుస్సంకోచం పొందినందున ప్రేగుల్లో జరిగే జీర్ణ కార్యము సరిగా జరగదు విధిగా మలబద్ధకం ఏర్పడుతుంది

పై లక్షణములనుబట్టీ, వాంతిలో రక్తం ఉన్నప్పుడూ జఠరాశయంలో అల్సరు ఏర్పడిందని ఏ పరీక్షలూ లేకుండానే నిర్ణయించవచ్చును కాని, అల్సరు లోతై,దీర్ఘమైనప్పుడు బేరియం అనే లోహ చూర్ణం నీళ్ళలో కలిపి, తయారు చేసిన జావ త్రాగించి, ఎక్సురే పటాలు తీస్తే అల్సరువల్ల ఏర్పడిన గుంటలోకి బేరియం చొచ్చుకుని అల్సరున్న ప్రదేశం తెలుస్తుంది అయితే, అల్సరున్నప్పుడల్లా ఈ విధంగా తెలియదు ఈ పరీక్ష చేయడం డాక్టర్ల పని తమ రోగ లక్షణముల అర్థమును తెలుసుకొని డాక్టరుకు తెలియజేయడమూ, కొన్నిలక్షణములు ప్రమాదకరములనితెలుసుకుని వెంటనే తగిన వైద్య సహాయము పొందడమూ మాత్రమే రోగుల పని.

బహుకాలం నిర్లక్ష్యం చేస్తే అల్సరు, అంతకంతకు లోతై, జఠరాశయం గోడలో రంధ్రం ఏర్పడి ప్రాణాపాయం ఏర్పడవచ్చును ఇలా ఏర్పడినప్పుడు కొన్ని గంటలలో శస్త్ర చికిత్స జరిగి, ఆ రంధ్రం మూయకపోతే ఆ తరవాత ఎంత సమర్థుడైనా ఆ రోగిని రక్షించలేడు.

పైలోరస్ బిగుసుకుపోయినప్పుడు వాంతి విధిగా ఏర్పడుతుంది ఆ వాంతి చిమ్మి కొట్టినట్లుగా చాలా దూరం పోతుంది జఠరాశయం నిర్విరామంగా తరంగచలనం చేస్తూ ఉండే అంగము. అందువల్ల విశ్రాంతిలేని అంగము అందులో అల్సరు ఏర్పడితే,ఆ అల్సరు శరీరంలో ఇతర పుళ్లలాగా దానంతట అదే మానిపోదు అందుకు దీర్ఘకాలం చికిత్స అవసరం. ఆ చికిత్సలో రోగి ఆహార నియమములు, విధానములు అతి ముఖ్యమైనవి జఠరాశయ ప్రణములూ, డుయోడినం ప్రణములను నిరూపించే విధానములూ, నివారణ విధానములూ ఒక్కటే జఠరాశయ ప్రణములు ఏర్పడడంలో మానసికస్థితికి అత్యంత ప్రాధాన్యము ఉన్నది డుయోడినం అల్సరును కూడా చర్చించిన తరవాత వీటి నిరూపణ, నివారణ వివరంగా చర్చిస్తాను ★



వక జక గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.



ఉత్తమ చికిత్స
ఏ కారణాలచే
నైనా ధాతునష్ట
గెంది, దాంపత్య
సౌఖ్యంఅనుభవిం
లేనివారు వెంటనే
15 నయా పైస

స్టాంపుల తో వ్రాయండి


డా॥ ఎ పూర్ణచంద్రరావు,
NDFNFU (Ceylon)
సెక్సు స్పెషలిస్టు
నాగేశ్వరరావు పంతులు రోడ్డు,
గాంధీనగరం విజయవాడ-3

గులాబీ పూల వర్షం

ఒక పౌను గులాబీల నూనె తయారు చేయుటకు సుమారు 4000 పౌనుల గులాబీ పువ్వులు కావాలి. కాని మనోల్లాస కరమైన గులాబీ పూల వర్షం వలె హాయి గొలుపుటకు మీకు కావలసిందల్లా ఒక గోద్రెజ్ నం. 1. సబ్బు బిళ్ల. గులాబీల మనోహరమైన కమ్మని పరిమళము దివ్యముగా తిరిగి వెద జల్లు కోటడి సబ్బులలో రాజా యనదగు ఈ సబ్బు యందు యంత్ర మూలమున ఇమడ్చ బడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతో పాటు ఈ మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు యందలి సాంప్రదాయంగా పరిశుభ్రపర్చునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధిబొందింపజేసినవి.





గోద్రెజ్
నం. 1. టాయిలెట్ సబ్బు
పెద్ద — సైజ

అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశి



గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నము

హోరబాటా? - గ్రహపాటా?

21—వ పేజీ తరువాయి

ప్రిన్సిపాల్‌గారు పరిచయంచేస్తూంటే అందరూ విచిత్రంగా నవ్వారు— ఆ నవ్వునాలిటేవి చూపి కాబోలు !

అది గుండుగారి మొదటి క్లాసు కాబోలు— సూటులు వెగళ్లేదు కాసేపటికి మాటలు పెగిలినా, నత్తినత్తిగా వెలువడ్డాయి అంతా నవ్వుతున్నారు ఎగతాళిగా అతను బాగా వణికిపోతున్నాడు. శరీర మంతా చెమటలుకారుతున్నాయి. దుస్తులు తడిసిపోయాయి అతని పాంటు కూడా బాగా వణికిపోతోంది .... దానితో అందరికీ చులకనయి పోయాడు బాగా అవును మరి ! క్లాసులో అందరూ తనకన్నా పెద్దవారు ! అందులో అల్లరిమూక— అంతేకాకుండా తన నవ్వునాలిటే మరీ తమాషా ! . అందులో మొదటిక్లాసవడంవల్ల చెమటలు పోయడం వణకడం, వగైరాలు జరిగాయి— ఇంత జరిగింతర్వాత చులకనై పోవడంలో ఏముంది? .... ఇటీజ్ బట్ నాచురల్ !

ఆయనకు 'గుండు' అనే పేరు స్థిరమై పోయింది

ఆయన 'గుండు'ను గురించి కథలుకూడా చాలా వెలువడ్డాయి — పత్రికల్లో కాదులెండి ! బోర్డు మీద ! ఉద్యోగంవస్తే దేవుడికి తల యిస్తానని మొక్కుకున్నాడని కొందరూ అతనెవర్నో ప్రేమించి తన ప్రేమ సఫలమైతే తల యిస్తానని మొక్కుకున్నాడని కొందరూ . ఏం తోచనప్పుడు వాదించుకొనేవారు.

అమ్మాయిలు కూడా 'గుండుగారి క్లాసు' అని ముద్దుగా అనడమే గాని, 'ఇంగ్లీషు క్లాసు' అనడం ఎప్పుడూ వినలేదు నేను!— పాపం మరీ అంత తేలికై పోయారు గుండుమాష్టారు !

ఆయన ఉద్యోగంలోచేరి పక్షం రోజులు దాటినా ఆయన వణుకు తగ్గలేదు ! ఎంతైనా మనిషికదా పాపం— ఆయన మానకపోతే పోనీ, ఆయన ప్యాంట్, అఫ్టరాల్ జడపదార్థము—కూడా వణకు మానలేదు ఒట్టు ! .... రామరామా ఆయన క్లాసులంటే అబ్బాయిలకే కాక ప్రీయూనివర్సిటీ అమ్మాయిలకు కూడా బహు చులకనై పోయింది. ... వాళాంటివారు కొంతమంది జాలిపడ్డారు ! కానీ ఏం చెయ్యగలరు ?

పాపం 'మురళీ'కి— అంటే గుండుగారికి ఏం తోచలేదు — ఏంచెయ్యాలి? తను పాఠం కూడా బాగానే చెబుతున్నాడే? మరెందు కీ విధంగా గేలి చేస్తారు తనని? తోటి ఇంగ్లీషు మేష్టారు పురుషోత్తంగారిని "చెంబిస్త్రీ" అన్నట్టు తనను కూడా "వరుపిస్త్రీ" (వరుపు+ఇస్త్రీ) అని గానీ ఏదైనా అంటారేమోనని అద్వాన్నుగా భయపడి ఎప్పుడూ గుడ్డల ఇస్త్రీ విషయంలో చాలా జాగ్రత్త తీసు కొంటున్నాడు

ఇప్పుడు పై రెండు మాటలు కొంతమందికి క్రొత్త మాటలని భావిస్తూ ఈ వివరణ చేస్తున్నాను—"చెంబిస్త్రీ" అంటే తడిఅంటని చెంబులో తగినన్ని నిప్పులు పోసి, ఇస్త్రీపెట్టె బదులు ఆ చెంబుతో స్వయంగా ఇస్త్రీ చేసుకొని పొదుపు చెయ్యడం! అందరికీ అర్థమైందనుకొంటాను! ఇంక "వరుపిస్త్రీ" అంటే—మాయకుండా మడత లుమాత్రం పోయిన గుడ్డల్ని, స్వంతంగా ఉతుక్కున్న గుడ్డల్ని సరిగ్గా కావలసిన విధంతో మడిచి వరువుక్రింద ఉంచడం ఇది మీకు సరిగ్గా అర్థం కాకపోతే పైన చెప్పినవిధంగా చేసి చూడండి! బాగా తెలుస్తుంది !

ఒకనాడు తెల్లవారు జామున ఒక మంచి ఐడియా తట్టింది అతని చిన్నబుర్రకి . ఐడియా రావడమేమిటి—వెంటనే లేచి, మొహం కడుక్కుని, కాఫీ హోటలుకెళ్లి తనకు తాను పెద్ద పార్టీ చేసుకొని, అభినందించుకొని, యిన్నాళ్లా ఆ అయిడియా రానందుకు కొద్దిగా తన తలమీద కోపగించుకొని ఒక మొట్టికాయ యిచ్చి, ఒక మంచి రెడీమేడ్ షాపుకు వెళ్లి, అరడజను సూట్లూ, పావుడజను కోట్లూ, ముప్పావుడజను 'టై'లూ వాల్గు 'శా'లూ కొనుక్కుని రిక్షాలో వేసుకుని యింటికి వచ్చాడు

తొమ్మిది గంటలకల్లా సూటూ, బూటూ వేసు కొని 'ట్రిమ్'గా తయారయ్యాడు. అన్నింటికన్నా అందంగావున్న టై తీసుకొని వాలుగిళ్లవతలవున్న 'చెంబిస్త్రీ' (పురుషోత్తం) గారితో కట్టించు కొన్నాడు — అందమైన గుండుతోటీ, పసందైన దుస్తులతోటీ, అందంగా ఆనందంగా దర్జా ఒలి కిస్తూ క్లాసుకు వచ్చాడు కానీ, పాపం, ఆ ఆనందం క్షణికమై పోయింది ! కారణం— క్లాసులో అడుగుపెట్టగానే పెద్దఎత్తున పిల్లిఅరుపులూ, కుక్కమొరుగులూ, పిట్టకూతలు ఆరంభమయ్యాయి. ఆ గంటంతా చాలా గొడవగా గడిచింది. ఎందుకో అర్థం కాలేదు! ఇన్నాళ్లూ— ఎప్పుడూ యింత గొడవ చేయ్యలేదు ! ఇవాళెందుకు చేస్తున్నారు ? అదీకాక తనిప్పుడు సూటుకూడా వేసుకొని వచ్చాడే! . ఎందుకింత గొడవ చేస్తున్నారో ఎంత ఆలోచించినా తెలుసుకోలేకపోయాడు

రెండవ గంట ఖాళీ— మళ్లీ మూడవ గంట వచ్చింది మొదటి గంట అవడంతోటే రెండో వింగ్‌లోఉన్న ప్రిన్సిపాల్‌గారి గదివైపు నడిచాడు ఈయన 'కారిడర్'మీద నడుస్తుంటే అంతా విచిత్రంగా చూశారు అతనూ అది గమనించి సిగ్గుపడ్డాడు అసలు కోటూ, టై అలంకరించుకోడం ఇది ప్రథమంకదూ! అల్లాగేఉంటుంది కొత్తల్లో ! రామరామ అలవాటై పోయింది ... ప్రిన్సిపాల్‌గారి గదిలోకి నడిచాడు, విష్ చెయ్యగానే ఎవరో క్రొత్త వ్యక్తనుకున్న ప్రిన్సిపాల్ గారు— "ఓ! యూ మిస్టర్ మురళీధర్‌రావ్ ! అన్నారు నవ్వుతూ— 'గుండూ'రావు యింగ్లీషు కామిక్ పిక్చర్స్‌లో కామెడియన్‌లా కన్పించాడల్లే ఉంది— ఆయనక్కూడా చచ్చేలా నవ్వువచ్చి తల దించుకుని మరీ నవ్వాడు అంతలో ఫోన్‌కాల్ రావడం వల్ల ఆ నవ్వుకు అంతరాయంకల్గింది ప్రిన్సిపాల్‌గారి పొట్ట చెక్కలై పోకుండా రక్షించింది 'ఫోను' ఆపద్బాంధవిలా ! గుండూరావు సిగ్గుపడి పోయాడు— పాపం ! ..

మూడోగంట ఇంకో క్లాసుకు వెళ్లాడు అది ప్రసాద్—వాళ్ల క్లాసు—అంటే ఫస్ట్ యూ పీ వెళ్లగానే యథాప్రకారం గొడవ చేస్తున్నారు కొంత మంది బోర్డువైపు చూసి నవ్వుకోడం గమనించి బోర్డువైపు తిరిగాడు

"గుండూవాలా జిందాబాద్ ! సూట్‌వాలా జిందాబాద్ ! !

గుండూ వర్థిల్లాలి !..... సూటూ వర్థిల్లాలి !"

పొరబాటా? - గ్రహపాటా?

అవి గీతం రాసి ఉంది హడలిపోయాడు. ఆ గీతం క్రింద కుడివైపున 'జెట్ ఫైటర్' అని సంతకం చేశారెవరో.

"జెట్ ఫైటరంటే ఎవరో తనకు బాగా తెలుసు! తన క్లాసులో—అంటే ఫస్ట్‌యియర్ పీ క్లాసులో ఐదడుగుల రెండంగుళాల ఓ నవనాగరిక యువతి! 'అబ్బ! పేర్లెంత అందంగా ఉన్నాయి!" అనుకుంటారు ఎవరైనా—అసలు పేరు 'లత' ఇంకో పేరు 'జెట్‌ఫైటర్' కట్టుబొట్టూ ఫ్యాషన్‌బుల్‌గా బావుంటుంది నడకా బావుంటుంది. చేతులు తామరతూడులైతే బాగుండేదే కానీ, ఆమె శరీరమే తామర తూడులా ఉంటుంది! తెల్లటి ఛాయగల కోలమొహం! ఆ మొహాన్ని కాసేపు చూస్తే కళ్లనొప్పివస్తుంది కారణం ఆమె ధరించే ముక్కుపుడక! అది కంటి గుడ్లను పొడిచివేస్తున్నట్టు కన్పిస్తుంది నవనాగరికులకు? "ఇంత ఫాషన్ మారైన జెట్‌ఫైటరు ఇంకా యెందుకు ఈ పాత కాలపు ముక్కుపుడక ధరిస్తుంది?" అని ఆశ్చర్యపోయారు కొంతమంది! పోయి ఓ డిటెక్షన్ కమిటీని యేర్పాటుచేసుకొన్నారా కావలసినవారు. కొన్నాళ్ళ పరిశోధన సాగింది చివరి కోనాడు కనుక్కొన్నారు కారణం— జెట్‌ఫైటర్ కో పాతకాలపు బామ్మఉందనీ, ఆవిడ ప్రోద్బలంవల్ల ఈ ముక్కుపుడక ధరించవలసివస్తోందని, బామ్మ ఎప్పుడు ఎయిర్ కండిషన్డ్ 'టికెట్' బుక్‌చేసుకుంటుందా అని 'జెట్' నిరీక్షిస్తుందనీ అసలు విషయం విడమరచి చెప్పాడా పరిశోధన బృందనాయకుడు

మొదట్లో ఓనాడు గుండురావు ఆమెను వెనకనుంచి చూసి, 'చాలా అందంగా ఉందే! హంసగమనమంటే యిదే కాబోలు' అనుకున్నాడు మరోనాడు లాంగ్ షాట్‌లో చూసి వెంటనే ప్రేమించేశాడు— 'ఆలస్యం అమృతం విషం' అని ఆమెను తన దాసిగా కాదుకాదు తన దానిగా చేసుకోలేకపోతే ఇంకెందుకీ లెక్చరరు బ్రతుకు? అని నిశ్చయం చేసుకున్నాడు ఒకనాడు ఆ అమ్మాయిని క్లోజప్‌లోనికి రానిచ్చి మరీ చూశాడు అతనికి షాక్‌కొట్టినట్టయింది నవనాడులు కృంగిపోయాయి! కొయ్యబారి పోయాడు! రోజా ఫస్ట్‌యియర్ పీ క్లాసులో మొదటి బెంచీలో కన్పించే భయంకరమైన ముక్కుపుడక, తర్వాత ముక్కు, కళ్ళు, తర్వాత నొసలు, ఆ తర్వాత పూర్తి మొహం క్రమంగా జ్ఞాపకానికొచ్చాయి "హల్లో లక్ష్మణా! ఈ పిల్లా దుర్భరం! హాయిగా పెళ్లి మానుకొంటే నయం! గుడ్‌గాడ్!' అని బాధపడిపోయాడు. తను పొరబాటుగా ప్రేమించేసిన ఉదంతం జ్ఞాపకంవచ్చి చిరునవ్వు నవ్వుకొన్నాడు. మళ్లీ ఈ లోకానికి రాగానే అంతా గొడవచేస్తూండటం గమనించాడు ఎలాగ వాళ్లని వశపరుచుకోవాలో తెలీలేదు పగవాళ్లకుకూడా ఈ పంతులు ఉద్యోగం వద్దనుకున్నాడు! మరీ అంత డిసప్పాయింటయిపోయాడు మనిషి!

ఒకనాడు కొంతమంది సహోధ్యాయులు చదరంగం ఆడుకొంటుండగా ప్రవేశించాడు మురళీ స్టాఫ్ గదిలోకి

'ఏమండీ! మీ క్లాసులెలా ఉంటున్నాయి!' ఒకాయ నడిగాడు

వారితో తన బాధలు చెప్పుకుని హృదయభారం తగ్గించేసుకోడం ఉత్తమమేమో! తీరా చెప్పబోగా అభిమానం మొలకెత్తి సిగ్గుమొగ్గ తొడిగింది

"పర్వాలేదు చెప్పండి! అందరూ ఓనాడు ఇటువంటివి అనుభవించినవారే!...."

"నిజమేనేమో!" అనుకొని, "ఐతే ఈ ఐవన పూర్ణయ్యగారుకూడా యిదివరకు చాలా అనుభవించిన వారేనా?" అని ఆశ్చర్యపోయి, "ఐతే నేనేమీ సిగ్గుపడక్కర్లేదన్నమాట?" అని నిర్ధారణ చేసుకొని, "ఏంలేదండీ! నేను రోజూ మాటు వేసుకొంటున్నా, ఆఖరికి యూనివర్సిటీ వాళ్ళకూడా కేర్‌చెయ్యడం లేదండీ!" అన్నారు.

అందరూ నవ్వారు!

అప్పుడే స్టాఫ్ గదిలోకి వచ్చిన ప్రతాపరావు అనే రౌడీ కుర్రాడు (అతనంటే 'గుండు'కు చాలా భయం) విన్నాడు తనక్కడికి ఎందుకు వచ్చాడో మరచిపోయి, నవ్వుకుంటూ ఈ విషయం గురించి (దుర్) ప్రచారం చెయ్యడానికి కాళ్లు హడావిడిగా, వెళ్లిపోయాడు గుండు అది గమనించి హడలిపోవడంలో మిగతావారంతా తనను గురించి ఎగతాళిగా నవ్వుకున్నారన్న విషయం గమనించలేకపోయాడు పాపం!

గుండు పూర్తిగా పోయి, తన ఒరిజినల్ రింగులు వచ్చినా, అతని 'గుండు' నామధేయం చిరస్థాయిగా ఉండిపోయింది; చిరంజీవులకు చావు లేనట్టుగా

* * *

క్రిస్ట్‌మస్ సెలవులనంతరం మళ్లీ కాలేజీ తెరిచారు

ఒకనాడు సాయంత్రం తన చిన్ననాటి స్నేహితుడు 'బాబు' వచ్చాడు 'మురళీ' యింటికి బాబూ, మురళీ కాలేజీలో చదివే రోజుల్లో ఒకే గదిలో ఉండేవాళ్ళు యూనివర్సిటీలో చదివే రోజుల్లో కూడా ఒకే గదిలో ఉండేవాళ్ళు. చిన్ననాటినుండీ స్నేహితులుగా ఉన్నారు ఇక వారి స్నేహానికే అంతరాయమూ లేదు ఉండదుకూడా?

పూర్తిగా మురళీకి వ్యతిరేకంగాఉండే 'ఫిజిక్' బాబుది ఆరడుగుల ఎత్తు! మంచి ఛాయ చాలా అందంగా ఉంటాడు; బాగా బలవంతుడు. మురళీ కన్నా మూడేళ్ళు పెద్దవాడు— 'డిబేట్స్'లో బాగా బహుమతులు వచ్చేవి. ఎంతమందిలోనన్నా తడుముకోకుండా మాట్లాడుతాడు. అటువంటి శక్తి తనకు లేకపోయినా, అటువంటి స్నేహితుడున్నాడని మురళీకి గర్వం! ప్రస్తుతం బాబు ఫిజిక్స్ లెక్చరరుగా ఉంటున్నాడు గుంటూర్లో "లెక్చరరు ఉద్యోగమంత హేయమైన ఉద్యోగం యింకోటి లేదు!" అంటాడు బాబు కానీ మురళీ దాన్ని ఖండిస్తూ "పగవారికికూడా యీ లెక్చరరుగిరీ వద్దురా భగవంతుడా!" అంటాడు.

'బాబు'పూర్తి పేరేమిటో నాకు జ్ఞాపకం లేదుగానీ, కొండవీటి చేంతాడులా చాలా పొడుగ్గా ఉంటుంది అంతపేరు పిలవ లేక, అదీకాక అతని పేరులో ఇంగ్లీషు 'ఆల్ఫ బెట్' (అక్షరమాల) అంతా రావడంవల్ల, అందరూ కలిసి అతనికి 'ఆల్ఫబెట్ బాబు' అనిపేరు మార్చారు— బాబు యూనివర్సిటీలో చేరగానే తన పేరు అందరికీ చెప్పాక, **'బాబు'మాత్రం ఉంచుకొని మిగిలినవన్నీ కొట్టే**

హారబాటా?
గ్రహపాటా?

యించాడు. అది గుర్తుకు వచ్చి నవ్వుకున్నాడు మురళీ.

"ఏమిట్రా నవ్వుకుంటున్నావ్ ?" అడిగాడు బాబు

చెబితే తంతాడేమో అని భయమేసి, "ఏం లేదురా !"అని దీనంగా మొహంపెట్టి తన గోడు పూర్తిగా విన్పించాడు మాటమారుస్తూ "విమోచన మార్గమేదైనా చెప్పరా బాబూ !" అడిగాడు మురళీ.

బాబు తనివితీరా నవ్వి "ఓస్ ! యింతేనా ?" అన్నాడు

"లెక్చరర్లెప్పుడూ పిల్లల్లో మంచివాడని పేరు సంపాదించుకోవాల్రా ముందు ! ఆ తర్వాత పాఠాలు చెప్పడంలో దిట్ట అనుపించుకోవాలి ! .. అసలు మొదటిరోజున వెళ్లేటప్పుడు ఈ సర్పనాలిటీకి తోడు 'గుండు'తో వెళ్తే హేళనచెయ్యరూ మరి? చులకనైపోవూ ? ఇప్పుడ ఫహోరిస్తే లాభమేమిటి ? మొదటిరోజునే వుండాల్రా బుద్ధి ! అసలు మొదటిరోజున గుండుతోటెలా వెళ్లావ్రా ? " అన్నాడు బాబు ఘాటుగా

తనకేదో విలువైన హింటిస్తాడుకదా అని కూర్చున్న మురళికి ఘాటైన చివాట్లుపడేటప్పటికి చిరాకెత్తేసింది బుంగమూతిపెట్టేశాడు కోపంగా

"మొదటిరోజున ట్రిమ్ గా తయారై వెళ్తే కుర్రాళ్లకి మంచి అభిప్రాయం కలుగుతుంది . అసలు నిన్నూ, నీ సర్పనాలిటీని గుండుతోసహా చూసేటప్పటికి నవ్వురాదు మరి! " ఇంకా ఏదో చెప్పబోయాడు బాబు

"చాల్లే నోర్ముయ్ !" ఇంక నీ ఉపన్యాసం అపు !" అని గట్టిగా కోపంగా అరచాడు మురళీ. "ఏడిశావ్‌గాని తక్షణ కర్తవ్యమేమిటో చెప్పు !" అన్నాడు 'మెల్లి'గా

"ఏం లేదురా! నువ్వు ముందు కుర్రాళ్లని మంచి చేసుకొని— నువ్వు మంచివాడవని నిరూపణ చేసుకో! అప్పుడు స్టూడెంట్స్ నిన్ను గొప్పవాడిగా గుర్తించి గౌరవిస్తారు కొన్నాళ్లకి నువ్వంటే పడి చస్తారు! ... కావాలంటే చేసి చూడు ?" అన్నాడు బాబు.

"నిజంగా ? నిజంగా ? .. నిజంగా ? " అన్నాడు యింకే పదమూ జ్ఞాపకంరాలేదేమో ! "ఎవరు పడిచచ్చినా ఫర్వాలేదు కానీ 'జెట్ ఫైటరు' మాత్రం తనంటే పడిచావకుండా ఉంటే మేలు ! ఆమె దూరంగా ఉంటే క్షేమం ! !" అనుకున్నాడు ముక్కుపుడక జ్ఞాపకంవచ్చి !

ఆ రాత్రంతా తను తలపెట్టిన కార్యం విజయవంతమైనట్టు, తన స్టూడెంట్సంతా తనంటే పడిచచ్చే స్థితికి వచ్చినట్టూ కలలు కన్నాడు .

మర్నాడాదివారం .

బాబు ఏదో చెప్పి ఎవరో స్నేహితుని ఇంటికి వెళ్లాడు

మురళీ వరండాలో కూర్చుని ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు ఏదో ఏముంది ? "ఎలా కుర్రాళ్లని మంచి చేసుకోవడం ?"—అనే . తను రేప్పొద్దున క్లాసులో "నేను మంచివాణ్ని ! నన్ను నమ్మండి ! నేను మిమ్మల్ని మంచి చేసుకోవాలను

"మేష్టారూ! మీకు స్టూడెంట్సంటే ఇంత ఋదుందనుకోలేదు! మేమంతా చాలా పొరబడ్డాం! మా పొరబాటు మనస్ఫూర్తిగా క్షమిస్తారా మేష్టారూ!...." అడిగాడు పశ్చాత్తాపంతో కనుబొమ్మలు ముడుస్తూ!

"అదేమిటండీ! స్టూడెంట్స్ చేసిన అల్లరు లన్నీ ఏనాటి కానాడే మర్చిపోతాం మేము! లేకపోతే ఎలా బ్రతగ్గలము చెప్పండి! . ఆ! గులాబ్‌జామ్ బావుందికదూ!. మరో రెండు గులాబ్‌జామ్! చాలా బావుందికదూ!.. మరో రెండు ప్లేట్లివే తీసుకురా సర్వరూ!. ఆ! అన్నట్టిందా కేమిటి చెబుతున్నాను? దేన్ని గురించి? .. ఆ! అదే! ఏరోజు గొడవ లారోజు మరచిపోక పోతే పంతుళ్ల బ్రతుకు దుర్భరం!"

"కావండి! ఇన్నాళ్లకు తెలుసుకోగలిగాను నా తప్పు. మాస్టర్లూ మనుష్యులే—వారి అభిమానాలు కూడా దెబ్బతింటాయి — అనే సత్యం యీవాళ తెలుసుకొన్నాను! కానీ మాస్టారూ! మీరేం అనుకోపోతే, ఒకటి చెబుతాను." పసిగాడు ప్రతాపరావు

"అరె! అదేమిటండీ, నేను అనుకోడం ఏమిటి? అసలు విషయం చెప్పండి! ఒకటి కాదు ఎన్నైనా చెప్పండి! మర్చిపోయారేమో, మీ మేనల్లుణ్ని కాదిప్పుడు! మీ స్నేహితుణ్ణి" అన్నాడు మురళీ ఉక్కిరిబిక్కిరౌతూ

"ఏం లేదండీ, మీ మంచితనమే నమ్మల్నిలా చేయించింది మీరు—'టూ గుడ్ ఎ మాన్ సార్'!"

"ఓస్ యింతేనా? ఆ ఇంకా దేం చెప్పద్దాం?" అన్నాడు మురళీ పకోడీలు తింటూ

"అబ్బా! ఇకేం వద్దులెండి!" అన్నాడు ప్రతాప్ మొహమాట పడుతూ

"పర్వాలేదండీ! స్నేహితుడి దగ్గర మొహమాట మేమిటి చెప్పండి? భలేవారే! సర్వా రావూ! రెండు ఓవల్టీనులు తీసుకురా"

* * *

సాయంత్రం ఆరవుతోంది పొద్దున వెళ్లినవాడు ఇంకా రాడేం? ఎక్కడ చచ్చాడు? పదకొండు నుంచీ ఎదురు చూస్తున్నాడు కళ్లు కాయలు కాచేలా, బాబుకోసం హృదయభారం మరీ ఎక్కువై పోతోంది ఏం చెయ్యాలి? వా డెప్పుడొస్తాడో? వెధవ! బుద్ధిలేకపోతే సరి! . ఇంతసేపు గాడిదలాగ వీధులెంబడి పడి సర్వే చెయ్యడ మేమిటి? ఛీ ఛీ! వీడి కసలు బుద్ధిలేదు తన 'విజయవార్త' (అంటే తనకు మేనకోడలూ, కాబోయే భార్య అయిన 'విజయ' గురించిన వార్త కాదు! కేవలం ప్రస్తుతం తన 'విజయం' గురించి) ఎంతసేపని తనలోనే యిముడ్చుకుని ఉండగలడు? మనిషన్న తర్వాత కాస్త 'ఇది' ఉండాలి! తనకోసం ప్రాణస్నేహితుడు వేచి ఉంటాడే తొందరగా ఇంటి కెళ్లాలే అని కొంచెమైనా 'ఇది' ఉందా? అబ్బ! ఇటువంటివాళ్లు జీవితంలో ఏం పనికివస్తారు? అబ్బ లాభం లేదు!

ఇలా ఆలోచించుకొంటూ కూర్చున్నాడు మురళి అంతలో "ఒరేయ్ గుండూ!" అని వినిపించింది హడలిపోయి వెనక్కి చూశాడు బాబు!

పొరబాటా? గ్రహబాటా?

మళ్లీ ఇటు తిరిగి కోపంగా మూతి బిగించు కూర్చున్నాడు

"ఒరేయ్ చాలా బావుందిరా ఇంగ్లీషు సినిమా!" అంటూ పలుకరించాడు

ఏమిటీ? తనింత బాధపడ్తూ ఒంటరిగా కూర్చుని అఘోరిస్తుంటే వీడు సినిమా కెళ్తాడా?

"ఏమిట్రా మాట్లాడవ్? నోటికి పక్షవాతం వచ్చిందా ఏం?' థియేటరు దగ్గరకు వెళ్లి వెయిటు చేస్తూంటాను — నువ్వలాగే మీ మిసెస్ ప్రాప్ ఇంటి నుంచి రారా!' అని మోసం చేస్తావురా ఇడియట్?" అని తిట్టడం మొదలుపెట్టాడు

అప్పుడు జ్ఞాపకం వచ్చింది మురళికి ప్రొద్దున తను బాబుతో అన్న మాటలు—ట్రైలర్ రీలు

> పిల్లకి బిచ్చం పెట్టని పిసినారి వేసుకునే బట్టలు చూసి ఒక స్నేహితుడు చాలా బాధ పడ్డాడు!
>
> "ఏమిట్రా ఈ మురికి బట్టలూ నువ్వూనూ! ఇంత సన్నాసివై పోతున్నావే! మీ నాన్నగారు చూడు ఎంతమంచి బట్టలు వేసుకునేవారో! ఎప్పుడూ మల్లెపూలలాంటి తెల్లవస్త్రాలు వేసుకునేవారు!"
>
> "మరింకేం! నేను మాత్రం తీసిపోయిందేమిటీ! ఆయన బట్టలే గా నేవేసుకుంటున్నది" తాపీగా మధ్యలోనే అందుకొని సమాధాన మిచ్చాడు రెండోవ్యక్తి!
>
> నాగేశ్వరరావు (నందిగామ)

లాగ! అసలు వాడిదేం తప్పులేదు తప్పంతా తనదే! వాడు థియేటరు దగ్గరికి రమ్మని మరీ మరీ చెబుతూనే వెళ్లాడు తనే తన విజయంవల్ల జనితమైన ఆనందంలో ఇందాకటి చిన్న విషయం మరచిపోవడంవల్ల ఈ పొరబాటు జరిగిపోయింది

హఠాత్తుగా ఒక్కసారి లేచి కార్టూను పిక్చర్స్‌లోలా ఎగిరి కౌగలించేసుకున్నాడు బాబుని అధిక ఆనందంవల్ల ఉత్పత్తయిన క్రియ! దాన్ని బాబు అపార్థం చేసుకొన్నాడు వీడి కేమయినా పిచ్చి గిట్రా పట్టలేదుకదా అని హడలిపోయాడు. ఆ తర్వాత మురళీ తన విజయవార్తను వివరించాడు విపులంగా

"ఒరేయ్, తొందరగా బయల్దేరు! గ్రాండ్ డిన్నర్! ఆ తర్వాత సెకండ్ షో!—" అని, నువ్వు అనాథ రక్షకుడివిరా బాబూ శిష్టరక్షణ, దుష్టశిక్షణ కవతరించిన మహాపురుషుడివిరా! ఆపద్బాంధవుడివి!" అంటూ కాళ్లమీద పడబోగా అభిమానం అడ్డువడి, "కావాలంటే కాగలించుకో! అంతేకాని యింత మనిషివి మరో మనిషి కాళ్లమీద పడతావా?" అని విమర్శించడంవల్ల కౌగలించుకొన్నాడు

ఇద్దరూ ఏడుంబావుకి — వైనా దురాక్రమణ వార్తలు విన్న తర్వాత — ఇంటికి తాళం వేసుకొని బయల్దేరారు

"ఒరేయ్! బాబూ! ఈ సంతోష సమయంలో దేశరక్షణ నిధికి నూటపదహార్లు పంపుతానురా!"

"సరే! మంచి ఉద్దేశ్యమే తట్టిందిరా నీ బుర్రకు?

"ఒరేయ్ బాబూ—నీకు నేను సదా కృతజ్ఞుణ్నిరా . సారీ సారీ కృతజ్ఞుణ్నిరా! నీ ఋణం ఈ జన్మకు తీర్చుకోలేను"

నవ్వాడు బాబు

"ఒరేయి! ఈ దార్లోనేరా మా ఫ్రెండ్ ప్రతాపరావు గది ఓసారి వాళ్ల గదికి వెళ్దామా యిప్పుడు? నిన్నూ పరిచయం చేస్తా!"

"ఇప్పు డెందుకులేరా? వచ్చేటప్పుడు వెళ్దాం!"

"అబ్బ, అది కాదురా! ఇప్పుడే వెళ్లి, వీలైతే అతన్ని కూడా పిక్చరుకి తీసుకెళ్దాం! ఏం?"

"సరే నీ యిష్టం! కానీ, మరీ యింత చనువిస్తే నెత్తిమీది కెక్కగలడ్రా భాయ్! జాగ్రత్త!"

"ఏడిశావ్‌గానీ, నీ కేం తెలీదురా వా డెటువంటివాడో? కావాలంటే చూడు!—ఏం?"

"సరే—నీ ఖర్మ! చూద్దాం!"

కొద్ది దూరం మౌనంగా నడిచారు

"ఒరేయ్! ఇక్కడేరా ప్రతాప్ గది!" అంటూ ఓ ఆవరణ ఉన్న ఇంట్లోకి దారి తీశాడు ఆ యింట్లో కొంతమంది విద్యార్థులు ఉంటున్నారు వీరు వెళ్లేసరికి ఒకే ఒక గదిలో దీపం వెలుగుతోంది మిగిలిన గదులన్నీ తలుపు లేసి ఉన్నాయి ఆ గదిలో చాలా కోలాహలంగా ఉన్నట్టుంది — జనసమ్మర్దం ఎక్కువ అవడంవల్ల కాబోలు! నవ్వులూ, కేరింతలూ విన్పిస్తున్నాయి

మురళికి తన 'స్టూడెంట్ లైఫ్' జ్ఞాపకానికి వచ్చింది! అదే ఎన్నో రెట్లు ఆనందమైంది. ఎప్పుడూ కులాసాగా సరదాగా ఉండొచ్చు ఉద్యోగంలో చేరిం తర్వాత ఎటువంటి సరదాలూ, కులాసాలూ ఉండవు ఆనందం అంతకంటే ఉండదు—అందులో తనలాటివాళ్లకి

"ఆ రూములోనే నేమోరా! కనుక్కుంటే తెలుస్తుందిగా నడు!" అంటూ సంతోషంగా ఆ గదివైపు నడిచారు

లోపల్నుంచి ప్రతాప్ గొంతు విన్పిస్తోంది అందరి నవ్వుల మధ్యనుంచి!

"ఒరేయ్ గుండూ గారు పట్టి పిచ్చివాడురా! నా మాటలూ, నా కన్నీరూ నిజమని నమ్మేసి, నన్ను కౌగలించుకుని, మనం మనం ఇక మంచి భాయి భాయి అంటూ 'కాకా' వేస్తూ, మాంచి హోటలుకు తీసుకెళ్లి 'హెవీ బిల్' యిచ్చాడురా." ఇంకా ఏదేదో అన్నాడు కానీ గుండు కా తర్వాత విన్పించలేదు!—

పొరపాటు! గ్రహపాటు!! అంతేనా? ★

ఈ నెల 1 వ తేదీన వివాహమయిన శ్రీ కోటా ఆంజనేయులు, శ్రీమతి జానకీదేవి గార్లకు అంకితం-రచయిత.

కుంటున్నాను ! .. మీరంతా నన్ను గౌరవించడమే నా కొవాల్సింది! .. నేనంటే మీరంతా పడిచావాలి! అదే నేను కోరుకునే ఒకే ఒక కోరిక!'' అని చెబితే? —ఇలా అంటే మళ్లీఅంతా కలిసి హేళనచెయ్యరు కదా ?... ఎందుకు చెయ్యరు ?.... పడిచచ్చే బదులు మీద పడి చంపుతారేమో! అయ్య బాబోయ్ లాభంలేదు ఏం చెయ్యాలి మరి?. ఏమీ తట్టడం లేదు

రోజూ పేపరు రాగానే చైనా దురాక్రమణ గురించి చదివేవాడు. తనే యుద్ధంలో పాల్గొని, ధర్మయుద్ధంచేసి, అధర్మాన్ని అణచడానికి తన వీరత్వాన్ని, శూరత్వాన్ని ప్రదర్శించి, శత్రు సంహారం గావించి, దుర్మార్గులూ, దురాక్రమణ దారులూ బన చైనీయుల్ని తరిమివేసి . ఇంకా యిలాగే ఏదేదో చేసినట్టు కలలుకంటూ సంతోషిస్తూండే వాడు ! కానీ యివాళ ''హిందూ'' ''ఇండియన్ ఎక్స్‌ప్రెస్'', 'ఆంధ్రపత్రిక', తదితర దినపత్రిక లున్నా యున్నమాటే మరిచాడు .. ఆలోచనా సముద్రంలో ఈతకొడుతున్నాడు

అంతలో రోడ్డుమీద ఓ మెరుపు మెరిసింది వెంటనే మురళీతలలోకూడా ఓ మెరుపు మెరిసింది ప్రతాపరావు ఈ దారినే పోతూ మెరుపులా కన్పించాడు మురళికి వెంటనే యింకేమీ ఆలోచించుకోకుండా, బైటకు వచ్చి— ''ప్రతాపరావుగారూ!'' అని ఎలుగెత్తి కేకేశాడు.

ప్రతాపరావు వెనక్కి తిరిగి చూశాడు— ''గుండు తన నెందుకు రమ్మంటున్నాడా అని ఆశ్చర్యపోయాడు కొద్దిగా. ఏదో అనుమానంవేసింది అయినా ఈ గుండుగాడు నన్నేం చెయ్యగలడు? అభిమానితో వచ్చాడు ..

''గుడ్‌మార్నింగ్—'' అన్నాడు మురళీ ముందు

''గుడ్‌మార్నింగ్ సార్ ఏమిటండీ ? ఎందుకు పిల్చారు ?''

''అబ్బే యేం లేదు! ఏం తోచడంలేదు కాసేపు మాట్లాడదామనిపించింది . మీ కిప్పుడేమైనా పనుందా ? .''

''ఏం లేదండీ ! ఊరికే ప్రసాద్‌వాళ్ల గది కెళ్తున్నానండీ !''

''కాసేపు కూర్చోండి !. .. రండి ! మాట్లాడు కుందాం !. కూర్చోండి !'' అంటూ కుర్చీ చూపించాడు ప్రతాపరావు కగమ్యగోచరంగా ఉంది ! అలాగే కూర్చుండిపోయాడు.

మురళీకూడా మరో కుర్చీలో కూర్చున్నాడు. ఇప్పుడేం మాట్లాడాలో తోచలేదు ! . అసలు మాటలు మర్చిపోయాడు కాసేపు ఇంక లాభం లేదు ! అతణ్ని చూస్తూంటే మాటరావు అతణ్ని చూడకుండా గోడవైపు తిరిగి, అతడు లేడని అనుకుంటూ 'మూడ్'లోకి ప్రవేశించాడు

''ఏం లేదండీ ! మిమ్మల్నెందుకు పిలిపించానో మీకు తెలుసనుకుంటాను నన్ను చూస్తే మీ కందరికీ యెందుకంత హేళన ?... ఏమైనా నాకూ సిమూ నెత్తురూ ఉంది! ఆవేశం ఉంది! మీరంతా యిలా చులకన చేస్తూంటే యెంతకాలమని నోరు మూసుకు పడుండను ? నాకూ ఓర్పు పోతోంది ! మీ రెందుకు నన్ను అర్థంచేసుకోరు ? నాలో యేం తప్పుఉంది? ఎన్ని తప్పులున్నాసరే, నాకు డైరెక్ట్‌గా 'మీలో ఇన్ని తప్పులున్నాయి సరిదిద్దుకోండి !' అంటే దిద్దుకుంటానుకదా ? మీరన్నా చెప్పండి ! [illegible]

చిన్నవాణ్ని ?— క్లాసులో లెక్చరరుగా భావించినా, బైట నేను మిత్రుడినే కదా! మీకు లెక్చరర్ అనే భయం అనవసరం! అసలు నాలో యేం తప్పు లున్నాయి ?'' చెప్పండి ! సరిదిద్దుకుంటా !...... ప్లీజ్ !.... ''జాలిగా అగాడు మురళి .. ఆశ్చర్యం పోయాడు మురళి! తనేనా యీ పెద్ద డైలాగు చెప్పింది? అందులో — రిహార్సల్ లేకుండా ? తనే నమ్మలేకపోయాడు ! ఎంత ఉద్రేకంగా పలికాడు తను ! తనకే అనుమానమేసింది .. ''నిజంగా అన్నానా లేక అన్నాననుకుంటున్నానా ?'' అని !

ప్రతాపరావు కళ్లల్లో గిర్రున నీరుతిరిగింది బొటబొట రాలాయి కన్నీటిబొట్లు ! మురళికి జాలేసింది !

''క్షమించండి మేస్టారూ ! యిన్నాళ్లనుంచీ మేము మిమ్మల్ని అర్థంచేసుకోలేదు ! కనీసం ప్రయత్నించనన్నాలేదు ! మీ బాధ తెలుసుకోలేదు ? మమ్మల్నందర్నీ మనసారా క్షమించండి ! నే నేం చెబితే అది చేస్తారు మా క్లాసువాళ్లందరూ ! ఇక మంచి మిమ్మల్నెవరూ ఏమాటా అనకుండా చూసే బాధ్యత నాది మేస్టారూ—'' అన్నాడు ప్రతాపరావు పశ్చాత్తాపపడుతూ !

మురళికి నోటమాట రాలేదు ! ఇంత తేలిగ్గా తను తలపెట్టిన కార్యం నెరవేరిందేమిటి ? ఇది నిజమా, కలా ? అనుకున్నాడు. ఇన్నాళ్లూ పడ్డ బాధను మరచిపోయాడు .. ఇంత సులభమైతే యిది యిదివరకే చేసేవాడే ? ! !

''అరె ! అదేమిటి ప్రతాప్ ? ఎందుకు కన్నీరు ? మీ మీద నమ్మకంలేకపోవడమా ? ఛ ! ఇక నుంచి క్లాసులో మనం గురు శిష్యులం బైట స్నేహితులం ! ఏం ?''

''అలాగే మాస్టారూ !''

''అరె! అదే వద్దంది ! 'మాస్టా'రేమిటి బైట! అలాగే మురళీ అనండి !'' అన్నాడు.

''అలాగేనండి. .''

''అరె మళ్లీ .''

''లేదండి — మిమ్మల్నలా పిలవలేము యిప్పట్నుంచే !'' అన్నాడు ప్రతాప్ భయభక్తులు ప్రదర్శిస్తూ.

''ఓహో అదా ? '' అన్నాడు మురళీ

''అన్నట్టు ప్రతాప్ ! మీకు యివేళ నేను ఫస్ట్ టీపార్టీ యివ్వాలి ! ... హోటలుకెళ్దాం పదండి! .'' అన్నాడు మురళీ.

''ఎందుకులెండి !''

''అలాగంటేనే నా కిష్టంలేదు! — ఏమైనా రావాల్సిందే తప్పదు !'' అంటూ అతని చెయ్యి పట్టుకుని హోటలుకు దారితియ్యబోయాడు .. అంతలో తలుపులకు తాళం వెయ్యకుండా వెళ్తున్నానని జ్ఞాపకంవచ్చి, తలుపులకు తాళాలువేసి వచ్చాడు

ఇద్దరూ హోటలుకు దారితీశారు . . దారి పొడుగునా ప్రతాప్ క్షమాపణలు చెప్పుకుంటూనే ఉన్నాడు ! మురళీ ఉబ్బిపోయాడు బాగా !

''ఏం తీసుకుందాం ?'' అడిగాడు మురళీ

''ఏమీ వద్దండీ ! యిప్పుడే టిఫిన్‌చేసి వస్తున్నాను ! కాఫీమాత్రం చాలండీ !'' అన్నాడు

''అబ్బే అదేమిటి ? ఆః స్వీట్ ముందోయ్ సర్వరూ ! అహ ! ముందు రెండు గులాబ్‌జాం తీసుకురా తర్వాత పకోడీ రెండుప్లేట్లూ నట్రా! అర్జెంట్ !'' అని ఆర్డరిచ్చాడు మురళీ.

[illegible] ప్రతాప్

లతో నామె కేమి యేమియో గోచరము కాలేదు. ఆచార్యాణి యనుకొన్నది తల్లీ! నీవును ఇద్దరు మగ బిడ్డలను కంటివి. స్కందుడు తారకుని సంహరించుటకు పోయినప్పుడు నీ వెంత దుఃఖించలేదు గణపతియు గజాసురునిపైకి పోయెను అప్పుడును నీవు భయపడితివి. ఏ తల్లి భయపడదు మరి నీవు తల్లులకు తల్లివి నా దుఃఖమును నీ వెరుంగనిది యున్నదా! నీ పుత్రు లజేయులు అమృతులు. నా పుత్రు డట్టివాడు కాకపోవుట నా కర్మము. శ్రీకృష్ణునియందు నా ప్రేమము భంగము చెందకుండ చూడుము తల్లీ! శ్రీకృష్ణుడే నా కన్నుల ఎదుట లేనిచో నేనేమగుదును! ఆచార్య డేమగును! తల్లీ నన్ను నీవు రక్షించవలయును. అని ప్రార్థించినది.

ఆమె తిరిగి ఇంటికి వచ్చువేళకు శ్రీకృష్ణుడును, సుదామాది ఇతరులును కూరుచుండి పాచికలు వల్లె వేయుచుండిరి ఆచార్యాణి ఆ దృశ్యమును చూచి మురిసిపోయినది తన పుత్రుడే ప్రభాసతీర్థమున సముద్రముపాలు కాకుండ నున్నచో, అతడు ఇట్లే వీరితో కలిసి పాఠములు వల్లెవేయుచుండెడివాడు ఆ అదృష్టము తనకు లేదు ఆ భావము మనస్సునకు హత్తుకొనగా ఆమె కండ్లు చెమ్మగిల్లినవి ఆమె శ్రీకృష్ణదేవుని యందు దృష్టిని లగ్నముచేసి, ఆముదపు దీపము ముందు కూర్చుండి యుండిన యతని ముఖమును పరిశీలించుచు నిలుచుండి పోయినది ఆ ముఖ మేమి ముఖము విరుపు లేని ఆనందము అట్లుగా మూర్తి తాల్చియుండును

హరివంశము

11-వ పేజీ తరువాయి

ఆ ముఖమును చూచుచో తన దుఃఖము రహితమగుచున్నది అసలు రహితమైన దుఃఖమును ఆచార్యులు తమ యుపన్యాసముచే మరల రగుల్కొలిపిరి ఆముదపు దీపపు కాంతులు పడిన మేరలలో శ్రీకృష్ణదేవుని గండస్థలము తద్దీపపుకాంతి కిరణము లొకానొక నొక ఆదర్శమున ప్రతిఫలించినట్లు నలుపుతో కలిపిన ఎర్రనికాంతులను విరజిమ్ముచున్నది. అందులో తెల్లతనము గూడ పొగువడియున్నదో! ఆమెకు విచిత్ర మనిపించినది. ఏ కాంతిపుంజ సమూహమును తాను మహాకాళనాథుని ఆవసథములో కనుగొన్నదో, అదియే యిప్పు డిచ్చటను శ్రీకృష్ణుని ముఖ పంకజమునందు కన్పించుచున్నది ఈతడు శ్రీకృష్ణుడా! పరమశివుడా! . . . . .

"యథా శివమయో విష్ణుః
ఏవం విష్ణుమయ శ్శివః"

ఎవరి దా కంఠము . . . . . .

"శ్రీకృష్ణా"

"తల్లీ! . . . . . "

భగవంతుడు తన కూర్చున్న ప్రదేశమునుండి లేచి ముందుకు వచ్చినాడు ఆమె కన్నులలో కన్నులుంచి చూచినాడు

"తల్లీ! మీరు ఎందులకో దుఃఖించుచున్నారు."

"తండ్రీ! లేదు! లేదు! నిన్ను చూచి, నీ చదువు కొనుచుండుట చూచి సంతోషించుచున్నాను. ఆ ఆనందముచేత కన్నులనుండి ఆనందబాష్పములు రాలినవయ్యా!"

"తల్లీ! నాకు తెలియును మీరేల హృదయమును న వద్ద దాచిపెట్టెదరు"

"తండ్రీ! తండ్రీ! నీవద్దనా! దాపరికమా! నేనా! ఏమి మాటలురా! నాయనా!"

భగవంతుడు మరల మాటాడలేదు.

"తండ్రీ! . . . . "

"నే విన్న ఆ కంఠము మహానందునిదేనా! కాదా!"

"తల్లీ మీరు విన్నది మహానందులవారి కంఠమే"

"ఎట్లు వచ్చినాడు! ఎప్పుడు వచ్చినాడు!"

"ఉజ్జయిని వీధులలో దారుకునకు కన్పించినాడు వాడు ఆయనను ఇచ్చటకు తీసుకొని వచ్చినాడు"

"ఆచార్యులకు తెలియునా! మరదలు ఏది! దానికి తెలియునా! పిచ్చితల్లి వామాక్షి ఏమైనది! సుదామా! కూరుచున్నా వేమిరా! వారందరును ఏరి!"

"తల్లీ! నేను చెప్పెదను ఆచార్య లింకను ఇంటికి రాలేదు. మహానందులవారి భార్య రాజుగారి గృహమునకు పోయినది మరి వామాక్షియా!.. తల్లీ! రాజుగారి కొక కూతు రున్నదట ... ఆమెతో ఆడుకొన పోయినదని విన్నాను"

అప్పు డాచార్యాణి నవ్విన నవ్వులో కోకిలలు కూసినవి పిల్లనగ్రోవులు మ్రోసినవి. ★

[illegible]

'పన్నీరు-కన్నీరు'

మరొక కొత్త సీరియల్

రచన: శ్రీ నందివాడ భీమారావు



Brooke Bond
Café
BRAND
French coffee
NETT WEIGHT WHEN PACKED 100 gms.
BROOKE BOND INDIA PRIVATE LIMITED
COIMBATORE
CODE NO C L
JWTBB 433
తాజాగా వుండేది
కమ్మని సువాసన గలది
సంతుష్టి నిచ్చునది
కేఫే బ్రాండ్ * ఫ్రెంచి కాఫీ
బ్రూక్ బాండ్ వారి ఉత్పత్తి

విచిత్రవివాహం

83—వ పేజీ తరువాయి

లాంటివాళ్ళు" అని ఓ పెద్దమనిషి అన్నమాట జ్ఞాపకానికి వచ్చింది.! అంతటితోటి ఆగారా వీళ్ళు! కామజ్యోతి అంటే ఎక్కడలేని సాను భూతి ఒలకపోశారే గాని, ఒక్కళ్ళయినా ముందుకు వచ్చి ఆ జరిమానా మేం కట్టాం, ఆ అమ్మాయిని వదిలెయ్యండి అంటే ఒట్టు! వీళ్ళేకదా ఇందాక రాజును వెనకేసుకొచ్చింది అనుకున్నప్పుడు నాకే పట్టలేనంత నవ్వు వచ్చింది గాని, ఆ సమయంలో నవ్వితే బాగుండదని మానేశా!

ఓ అరగంటలోపల ఆ ప్లాట్‌ఫారం ఖాళీ ఐపోయింది. మళ్ళీ యధాప్రకారంగా మేం ఓ పది మంది మాత్రమే మిగిలాం!

ఈ రభసలోపల రాజు మామూలు మనిషిగా మారిపోయాడు. ఎప్పటి మాదిరే ఏదో నలుగు రైదుగురు స్నేహితులతో పిచ్చాపాటీ చెప్పుకుంటు న్నట్లు నవ్వుతూ కేరింతలు కొడ్తూ, తన ఆక్స్ ఫర్డ్ ఉచ్చారణలో మాట్లాడటం ప్రారంభించాడు. అతని తీరు చూసింతర్వాత ఓ క్షణంపాటు మాకూడా ఓ దోషితో మాట్లాడుతున్నట్లని పించలేదు కూడా! కానీ మాటల మధ్యలో ఎక్కడా కూడా తనను గురించి కాని, కామజ్యోతిని గూర్చి కాని ఒక మాటకూడా చెప్పలేదు అందరి మాటెలా ఉన్నా, నాకు మాత్రం అతని ధోరణి ఓ విధ మైన అనుమానాన్ని కల్గించింది అయినా ఆ విషయం చెప్పక మనస్సులోనే దాచుకున్నాను ఇంతలో తెల్లవారిపోయింది. వేలిముద్రల ఫలితం ఏమిటో ఇంకా తేలలేదు అందరం పరువు ప్రతిష్ఠ లను గుప్పెట్లో పెట్టు కూర్చున్నాం.

వెల్లూరు పరిశోధనాలయం నుంచి, వేలి ముద్రల వివరాలు వచ్చాయి. ఆ ఫలితాలు వింటుంటే ఈ పోలీస్ శాఖకే—ముఖ్యంగా నా స్నేహి తుడికి, ఆతనికి సహాయపడ్తున్న నాకు ఏదో పెద్ద ఇబ్బందే కల్గుతుంది అనే సందేహం ఏర్పడింది

రాజు వేలిముద్రలవల్ల తేలిన విశేషాలేమిటంటే (1)అతడు పదిహేనోఏట బళ్ళో ఏదో వస్తువు దొంగి లించి పట్టుబడగా అదే మొదటి నేరం కావటం వల్ల న్యాయస్థానంవారు దయదల్చి, మందలించి వదిలేశారు. (2) 4 వ ఫారం చదివే రోజుల్లో అనగా 16 వ ఏట, తనతోటి స్నేహితుని కొత్త సైకి లును దొంగిలించి వేరొకచోట అమ్ముతుండగా పట్టుబడగా, రాజుకు న్యాయస్థానం రెండేళ్లపాటు బాలనేరస్థుల శిక్షణా కేంద్రం (బోర్‌స్టల్ స్కూల్) లో ఉంచాలని ఆదేశించింది ఈ వార్త తెలిసేటప్పటికి నాకు ఎక్కడలేని విభ్రాంతి కల్గింది తీగ కదిలిస్తే డొంకంతా కదుల్తున్నదా అనిపించింది

ఇంతలో బర్మా కాన్సలేట్‌వారి దర్యాప్తు ఫలి తాలు, ఆదేశాలు వచ్చాయి రాజును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎన్నికజేసే సందర్భంలో ఎక్కడో ఏదో పొరబాటు కలిగినట్లు కనిపిస్తున్న దనీ, ఏమైనా ఈ వ్యవహారంలో పరిశోధనలు పూర్తిగా కొనసాగించేందుకు తమ ప్రభుత్వాని కేమీ అభ్యంతరంలేదన్నీ తెలిపింది

ఇంతలో, వేలిముద్రల ఫలితాలు వచ్చాయని తెలిసిన వెంటనే పోలీసుశాఖ ఉన్నతాధికార్లు పలు

విచిత్రవివాహం

వురు ఈ రైల్వే పోలీస్ స్టేషనుకు వచ్చారు. పరిస్థితులన్నీ పూర్తిగా ఆకళింపు చేసుకున్నమీదట వాళ్ళు, రాజును నిర్బంధించడమన్నది సక్రమమైనదేననీ, దర్యాప్తును ఆపకుండా కొనసాగించవలసిందనీ (నా మిత్రుడు) పోలీస్ ఇన్స్పెక్టరును ఆదేశించారు అతనికిసహాయపడవలసిందిగానన్నుకోరారు

వేలిముద్రల పరిశోధనవల్ల తేలిన దర్యాప్తులో రాజు తండ్రి ఎవరో కూడా తెలియవచ్చింది అందువల్ల రాజు ఉన్నత కుటుంబీకుడు కాదని, రాజు తండ్రివల్ల బర్మాలోని ఓ తెగ ఆదివాసి స్త్రీకి కల్గినవాడని తేలిపోయింది.

దొరికిన చిరునామా ఆధారంగా నా మిత్రుడు పోలీసు ఇన్స్పెక్టరు, నేనూ, రాజు తండ్రిని కలుసుకునీ వివరాలు చెప్పమని అడిగాం. ఆయన రాజును తను ఎన్నేళ్ళ క్రిందటో వదలివేశాననీ, బర్మానుండి దిగుమతైన ఈ అక్రమ సంతానాన్ని కొన్ని కారణాలవల్ల భరించక తప్పలేదని, అందువల్ల రాజును సవర్ణ హిందువుగానే అందరికీ చెప్పి సత్సంప్రదాయకమైన కుటుంబంలోని రాధాబాయి అనే బాలికతో వివాహం జరిపించామనీ, రాజు—దుండగాలు నానాటికీ భరించలేకపోయాననీ, ఒకనాడు రాజు చెప్పకుండా వెళ్ళిపోయాడనీ, కొన్నాళ్ళ తర్వాత ఆ రాధాబాయ్ కూడా అక్కణ్ణుంచి వెళ్ళిపోయిందనీ, ఇప్పు డామె ఎక్కడుందో తెలియదని కూడా రాజు తండ్రి చెప్పాడు. బలవంత పెట్టగా రాజు వివాహంలో రాధాబాయితో కలిసి తీసిన ఫొటో ఒకటి యిచ్చాడు.

ఈ ఫొటో ఆధారంగా రాత్రింబగళ్ళు కొన్నాళ్ళు పరిశోధన జరిపించాము మద్రాసులో మారుమూల ప్రాంతంలో రాధాబాయి ఉంటున్నదని తెలియవచ్చింది వెంటనే నేను నా మిత్రునితో సహా, ఆ ప్రాంతానికి వెళ్లాను అక్కడ విచారించగా— రాధాబాయి, రజు ఒక్క ఏడాది క్రితం వరకు అక్కడున్నమాట నిజమేనని, రాజు రాధాబాయిని బాధపెడ్తుండేవాడని, ఒకరోజున రాజ రాధాబాయికి చెప్పకుండా పారిపోవటంవల్ల, ఎన్నాళ్ళికీ తిరిగి రాకపోవటంవల్ల రాధాబాయి అద్దె చెల్లించుకోలేక ఇల్లు ఖాళీచేసి ఎక్కడికో వెళ్లిపోయిందని, ఎక్కడుందో మళ్ళీ తెలియరాలేదని చెప్పారు ఇలా కొన్నాళ్ళ గడిచింది అయినా మా ప్రయత్నము మేంమానలేదు తర్వాత మరి రెండు రోజులకు రాధాబాయి నగరంలో ఓ ప్రక్క మారుమూలగా నివసిస్తోందని తెలిసింది మారుమూల అంటే ఎవ్వరూ చెప్పరు గనుక, ఆ దగ్గర్లో ఉన్న కూరగాయల మార్కెట్ దగ్గర పీరంవేసుక్కూచున్నాం సుమారు రెండు రోజు లలా, ఆ ప్రదేశంలో తిష్ఠ వేయగా, రాధాబాయిని పోల్చుకోగలిగాం

ఫొటో చూపించగానే, ఆమె నన్ను వివరాలు చెప్పమంది నేను రాజును ఎలా పట్టుకున్నదీ, రాజు ఏం చేసిందీ, ఆ ఫొటో ఎలా సంపాదించిందీ వివరంగా చెప్పాను రాజు పేరెత్తేటప్పటికి ఆమెముఖములో ఎక్కడలేని కోపం కన్పించింది రాజును ఎన్నో విధాల దూషించి ఇన్నాళ్ళగా ఆమెలో గూడు పెట్టుకున్న ఆవేదన నంతటినీ కన్నీటితో కడిగి కసింది అవును! ఆవిడ చెప్పింది వింటే ఎవరికైనా ఆ స్థితి తప్పదేమో! (సశేషం)

రాజధాని కబుర్లు

9వ పేజీ తరువాయి


ఏమయినా 'అతి' పనికిరాదన్న మాటవుతే నిజమే! శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారే ఇంకోసభలో మాట్లాడుతున్నప్పుడు 'విద్యార్థులకు తమపట్ల అందరికంటే కూడాఆదరాభిమానాలుఎక్కువఉన్నాయనిగుర్తించాం, అయితే,అవి మితిమీరితేమాత్రం ప్రమాదమే'అన్నారు అలాంటి ప్రమాదమే మొన్న జరిగింది.

ఇంత రసాభాస అయిన సభలోనే నాగేశ్వరరావు గారు తాము హైద్రాబాదుకు రానున్నట్లు కూడా ప్రకటించారు ఇది రాజధాని ప్రజలు హర్షింపతగిన విషయమే! ఎన్నో తెలుగు సినిమాలు తయారవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో సినిమాల ప్రొడక్షన్ సంచలనమేలేదు. ఒక్క స్టూడియో ఉన్నదన్నమాటేగాని, దానికి తగిన హంగులన్నీ అమర్చుకోవటంలో సాధక బాధకాలు కనిపిస్తూనే ఉన్నాయి. భారీ ఎత్తున సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే దానికి తగిన సదుపాయాలన్నీ ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. మద్రాసులాంటి మహాపట్నంలో నటీ నటు లందరూ అక్కడే ఉండిపోవటం, స్టూడియోల లోటులేకపోవటంవలన, ఇంకా ఇతర ఆదరాభిమానాల వల్ల అక్కడ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందినమాట వాస్తవమే! ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా హైద్రాబాదుపట్ల వారి దృష్టి బాగా పడలేదు దానికి కూడా అనేక కారణా లున్నాయన్నమాటకూడా అబద్ధంకాదు. శ్రీ నాగేశ్వరరావుగారితోపాటు ఇంకా కొంతమంది నటీ నటులు కూడా హైద్రాబాదు మకాం పెడదామని అనుకుంటున్నట్లు తెలుస్తోంది ప్రభుత్వంవారుకూడా తాము శాయశక్తులా ఈ సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందటానికి కావలసిన సహాయ సహకారాలు చేస్తామని కూడా వాగ్దానం చేశారు ఈ పరిశ్రమ బాగా వృద్ధిపొందుతూఉంటే చిన్నరకపు ఇతర ఉప వృత్తులకు కూడా అవకాశం కలుగుతూ ఉంటుంది కొత్తరకపు చైతన్యం, నూతనోత్సాహం వెల్లివిరుస్తాయని ఆశించచ్చు ఈ రకపు శోభలకు శ్రీ నాగేశ్వరరావుగారు ఇక్కడికి రావటం నాందీ అని కూడా భావించచ్చు.

అన్నట్టు, విద్యార్థిబృందంవారి అమితోత్సాహం ప్రసక్తివస్తున్నప్పుడు ఈమధ్య జరిగిన అంతర్ కళాశాల నాటక పోటీల విషయం కాస్త చెప్పాలసి వస్తుంది 'సెవెన్ స్టార్స్ సిండికేట్' విద్యానగర్ వారు ఈ పోటీలను క్రమశిక్షణతో సమర్థవంతంగా అయిదురోజులపాటు నిర్వహించారు వివిధ కళాశాల విద్యార్థి బృందాలవారు దీక్షతోనూ, పోటీ తత్వంతోనూ పాల్గొన్నారు. ఈ సిండికేట్‌వారు కేవలం యువతీ, యువకుల కళాపిపాసను తీర్చటానికి విద్రాణమైన, సృజనాత్మక, కళాత్మక శక్తులను రేకెత్తించ డానికి తగిన కృషి చేశారు. ఇలాంటి కృషి ఫలితాల్లో ఒకటి ఈ నాటక పోటీల నిర్వహణ. అయితే నాలుగు రోజులపాటు జరిగిన నాటకాల సందడి వేరు చివరిరోజు నాటకాల తీరు వేరు. సాధారణంగా మగధీరులే ఇంట్లో ఎంత మాట్లాడినా, స్టేజి మీదకు వచ్చేటప్పటికి సగమయిపోతారు. అందులో ఏవో రంగులు పూసుకుని నటన చెయ్యాలంటే ఇంకా చెప్పేదేలేదు వీటన్నింటిని తట్టుకుని ధైర్యంగా స్టేజిమీదకు వచ్చి, చారిత్రక నాటకం ప్రదర్శించిన



మీరు శాశ్వతంగా భద్రపర్చుకోగల గడియారం



సుప్రసిద్ధ జెనీవా వాచి తయారీ సాంప్రదాయాలలో ఉత్తమమైన వాటిని జెనీవా టైటస్ వాచీ మీకు సమర్పిస్తుంది మరియు . . .

అందమైన క్రొత్తనమూనాలు, ఖచ్చితమైనవి. ఎలెక్ట్రానిక్ ద్వారా పరిశోధింపబడిన ఎన్ కబ్లాక్ ప్రొటెక్షన్ గలవి. మిక్కిలి సరసమైన ధరలు.

పూర్తి వివరాలకు వ్రాయండి:

సోల్ ఏజెంట్లు:

హారిసన్స్

167, బ్రాడ్వే, మద్రాసు &
ఎల్ ఐ.సి. బిల్డింగ్, మౌంట్ రోడ్,
మద్రాసు-2.

TITUS

టైటస్

ప్రపంచ ప్రఖ్యాత

స్విస్ వాచీలు

రాజధాని కబుర్లు

మహిళామణుల ఆత్మవిశ్వాసాన్ని, కళాతృష్ణను మెచ్చుకోవాల్సిందే! ఉస్మానియా మహిళా కళాశాలవారు 'నైవేద్యం' నాటిక ప్రదర్శించినప్పుడు వారు తెర …ళ ఎంత టీమ్‌వర్క్‌తో, ఉత్సాహంతో సాధక,

కాలు ఓర్చి ముందుకు వచ్చారో ఇట్టే తెలుస్తుంది పూర్వకాలంలో మగవాళ్లే ఆడవేషాలు వేస్తూ ఉండేవారు. అంటే ఆడవాళ్ళెవ్వరూ కూడా స్టేజిమీదకు రావటానికి భిడియపడేవారు. పైగా ఆ రోజుల్లో కొంత తప్పుగా కూడా ఉండేదేమో! క్రమక్రమంగా వేషభాషలు, అలవాట్లు అన్నీ మారుతూ వస్తున్నాయి. స్టేజిమీదకు మహిళలు ఎంతో సులువుగా వచ్చేశారు మరి వాళ్లే మగవేషాలు వెయ్యాలంటే కొంచెం బెరుకుగానే ఉంటుంది, తప్పదు అందులో కళాశాల విద్యార్థినులు ఆ వేషాలు ధరించాలంటే ఎంత కష్టమో ఊహించుకోవచ్చు వీటన్నిటికి సిద్ధపడి ఈ మహిళా కళాశాలవారు ముందుకు వచ్చి, చారిత్రాత్మక నాటికను ప్రదర్శించటంలో ఔన్నత్యం ఉంది చాణుక్యుని వేషంలో ఉన్న కుమారి వి లలిత శబ్దోచ్చారణలో కాని, రాజనీతిని ప్రదర్శించటంలో కనిపర్చాలిసిన హుందాలోకాని, లోటు రానీయకుండా తగు జాగ్రత్తగా, తన పాత్రను పోషించటం జరిగింది చాణుక్యుని శిష్యుని వేషంలో ఉన్న కుమారి కూడా ముచ్చటగా మాటలను దొర్లించేసింది. కాని ఈ నైపుణ్యాన్నీ, ధైర్యాన్నీ మెచ్చుకునే బదులు, కొంతమంది విద్యార్థులు, అసహ్యకరమైన మాటలతో, కేవలం అసభ్యంగా ప్రవర్తించటం శోచనీయమైన విషయం ఆనాడు వచ్చిన కొన్ని బృందాలు కేవలం అల్లరికి, గేలి చేయటానికి వచ్చినట్లే కనబడుతుంది వాలంటీర్లు ఎంత ప్రాధేయపడినా, ప్రయోజనం లేకపోయింది ఇది ఎవ్వరికీ గౌరవమైన విషయంకాదు ఈ చేష్టలు రసికుల్ని మెప్పించలేవు. వీటివలన సాధించిన ప్రయోజనాలేమిటో అంతకంటె అర్థంకాదు తోటి విద్యార్థినులను చిన్నపుచ్చటానికి చేసిన ప్రయత్నాలలాగానే కనిపించినాయి. ఈ మధ్య పూనాలో కాలేజీ విద్యార్థినులను ఓ పత్రికా ప్రతినిధి కలుసుకుని ఇంటర్వ్యూ చేసినప్పుడు కాలేజీ జీవితాన్ని గురించి చెపుతూ, వారన్న ముక్కలివి. తోటి విద్యార్థులతో మాట్లాడుతున్నప్పుడుగాని, నాటకాల్లో పాల్గొంటున్నప్పుడుగాని మమ్మల్ని 'ఫ్రీగా' వదిలెయ్యరు అడుగడుక్కీ మేము ఏమిటో తక్కువ అనే భావం కలిగేటట్లు ప్రవర్తిస్తూ ఉంటారు వాళ్ల మాటలూ అంతే. వాళ్ల ధోరణే అంత దీనివలనే మేము వేరు, వారు వేరు అయిపోతున్నాం ఈ మాటల్లో కొంత సత్యం లేకపోలేదు ఎవరికి తగిన ఉత్సాహం వారికి ఉంటేనే ఏ పనిలోనైనా చొరవ తీసుకుని ముందుకు వెళ్ళ కలుగుతారు అడుగడుక్కీ అడ్డంకులే వస్తూ ఉంటే ఉత్సాహం కూడా కొన్నాళ్ళకు తగ్గిపోవటం సహజమే! ఈ కళల్ని కళలు అర్థం చేసుకుని, కళాదృష్టితో ప్రోత్సాహం ఇవ్వాల్సిందిపోయి, ఈ వెకిలి చేష్టలతో ప్రవర్తించటం కేవలం ఆత్మవంచన లాంటిదే!

సరే యేమైనా బహుమతులనైతే పుచ్చుకున్నారు ప్రముఖ 'స్టార్' దగ్గర్నుంచి ఆశీస్సులందినాయి కళాశాలల బృందంవారు కనపర్చిన పట్టుదలతోనే ఇంకా ముందుకు సాగగలుగుతారని, ఇంకా ఎక్కువ కృషి చెయ్యాలనే దీక్షకూడావహిస్తారనేఆశిస్తున్నాను ★

‘ఆంధ్రసచిత్ర వారపత్రిక’లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4"×2", 4"×4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.

విజ్ఞప్తి

హమేషా తమాషాకుపంపే

రచనల కవరుపై స్పష్టంగా "హమేషా తమాషాకు" అని వ్రాయాలి ఆ రచనలు త్రిప్పి పంపబడవు గనుక, రచనలతో స్టాంపులుగాని, స్టాంపులతికించిన కవరుగాని పంపరాదని పాఠకులు గమనించ గోరుతున్నాము

న్యూఢిల్లీ లేఖ

12వ పేజీ తిరువాయి

కొండలపై కెక్కే ఈ మాదిరి ట్రాకర్లను "ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు" మాత్రమే , వరకు తయారుచేస్తున్నాయి ప్రం రంగంలో వీటి తయారీ అస్సలు లేనేలేదు

సిమెంటు యంత్రాంగాలు, భారీ సి కేతిక పరికరాలు, పనిముట్లు మున్నగువాటి తయారీని పెంపొందించే పథకాలను మంజూరు చేయడంవల్ల అత్యవసర పరిస్థితులను యివి కార్యరూపంలోకి రాగానే ఎదుర్కొన గలుగుతాము కాని రాంచీ వద్ద పెడదామనుకుంటున్న భారీ పరికరాల నిర్మాణం కేంద్రం ఇంకా నిర్మాణదశలోనే ఉంది. దీన్ని జోరుగా ఉత్పత్తిదశకు తేగల ప్రయత్నాలు జరుగుతున్నాయి

భారీ విద్యుత్పరికరాలను అటు ప్రభుత్వం, ఇటు ప్రయివేటు రంగాలలోను కూడా ఉత్పత్తి చేస్తున్నారు భోపాల్‌లోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం పథకం ప్రకారం పనిచేస్తున్నది. అనుకున్న మేరకు ఫలితాలను సాధించే ప్రయత్నాలన్నీ చేస్తున్నారు.

ప్రయివేటు రంగంలో ఈ పరికరాల తయారీకి పూనుకున్న సంస్థలకు మంచి దోహద మిస్తున్నారు

ఇక తైలశుద్ధి కర్మాగారం గురించి, తైల శాఖామంత్రి పండిట్ మాలవియా పారమెంటు సంప్రదింపుల సంఘానికి ప్రయివేటు రంగంలోని ‘రిఫైనరీ’ల తాహతు 7 5 మిలియన్ టన్నులకు పెంచడం సాధ్యమవుతుందని చెప్పినట్లు పత్రికలలో వార్త ప్రస్తుతం యీ ‘రిఫైనరీ’(తైలశుద్ధి కర్మాగారాలు)ల శక్తి సాలీనా 4 5 మిలియను టన్నులు (45 లక్షలు) "ప్రభుత్వ రంగంలోని రిఫైనరీలు అనగా నూన్మతి, బారౌనీ, కొయాలీల లోనివి మరో 75 లక్షల టన్నుల ఉత్పత్తికి పూనుకుంటాయి" అంతేగాక దక్షిణాదిన మరో తైలశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్ప సన్నాహాలున్నాయి

కాని పైన ఉదహరించిన తీరున వీటి ఉత్పత్తి స్థాయి 75 లక్షల మేరకు ఉండదు. బహుశా పండిట్ మాలవీయాజీ సరిగ్గా చూసుకొని ఉండరు ఈ మూడు రిఫైనరీల ఉత్పత్తి స్థాయి యిలా ఉంది.

నూన్మతి :	0 75	మిలియను	టన్నులు.
బారౌనీ .	2 00	,,	,,
కొయాలీ :	2 00	,,	,,

మొత్తం 4 75 మిలియన్ టన్నులు.

అంతకు క్రితం శ్రీ మాలవీయా ఒక పత్రికా ప్రకటనలో అస్సాంలోని డిగ్బోయి రిఫైనరీని లభివృద్ధి చేయగల అవకాశాలు లేవని పేర్కొన్నారు. గౌహతీలోని ప్రభుత్వ రిఫైనరీ పూర్తి ఉత్పత్తికీ, అవసరమైతే విస్తరణకీ కూడా అనువుగా ఉంటుంది

కాని రవాణా సౌకర్యాల అభావంచేత మిలిటరీ అవసరాల దృష్ట్యా దీని అభివృద్ధి ప్రస్తుతం సాధ్యంకాదూ, మంచిదీ, కాదు

ప్రభుత్వం ‘బరౌనీ’ నుంచి కలకత్తాకు ఒక ‘పైపు లైను’ వేసి తద్వారా ‘బారౌనీ’ రిఫైనరీకి

వసరమైతే దిగుమతి చేసుకున్న ముడి నూనెను సరఫరా చేయాలని చూస్తున్నది అంటే అస్సాం తైల క్షేత్రాలు చైనా వాడికి అందివిడిగా ఉన్నా మన్న సత్యం ప్రభుత్వం వేరే చెప్పక్కరలేదు వేళ పరిస్థితులు విషమించి మన తైల క్షేత్రాలు మాదంలో ఇరుక్కుంటే, బారౌనీకి దిగుమతి డ్డ 'ముడి'ని సరఫరా చేయాలి" అన్నమాట. ఇన్నాళ్ళూ విదేశీమారక ద్రవ్యం 'కటకట' న్నది. ఇప్పుడు రూపాయిల కటకట కూడా వ్చింది ఇలాంటి పరిసితుల్లో తైల మంత్రిత్వ శాఖామాత్యులు రెండు రిఫైనరీలలో పైన తమ ప్రకటనలో ఉదహరించిన 35 లక్షల టన్నుల త్పత్తిని ఎలా సాధిస్తారూ అన్నది చెప్పలేదు 1966 నాటికి యీ 'ఉత్పత్తిని' చూపగల ధనం ఏమిటో ఎరుగము

సరే! శ్రీ మాలవియా ప్రయివేటు రంగంలో మూడో ప్రణాళికాంతానికి ఉత్పత్తి 45 లక్షల టన్నులనుంచి 75 లక్షల టన్నుల వరకూ పెరుగుతుందన్నారు కాని ప్లానింగ్ కమిషన్ (ప్రణాళికా సంఘం)వా రిలా అన్నారు: "విదేశీమారక ద్రవ్యం యిబ్బందుల దృష్ట్యా ప్రయివేటు రంగం ఉత్పత్తి స్థాయి వాటి తాహతు మేరకు పెంచడానికి అవకాశముంది. రెండో ప్రణాళికాంతానికే ప్రయివేటు రంగానికి ఈ అవకాశం యిచ్చినందున దేశీయంగా తైలశుద్ధి చేయుగల శక్తి 6 మిలియను టన్నుల మేరకు పెంపొందింది. అంటే 1961 మార్చి 1 నాటికి ఈ ప్రయివేటు రంగంలోని మూడు ఫైనరీల ఉత్పాదకశక్తి 45 లక్షలు కాదనీ, 60 క్షలనీ తెలుస్తోంది ఆగస్టు 7 వ తేదీన లోక్ సభలో తైలశాఖామాత్యులు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ విస్తరణోత్పత్తిని కొన్ని కారణా మూలకంగా అదుపుచేశా మన్నారు ఆ కారణాలు ఆహాక మంత్రిత్వశాఖమీద విదేశీద్రవ్యం తేగల ఒత్తిడియే అయ్యుంటుంది కాని ఇంతవరకూ మనం వాడుకున్న ఉత్పత్తి 70½ లక్షల టన్నులు వెనుక శ్రీ మాలవియా "మనం పూర్తి ఉత్పాదక శక్తిని వాడుకున్నాం గనుకనే నెలకో కోటి రూపాయల వంతున విదేశీ ద్రవ్యం ఆదా చేశా మన్నారు

ఇక పెట్రోలియం పరిశ్రమ మాటకొస్తే, అన్వేషణాశాఖ, పారిశుద్ధ్యం చేసే శాఖల మధ్య ఉద్రిక్తతవల దాన్ని యుదా వసరాలకేసి త్రిప్పడమైందికాదు 'పెట్రో కెమికల్' పరిశ్రమ కుంటుపడటానికి కారణం ప్రయివేటు, ప్రభుత్వరంగాల మధ్య ఏర్పడిన పేచీలవల గాక, పరిశ్రమలమంత్రిశాఖకీ, తైలమంత్రిత్వ శాఖకీ మధ్య ఏర్పడ్డ పేచీలే రణం.

శ్రీ మాలవియా ఫ్రెంచి నిపుణుని నివేదిక సరం నిరీకిస్తున్నారు అయితే డా కేన్, పెట్రోమికల్ పరిశ్రమ మీద తన నివేదికను సమర్పించారు కాని అది తయారుచేసినాయన భారతీయుడేగా మరి లాభంలేదు! పైగా వున్న పరిస్థితులను పట్టి చూస్తే కాబినెట్ మంత్రులు యుద్ధోన్ముఖ ద్యమం దృష్ట్యానైనా తైల శాఖలో ఐక్యం నుకోడం అక్రమ ఐక్యం అనుకోవచ్చునట కూడా!?

★

ఎవరికి లాభం ?

ప్రఖ్యాత జర్మన్ రచయిత థామస్ మాన్ జబ్బుపడినపుడు ఆయన ఆరోగ్యం గమనించక వార్తలు సరిగ్గా రావడం లేదని అభిమానులు ఎందరో అసంతృప్తి తెలియజేశారు కొంత కాలం తర్వాత మాన్ స్వయంగా ఇలా చెప్పారు: "టాల్‌స్టాయికి జబ్బుగా ఉన్నప్పుడు డక్టర్‌తో అన్నాడు, "నా అస్వస్థతనుగురించి వార్తలు ఎందుకు ప్రచురిస్తారు? ఎవరికి లాభం? నా మిత్రులకు విచారం, శత్రువులకు సంతోషం కలుగ చెయ్యడం తప్ప? అని"



పట్టుకోలేక ....

అమెరికాలో కొన్ని క్షవరశాలలలో వేడివేడి తువ్వాలలతో ముఖం తుడవడం అలవాటు ఒకకాతాదారు కుర్చీలో కూర్చొని కళ్లు మూసుకున్నాడు కొన్ని క్షణాల తర్వాత ముఖం మీద సలసల కాగిపోతున్న వేడినీటిలో తడిపిన తువ్వాలు పడేసరికి ఎగిరి గంతులేశాడు

"క్షమించండి. తువ్వాల మరీ వేడిగా ఉందేమో, పట్టుకోలేక మొహం మీద పెట్టేశాను" అని చెప్పుకున్నాడు క్షురకర్త.

* * *

"ఏమిటోయ్! మీ వాడీ మధ్య తెగ నాటకాల్లో పాల్గొంటున్నాడూ ?" రావు అడిగాడు మూర్తిని. "అలాగా వేస్తున్నాడ?" అన్నాడు మూర్తి. "అహాఁ! లేదు! చూస్తున్నాడు ." అన్నాడు రావు.

* * *

రైలుబండ్లు రాక పూర్వం ఎవరికీ ఏ పనులూ ఆలస్యం అయ్యేవి కావని ఓ పెద్దమనిషి ఆలోచించాడు

"బహుశా అప్పుడు వారంతా ఎద్దుబళ్ళల్లో వెళ్లుంటారని" తీర్మానించుకున్నాడు మళ్లీ తానే.

రావు: నీళ్ళల్లో నీకు ఎక్కువ అందంగా ఏం కనబడుతుంది ?

మూర్తి: చేపలు.

రావు: ఎందుకని?

మూర్తి: భేష్! నాకు అవి యిష్టం గనక

* * *

"రోల్డు గోల్డు నగలకు బంగారం ధర యివ్వాలా అని పిస్తోంది ?" ఒక యిల్లాలు దుకాణం అబ్బి నడిగింది. "ఇవ్వాలి మరి నగలన్నీ యుద్ధనిధికి యిస్తే, యివే కొంటారుగా అందరూ చాలినంత స్టాకు లేదుగా."

* * *

రామారావు: ఏమిరా నువ్వు యీ మధ్యలో యీ పూరివింటి మకాం ఎత్తేస్తానన్నావు?

జయరావు: ఏం చేయను? యివాళ అప్పు అడుగుదామంటే ఒక్క కొత్తవాడైనా లేడే?

రాజారాం (మద్రాసు)

బొంబాయి ఆంధ్రమహాసభ

నిర్వహించిన కథల పోటీ!

పై పోటీలో బహుమతులు పొందిన కథలు త్వరలో ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు అందచేస్తున్నాము. వివరాలకు ఎదురు చూడండి!

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor : S. Sambhu Prasad.